WWW.ninadam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

సోమవారం, డిసెంబర్ 30, 2024 | సంపుటి - 21 | సంచిక 103 | వెల - 7 | పేజీలు -12 + 8

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

తక్షణమే 2 లక్షల ఉద్యోగాలను


## భర్తీ చేయాల్సిందే..

లేనిపక్షంలో మహోద్యమం చేస్తాం..

- మన్మోహన్ తెచ్చిన ఆర్డినెన్స్‌ను చింపేసి రాహుల్ గాంధీ అవమానించలేదా?
- ట్రిపుల్ ఆర్ టెండర్లు ఆహ్వానించిన మోదీ ప్రభుత్వానికి తెలంగాణ పక్షాన ధన్యవాదాలు
- కేంద్ర మంత్రి బండి సంజయ్



12



# నాణ్యతకు తిలోధకాలు నాసిరకం నిర్మాణాలు

## ఇష్టానుసారంగా కాంట్రాక్టర్ల పనులు | అనుమతి లేని నాసిరకం ఇసుక వాడకం

**దేవుడు వరమిచ్చినా.. పూజారి కనికరించనట్లుగా కాంట్రాక్టర్‌ల పనితీరు కన్పిస్తోంది. చాలా ఏండ్ల తర్వాత ప్రభుత్వ కార్యాలయాలు, కళాశాల నిర్మాణం, ఇతరత్రా అభివృద్ధి పనులకు ప్రభుత్వం నిధులు మంజూరీ చేస్తే ఆ పనులపై అధికారుల పర్యవేక్షణ కొరవడింది. అధికారులు చూసీ చూడనట్లుగా వ్యవహరించడంతో కాంట్రాక్టర్‌లు ఇష్టానుసారంగా పనులు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పలు మండలాల్లో ఇటీవల అభివృద్ధి పనులు జోరుగా సాగుతున్నాయి. అయితే ఈ పనులు నాణ్యతకు విరుద్ధంగా కనిపిస్తున్నాయి. కాంట్రాక్టర్లు నాసిరకంగా పనులు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులే ఇందుకు నిదర్శనంగా చెప్పచ్చు...**

2

- అభివృద్ధి పనులపై అధికారుల పర్యవేక్షణ కరువు
- అభివృద్ధి పనులు మూన్నాళ్ల ముచ్చటేనా?

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):**

తెలంగాణ రాష్ట్రంలో గత, నూతన ప్రభుత్వాల హయాంలో మంజూరు చేసిన నిధులతో మారుమూల మండలాల్లో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. అయితే ముఖ్యంగా ప్రభుత్వ కార్యాలయాలకు పక్కా భవనాలు, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలకు ప్రహరీ గోడలు, కళాశాలలకు భవన నిర్మాణాలు చేపట్టింది. ఇందు కోసం టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి కాంట్రాక్టర్‌లకు బాధ్యతలు అప్పగించగా పనులు జోరుగా సాగుతున్నాయి. మహాముత్తారం మండల కేంద్రంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో కళాశాల భవన నిర్మాణానికి రూ. 1.80 కోట్లు, మండల ప్రజా పరిషత్ కార్యాలయ భవన నిర్మాణానికి రూ. 1.50 కోట్లు, జెడ్పిహెచ్ఎస్ పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి రూ. 25 లక్షలు, పిఎసిఎస్ ప్రహరీ గోడ నిర్మాణానికి రూ. 30 లక్షలు ప్రభుత్వం మంజూరు చేసింది. అయితే ఈ నిర్మాణ పనుల్లో నాసిరకం పనులు జరుగుతున్నాయని మండల వాసులు ఆరోపిస్తున్నారు.

### పనుల్లో నాసిరకం ఇసుక, ఇటుక..

సాధారణంగా ప్రభుత్వ కార్యాలయ భవనాలు, ఇతరత్రా అభివృద్ధి పనులు చేపట్టితే ఆ పనుల్లో ఎంత మేర సిమెంట్, ఎంత మేర ఇసుక, కంకర కలుపాలనే నిబంధనలు ఉంటాయి, అగ్రిమెంట్ ప్రకారమే పనులకు సామగ్రిని వినియోగించాలి.

ఆర్థిక ఇబ్బందులున్నా హామీని

# నెరవేరుస్తాం

## రైతు భరోసా ఇచ్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

### రైతు భరోసా సబ్ కమిటీ చైర్మన్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**హైదరాబాద, నినాదం:**

రైతు భరోసా ఇచ్చేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని రైతు భరోసా సబ్ కమిటీ చైర్మన్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఇచ్చిన హామీని నెరవేరుస్తామని అన్నారు. సచివాలయంలో రైతు భరోసా సబ్ కమిటీ చైర్మన్ అధ్యక్షతన మంత్రులు, కమిటీ సభ్యులైన తుమ్మల నాగేశ్వరరావు, శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమావేశమయ్యారు. రానున్న యాసంగి పంటకు రైతు భరోసా అందజేసేందుకు ఖరారు చేయాల్సిన విధి విధానాలపై రెండు గంటల పాటు కసరత్తు చేశారు. ▸▸తరువాయి 2లో

ఆ రోజు థియేటర్ నిర్వహణను

## మైత్రీ మూవీస్ తీసుకుంది

### పోలీసుల నోటీసులకు రిప్లై ఇచ్చిన సంధ్య యాజమాన్యం

2

**హైదరాబాద్, నినాదం:**



పుష్ప–2 సినిమా విడుదల సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటపై ఎట్టకేలకు థియేటర్ యాజమాన్యం స్పందించింది. చిక్కడపల్లి పోలీసులు జారీ చేసిన షోకాజ్ నోటీసులకు రిప్లై ఇచ్చింది. 6 పేజీల లేఖను న్యాయవాదుల ద్వారా పోలీసులకు పంపించింది థియేటర్ యాజమాన్యం. సంధ్య థియేటర్‌కు అన్ని అనుమతులు ఉన్నాయని థియేటర్ యాజమాన్యం స్పష్టం చేసింది. గత 45 ఏళ్లుగా థియేటర్ రన్ చేస్తున్నామని.. గతంలో ఎన్నడూ ఇలాంటి ఘటన చోటు చేసుకోలేదని పేర్కొన్నారు. పుష్ప 2 ప్రీమియర్ షో సందర్భంగా థియేటర్‌లో

వ్యక్తిగత ఇబ్బందుల వల్లే

# పోలీసుల ఆత్మహత్యలు

- వీటికి పోలీసు శాఖ పరంగా ఎలాంటి సమస్యలూ లేవు
- పోలీసులకు ఫ్యామిలీ కౌన్సెలింగ్‌లు నిర్వహిస్తున్నాం
- రాష్ట్రవ్యాప్తంగా 9.87 శాతం కేసులు పెరిగాయి
- రాష్ట్రంలో పోలీసుల వరుస ఆత్మహత్యలపై స్పందించిన డీజీపీ

**హైదరాబాద, నినాదం:**



రాష్ట్రంలో పోలీసుల ఆత్మహత్యలపై డీజీపీ జితేందర్ స్పందించారు. ఈ ఏడాదే కాదు.. ప్రతి సంవత్సరం కూడా ఏదో ఒక కారణంతో పోలీసులు ఆత్మహత్య చేసుకుంటున్నారని తెలిపారు. వీటికి పోలీసు శాఖ పరంగా ఎలాంటి సమస్యలు లేవని పేర్కొన్నారు. చాలాచోట్ల ఆర్థిక, వ్యక్తిగత ఇబ్బందుల కారణంగా పోలీసులు ఆత్మహత్య చేసుకుంటున్నారని తెలిపారు. కొన్ని కేసుల్లో మాత్రమే పని ఒత్తిడి కారణంగా సూసైడ్‌లు చేసుకుంటున్నారని వివరించారు.

2లో..

## ఉమ్మడి మెదక్ జిల్లాలో ఇద్దరు కానిస్టేబుళ్లు బలవన్మరణం

**సిద్దిపేట, నినాదం:** ఉమ్మడి మెదక్ జిల్లాలో ఒకేరోజు ఇద్దరు కానిస్టేబుళ్ల ఆత్మహత్య కలకలం రేపింది. వేర్వేరు కారణాలతో హెడ్ కానిస్టేబుల్ సాయి కుమార్, కానిస్టేబుల్ బాలకృష్ణ బలవన్మరణానికి పాల్పడ్డారు. మెదక్ జిల్లాలో కొల్చారం పోలీస్ స్టేషన్‌లో సాయి కృష్ణ హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నారు.



# 179 మంది సజీవ దహనం

- దక్షిణ కొరియాలోని ముయాన్ ఎయిర్‌పోర్టులో ఘోర విమాన ప్రమాదం
- ల్యాండింగ్ గేర్ వైఫల్యంతోనే ప్రమాదం..

2

**న్యూఢిల్లీ, నినాదం:**

దక్షిణ కొరియాలోని ముయాన్ ఎయిర్‌పోర్టులో ఘోర విమాన ప్రమాదం జరిగింది. థ్యాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్ నుంచి ముయాన్‌కు వచ్చిన బెజూ ఎయిర్ ఫ్లైట్‌కు చెందని 7C2216 బోయింగ్ విమానం ల్యాండ్ అవుతుండగా అదుపుతప్పింది. రన్‌వేపై రక్షణ గోడను ఢీకొని పేలిపోయింది. భారీగా మంటలు చెలరేగాయి. దీంతో విమానంలోని 179 మంది సజీవదహనమయ్యారు. మరో ఇద్దరు మాత్రమే ప్రాణాలతో బయపడ్డారు. ఘటనా సమయంలో విమానంలో 175 మంది ప్రయాణికులు, ఆరుగురు సిబ్బంది సహా మొత్తం 181 మంది ఉన్నట్లు జెజూ విమానయాన సంస్థ ప్రకటించింది. కాగా, విమానం ల్యాండ్ కావడానికి ప్రయత్నించిన సమయంలో ల్యాండింగ్ గేర్ సమస్యతోనే ప్రమాదం జరిగినట్లు అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 9 గంటలకు ఈ ఘోర విమాన ప్రమాదం జరిగింది. విమానం రన్‌వేపై ల్యాండ్ అవుతున్న సమయంలో ముందు చక్రం తెరుచుకోకపోవడంతో విమానం రన్‌వేకు తగిలింది.

## రాబోయేది గులాబీ జెండా శకమే

కేసీఆర్‌ను ఎదుర్కొనే దమ్ములేకనే నాపై, కేటీఆర్‌పై అక్రమ కేసులు

- ఎమ్మెల్సీ కవిత



2

బీసీలకు కవితకు

## ఏం సంబంధం

ఎమ్మెల్సీ ఆ వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలి:

ఎంపీ రఘునందన్ రావు



2

పీపీపీ విధానంలో

## కొత్త ప్రాజెక్టులు




**న్యూఢిల్లీ, నినాదం:**

భారతీయ రైల్వేస్.. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్య (పీపీపీ) విధానంలో నూతన ప్రాజెక్టులను అభివృద్ధి చేయాలని యోచిస్తోంది. రానున్న నెలల్లో ఈ విధానంలో భాగంగా మినరల్ కారిడార్లు వంటి నూతన వాణిజ్యపరమైన లైన్లను నిర్మించాలని ప్రతిపాదిస్తున్నట్టు ఓ సీనియర్ ప్రభుత్వ అధికారి తెలిపారు. భారీ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు అయ్యే ఖర్చును తగ్గించుకోవా లన్న ఉద్దేశంతో భారతీయ రైల్వేస్ ఉన్నట్టు తెలుస్తోంది.

## ఆర్థిక ఇబ్బందులున్నా
# హామీని నెరవేరుస్తాం

రైతుబంధు పథకం ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు అందించిన తీరు.. కేబినెట్ సబ్ కమిటీ రాష్ట్రవ్యాప్తంగా పర్యటించిన సమయంలో రైతులు వ్యక్తం చేసిన అభిప్రాయాలు, అధికారులు సేకరించిన సమాచారాన్ని విశ్లేషించారు.



ఏడాది పాటు శ్రమించినా అనుకోని ప్రకృతి విపత్తులతో పండిన పంట చేతికి వస్తుందో రాదో అని భయాలు నిత్యం రైతులను వెంటాడుతున్నాయని తెలిపారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో రైతులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అని అన్నారు. అందుకే పంటల బీమా పథకం కింద ప్రీమియం మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వమే రైతుల పక్షాన చెల్లిస్తుందని తెలిపారు. పంటలకే కాదు రైతు కుటుంబానికి భరోసాగా నిలిచేందుకు రైతు బీమా పథకం కింద రైతుల పక్షాన ప్రభుత్వమే ప్రీమియం చెల్లిస్తుందన్నారు. 2024–25 లో రాష్ట్రంలో ఒక లక్ష ఎకరాల ఆయిల్ ఫామ్ సాగును చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలిపారు. 2023–24 ఏడాదికి గాను ఆయిల్ సాగు పథకం కింద కేంద్ర ప్రభుత్వం 80.10 కోట్లు విడుదల చేయగా రాష్ట్ర వాటా కలుపుకొని మొత్తం 133.5 కోట్లు విడుదల చేసినట్టు తెలిపారు.

## ఆ రోజు థియేటర్ నిర్వహణను మైత్రీ మూవీస్ తీసుకుంది




80 మంది స్టాఫ్ విధుల్లో ఉన్నట్లు థియేటర్ యాజమాన్యం తన రిప్లైలో పేర్కొంది. 4, 5 తేదీల్లో థియేటర్‌ను మైత్రి మూవీస్ ఎంగేజ్ చేసుకుందన్నారు. గతంలో అనేక సినిమాల రిలీజ్ సందర్భంగా హీరోలు థియేటర్‌లో సినిమాలకు వచ్చారన్నారు. ఇకపోతే సంధ్య థియేటర్‌లో ఫోర్ వీలర్స్, టూ వీలర్స్‌కి ప్రత్యేక పార్కింగ్ సదుపాయం కూడా ఉందని ఈ రిప్లైలో థియేటర్ యాజమాన్యం స్పష్టం చేసింది. పుష్ప–2 సినిమా ప్రీమియర్ షో డిసెంబర్ 4వ తేదీన రిలైజన్ విషయం తెలిసిందే. ఈ సినిమా విడుదల సందర్భంగా సంధ్య థియేటర్‌కు హీరో అల్లు అర్జు ఫ్యామిలీతో సహా వచ్చారు. హీరోయిన్, మిగతా చిత్రబృందం కూడా థియేటర్‌కు వచ్చింది. సెలబ్రిటీస్‌ను చూడటానికి అభిమానులు పోటెత్తడంలో తొక్కీసలాట జరిగింది. ఈ ఘటనలో రేవతి అనే మహిళ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా.. ఆమె కొడుకు శ్రీతేజ్ స్పృహ తప్పి పడిపోయాడు. బ్రెయిన్‌కి ఆక్సీజన్ అందకపోవడంతో కోమాలోకి వెళ్లాడు. ప్రస్తుతం శ్రీతేజ్‌కు హైదరాబాద్‌లోని కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. థియేటర్‌లో తొక్కీసలాట ఘటన సంచలనంగా మారింది. దేశ వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. రేవతి చనిపోవడం, ఆమె కొడుకు శ్రీతేజ్ ప్రాణాపాయ స్థితిలో ఆస్పత్రిలో ఉండటంతో రాష్ట్ర పోలీస్ యంత్రాంగం సైతం సీరియస్ అయ్యింది. ప్రభుత్వం సైతం అసెంబ్లీ వేదిగా ఈ ఘటనను ఖండించింది. పుష్ప సినిమా హీరో అల్లు అర్జున్ వ్యవహారల శైలి కారణంగానే ఈ దుర్ఘటన జరిగిందని తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. అంతేకాదు.. చిత్ర బృందం తీరును ఆయన తీవ్రంగా తప్పుపట్టారు. చిక్కడపల్లి పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి.. హీరో అల్లు అర్జున్ అరెస్ట్ కూడా చేశారు. ఈ కేసులో అల్లు అర్జున్ ఒక రోజు జైలు జీవితం కూడా గడిపారు. ఈ వ్యవహారం దేశ వ్యాప్తంగా ఇంకా రచ్చ రేపుతోంది. ఇదిలాఉంటే.. శ్రీతేజ్ కుటుంబానికి చిత్ర బృందం తరపున రూ. 2 కోట్లు పరిహారం ప్రకటించారు అల్లు అరవింద్. ప్రభుత్వం తరపున మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి రూ. 25 లక్షలు అందజేశారు.

## వ్యక్తిగత ఇబ్బందుల వల్లే పోలీసుల ఆత్మహత్యలు

2024 క్రైమ్ వార్షిక నివేదికను హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో డీజీపీ జితేందర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ.. ఆత్మహత్య ఆలోచనలు రాకుండా పోలీసులకు ఫ్యామిలీ కౌన్సెలింగ్‌లు నిర్వహిస్తున్నామని స్పష్టం చేశారు. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన కేసులో దర్యాప్తు కొనసాగుతోందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా గతేడాదితో పోలిస్తే 9.87 శాతం కేసులు పెరిగాయని డీజీపీ జితేందర్ తెలిపారు. గతేడాది 1,38,312 కేసులు నమోదవ్వగా.. ఈ ఏడాది 1,69,477 కేసులు నమోదయ్యాయని వెల్లడించారు. సైబర్ నేరాలు 43.44 శాతం పెరిగాయని చెప్పారు. ఈ ఏడాది 33,168 సైబర్ క్రైమ్ కేసులను నమోదు చేశామని తెలిపారు. 1525 కిడ్నాప్, 703 దొంగతనాలు, 58 దోపిడీలు, 856 హత్య, 2945 అత్యాచార కేసులు నమోదు చేశామని పేర్కొన్నారు. డయల్ 100కు 16,92,173 ఫిర్యాదులు వచ్చాయని అన్నారు. కొత్త చట్టం వచ్చిన తర్వాత 85,190 కేసులను నమోదు చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతున్నామని డీజీపీ జితేందర్ తెలిపారు. ఈ ఏడాది రాష్ట్రవ్యాప్తంగా 1942 డ్రగ్స్ కేసులునమోదయ్యాయని పేర్కొన్నారు. 142.95 కోట్ల విలువ చేసే 20 టన్నుల డ్రగ్స్‌ను సీజ్ చేశామని చెప్పారు. తెలంగాణను డ్రగ్స్ ఫ్రీ స్టేట్‌గా చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని తెలిపారు. 48 డ్రగ్స్ కేసుల్లో నిందితులకు శిక్ష పడిందని చెప్పారు. దేశంలోనే అత్యధికంగా సైబర్ నేరగాళ్ల నుంచి రూ.2.42 కోట్ల నగదును రికవరీ చేశామని పేర్కొన్నారు. ఈ ఏడాది 85 మంది మావోయిస్టులను అరెస్టు చేశామని పేర్కొన్నారు. ఒకటి రెండు ఘటనలు మినహా రాష్ట్రంలో ప్రశాంతమైన వాతావరణం ఉందని అన్నారు. మేజర్ ఇన్సిడెంట్‌లు ఏమీ జరగలేదని తెలిపారు.

## ఉమ్మడి మెదక్ జిల్లాలో ఇద్దరు కానిస్టేబుళ్లు బలవన్మరణం

ఆదివారం తెల్లవారుజామున వాకింగ్ కోసం పీస్ వద్దకు వచ్చిన ఆయన అక్కడున్న చెట్టుకు ఉరివేసుకుని చనిపోయారు. ఆయన మృతికి వివాహేతర సంబంధమే కారణమని తెలుస్తున్నది. ఈ ఘటనపై రూరల్ సీఐ రాజశేఖర్ రెడ్డి విచారణ చేపట్టారు. ఆత్మహత్య చేసుకునే ముందు కుమార్తెకు ఫోన్ చేసినట్లు తెలిసింది. అదేవిధంగా తరచూ చనిపోతానని సాయికుమార్ అనేవారని కుటుంబ సభ్యులు వెల్లడించారు. ఇక, సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కలకుంట కాలనీలో 17వ బెటాలియన్‌కు చెందిన ఏఆర్ కానిస్టేబుల్ తన భార్య, ఇద్దరు పిల్లలతో కలిసి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించారు. భార్యకు నీళ్లలో ఎలుకల మందు, పిల్లలకు పాలల్లో పురుగుల మందు కలిపి ఇచ్చిన బాలకృష్ణ అనంతరం తాను ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ క్రమంలో ఆయన మృతి చెందగా, భార్యా పిల్లలు దవాఖానలో చికిత్స పొందుతున్నారు. ప్రస్తుతం వారి ఆరోగ్యం విషమంగా ఉన్నట్లు తెలుస్తున్నది. కాగా, ఆర్థిక ఇబ్బందులే ఆత్మహత్యకు కారణమని అనుమానం వ్యక్తంచేస్తున్నారు. ఇంటి కొనుగోలు కోసం స్నేహితుల వద్ద అప్పులు తీసుకున్నట్లు తెలుస్తున్నది.



## బీసీలకు కవితకు ఏం సంబంధం..

**సంగారెడ్డి, నినాదం:**
బీసీలపై బీఆర్ఎస్ నేతలు మొసలికన్నీరు కారుస్తున్నారని మెదక్ ఎంపీ రఘునందన్ రావు విమర్శించారు. సంగారెడ్డిలో ఆదివారం సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులు చేస్తున్న ఆందోళనకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా రఘునందన్ రావు మాట్లాడుతూ... బీఆర్ఎస్ నేతలను భయపెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం కేసులు నమోదు చేస్తుందని ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలని అన్నారు. మాజీ మంత్రి కేటీఆర్‌పై నమోదు చేసిన కేసుకు బీజేపీకి, ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ఏం సంబంధమని ప్రశ్నించారు. ఫార్ములా ఈ రేసు కేసులో ఎన్నికల కమిషన్, ఆర్బీఐ, కేంద్ర ప్రభుత్వం అనుమతి లేకుండా దేశ సంపదను విదేశాలకు పంపినందుకు కేటీఆర్‌పై కేసు నమోదు అయిందని ఎంపీ రఘునందన్ రావు చెప్పారు. బీసీలకు ఎమ్మెల్సీ కవితకు ఏం సంబంధమని నిలదీశారు. బీఆర్ఎస్ పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు బీసీల గురించి కవిత ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. బీసీలకు పది మంత్రి పదవులు ఇవ్వాల్సి ఉండగా రెండు, మూడు మాత్రమే ఇచ్చారని.. అప్పుడు కవిత నోరు ఎందుకు మూత పడిందని మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీ చచ్చిన పాము అని విమర్శించారు. బీసీల పట్ల నిజాయతీ ఉంటే ప్రతిపక్ష నేత లేదా పార్టీ అధ్యక్ష పదవి వారికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. నాడు బీసీ కులగణన గురించి కవిత ఎందుకు మాట్లాడలేదు.. ఇప్పుడెందుకు మాట్లాడుతున్నారని ఎంపీ రఘునందన్ రావు ప్రశ్నించారు.

## పీపీపీ విధానంలో కొత్త ప్రాజెక్టులు

కాగా, పీపీపీ విధానం వైపు మారాలని ప్రతిపాదించినప్పటికీ 2025–26 బడ్జెట్‌లో మూలధన వ్యయానికి సంబంధించి భారీ ఊతాన్ని భారతీయ రైల్వేస్ పొందే అవకాశం ఉందన్న అంచనాలు వెలువడుతున్నాయి. కాగా 2031 నాటికి ప్రతిపాదిత ఇంధన, మైనింగ్, సిమెంట్ రైల్ కారిడార్లకు రూ.5.25 లక్షల కోట్లకు పైగా వ్యయం అవుతుందని అంచనా. మరోవైపు, రైళ్లకు సంబంధించిన కొత్త టైమ్ టేబుల్‌ను భారతీయ రైల్వేస్ జనవరి 1న విడుదల చేయనుంది.



## 179 మంది సజీవ దహనం

ఈ క్రమంలో విమానం అదుపు తప్పి రన్‌వే పక్కన ఏర్పాటు చేసిన కాంక్రీటు గోడను ఢీకొట్టడంతో విమానంలో ఇంధనం ఒక్కసారిగా మండిపోయి మంటలు వ్యాపించాయని తెలిపారు. దట్టమైన నల్లని పొగలు ఆ ప్రాంతమంతా వ్యాపించాయి. 32 అగ్ని మాపక ట్రక్కులు, హెలికాప్టర్లు హుటాహుటిన అక్కడి చేరుకుని మంటలను అదుపు చేశాయి. అయితే అప్పటికే అంతా మృత్యువాతపడ్డారు. ఇద్దరు విమాన సిబ్బంది మినహా మిగతా అందరూ చనిపోయినట్లు నట్లు అధికారులు వెల్లడించారు. వారిలో 173 మంది దక్షిణ కొరియాకు చెందినవారు కాగా, ఇద్దరు థాయ్ జాతీయులని తెలిపారు. ఈ ప్రమాదంపై తాత్కాలిక అధ్యక్షుడు చోయ్ సాంగ్ మోక్ స్పందించారు. తక్షణమే అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కాగా, ప్రమాదం నేపథ్యంలో ముయాన్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో అన్ని విమానాల రాకపోకలను రద్దు చేశారు.

**యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**
రిజిస్టర్డ్ ఆఫీస్ : బసంత్ లోక్, వసంత్ విహార్, న్యూ ఢిల్లీ-110057
కార్పొరేట్ కార్యాలయము : సెంట్రమ్ హౌస్, విద్యానగరి మార్గ్, కలీనా, శాంతక్రజ్ (ఈ), ముంబయి - 400098

**డిమాండ్ నోటీసు**
**సెక్షన్ 13(2) క్రింద**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ("చట్టము") మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("రూల్స్")లోని నిబంధనల క్రింద నోటీసు.
సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద జారీ చేసిన డిమాండ్ నోటీసు(ల)లోని రూల్ 3తో చదువబడు విధంగా చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ **యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ ("బ్యాంక్")** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా సంబంధిత నోటీసు(ల)లో తెలిపిన మొత్తాన్ని తిరిగి చెల్లించవల్సిందిగా క్రింద తెలిపిన రుణగ్రహీత(లు)ను కోరడమైనది. కొన్ని నోటీసులు పోస్టల్ రిమార్క్స్ ప్రకారం అందజేయబడనందున, సదరు నోటీసు(ల)ను రుణగ్రహీత(లు)లకు ప్రత్యామ్నాయ సేవలు అనగా దినపత్రికలలో ప్రచురించడం ద్వారా జారీ చేయడమైనది.

| క్ర.సం | రుణ ఖాతా వివరములు | సెక్యూర్డ్ ఆస్తులు |
|---|---|---|
| 1 | రుణగ్రహీత(ల) పేరు:<br>1) విజయ బ్యూటీ పార్లర్ (రుణగ్రహీత)<br>2) ఈపూరి విజయ వాణి (సహ-రుణగ్రహీత)<br>3) ఈపూరి నాగేశ్వర రావు (సహ-రుణగ్రహీత & తనఖాదారు)<br>మంజూరి తేది: 19.10.2023<br>రుణ ఖాతా నం. USFBHYDLOAN000005013054<br>రుణ మొత్తం: రూ. 25,78,008/-<br>ఎన్‌పిఎ తేది: 03.12.2024<br>డిమాండ్ నోటీసు తేది: 09.12.2024 (12.12.2024న పంపబడింది)<br>డిమాండ్ నోటీసు మొత్తం : తేది 06.12.2024 నాటికి రూ. 26,52,276.86/- (రూపాయలు ఇరవై ఆరు లక్షల యాభై రెండు వేల రెండు వందల డెబ్బై ఆరు మరియు పైసలు ఎనభై ఆరు మాత్రమే) మరియు వడ్డీ & ఇతర ఛార్జీలు. | శ్రీ/శ్రీమతి/ మెస్సర్స్ ఈపూరి విజయకు చెందిన భద్రాద్రి-కొత్తగూడెం, పిన్‌కోడ్ 507115, పాల్వంచ మండలం, పాల్వంచ రెవెన్యూ గ్రామం, గ్రౌండ్ ఫ్లోర్, ఇ.నం. 14-1-87 గల ఇంటి యావదాస్తి. **సరిహద్దులు: (తనఖా డాక్యుమెంట్ ప్రకారం): ఉత్తరం:** ఆకుల నాగేశ్వర రావుకు చెందిన ఇల్లు, **దక్షిణం:** ఈపూరి అన్నపూర్ణ జాయింట్ వాల్, **తూర్పు:** మున్సిపల్ రోడ్డువైపు ఉన్న ఇల్లు, **పడమర:** దేశబోయిన వెంకయ్యకు చెందిన ఇల్లు. |
| 2 | రుణగ్రహీత(ల) పేరు:<br>1) బాబు రావు ట్రాన్స్‌పోర్ట్ (రుణగ్రహీత)<br>2) సూర్యవంశీ దీపక్ (సహ-రుణగ్రహీత & తనఖాదారు)<br>3) సూర్యవంశీ రత్నశీల (సహ-రుణగ్రహీత)<br>మంజూరి తేది: 20.06.2023<br>రుణ ఖాతా నం. USFBHYDLOAN000005012766<br>రుణ మొత్తం: రూ. 25,38,816.00/-<br>ఎన్‌పిఎ తేది: 03.12.2024<br>డిమాండ్ నోటీసు తేది: 09.12.2024 (12.12.2024న పంపబడింది)<br>డిమాండ్ నోటీసు మొత్తం : తేది 05.12.2024 నాటికి రూ. 26,03,019.31/- (రూపాయలు ఇరవై ఆరు లక్షల మూడు వేల పంతొమ్మిది మరియు పైసలు ముప్పై ఒకటి మాత్రమే) మరియు వడ్డీ & ఇతర ఛార్జీలు. | మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, జిహెచ్ఎంసి సర్కిల్ క్రింద, కుత్బుల్లాపూర్ మండలం, సూరారం గ్రామం, సూరారం గ్రామం-1 వద్ద సర్వే నం. 108లో (బ్లాక్ నం. 6, వార్డు నం. 1 క్రింద కవర్ చేయబడిన) 80.0 చ.గ.లు లేదా 66.88 చ.మీ.ల విస్తీర్ణం గల కూల్చివేయబడిన ఇంటి నం. 06-384 గల స్థిరాస్తి యావత్తు. **సరిహద్దులు: (తనఖా డాక్యుమెంట్ ప్రకారం): తూర్పు:** ఇంటి నం. 6-339/1, **పడమర:** 30-0 వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** ఇంటి నం. 6-384/1, **దక్షిణం:** ఇంటి నం. 6-385. |
| 3 | రుణగ్రహీత(ల) పేరు:<br>1) రేణు ఈవెంట్స్ (రుణగ్రహీత)<br>2) యెర్ర యాదమ్మ (సహ-రుణగ్రహీత & తనఖాదారు)<br>3) యెర్ర విక్రమ్ (సహ-రుణగ్రహీత)<br>మంజూరి తేది: 29.01.2023<br>రుణ ఖాతా నం. USFBHYDLOAN000005007842<br>రుణ మొత్తం: రూ. 23,38,792.00/-<br>ఎన్‌పిఎ తేది: 03.12.2024<br>డిమాండ్ నోటీసు తేది: 08.12.2024 (12.12.2024న పంపబడింది)<br>డిమాండ్ నోటీసు మొత్తం : తేది 05.12.2024 నాటికి రూ. 23,92,507.21/- (రూపాయలు ఇరవై మూడు లక్షల తొంభై రెండు వేల ఐదు వందల ఏడు మరియు పైసలు ఇరవై ఒకటి మాత్రమే) మరియు వడ్డీ & ఇతర ఛార్జీలు. | ప్రస్తుతం యాదాద్రి భువనగిరి జిల్లా క్రింద, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా రామన్నపేట, యాదాద్రి భువనగిరి జిల్లా, నాగారం గ్రామపంచాయతీ క్రింద వలిగొండ రెవెన్యూ మండలం, నాగారం గ్రామం వద్ద దీని ప్రకారం మరియు సర్వే నం. 129/ఎబి, 231 చ.గ.లు లేదా 193.11 చ.మీ.ల విస్తీర్ణపు ప్లాట్ పై నం. 3-81 గల ఇంటి స్థిరాస్తి యొక్క యావదాస్తి. **సరిహద్దులు: (తనఖా డాక్యుమెంట్ ప్రకారం): తూర్పు:** అమ్మకందారు భూమి, **పడమర:** తాళ్ళ మల్లేష్ ప్లాట్, **ఉత్తరం:** 11' వెడల్పు రోడ్డు, **దక్షిణం:** మామిళ్ళ యాదయ్య ప్లాట్ |
| 4 | రుణగ్రహీత(ల) పేరు:<br>1) వెంకటేశ్వర కిరాణ అండ్ జనరల్ స్టోర్ (రుణగ్రహీత)<br>2) ఈటమోని కీర్తన (సహ-రుణగ్రహీత)<br>3) ఈటమోని వెంకటేశం (సహ-రుణగ్రహీత & తనఖాదారు)<br>మంజూరి తేది: 29.09.2022<br>రుణ ఖాతా నం. USFBHYDLOAN000005005630<br>రుణ మొత్తం: రూ. 10,22,000.00/-<br>ఎన్‌పిఎ తేది: 03.12.2024<br>డిమాండ్ నోటీసు తేది: 10.12.2024 (16.12.2024న పంపబడింది)<br>డిమాండ్ నోటీసు మొత్తం : తేది 06.12.2024 నాటికి రూ. 10,20,855.96/- (రూపాయలు పది లక్షల ఇరవై వేల ఎనిమిది వందల యాభై ఐదు మరియు పైసలు తొంభై ఆరు మాత్రమే) మరియు వడ్డీ & ఇతర ఛార్జీలు. | యాదాద్రి భువనగిరి జెడ్‌పిపి, పోచంపల్లి ఎంపిపి, రిజిస్ట్రేషన్ జిల్లా నల్గొండ, రిజిస్ట్రేషన్ ఉప జిల్లా బీబీ నగర్ లో యాదాద్రి భువనగిరి జిల్లా, పోచంపల్లి మండలం, ముక్తాపూర్ గ్రామం వద్ద 221 చ.గ.లు తత్సమానమైన 184.7 చ.మీ.ల. విస్తీర్ణము (361 చ.అ.లలో ఆర్‌సిసి రూఫ్ & 6సం॥ల క్రితంనాటి భవనము) విస్తీర్ణము గల ఒపెన్ యార్డ్ & రెండు గదులు కలిగి నం. 4-81 (తూర్పు భాగము) తో కలిగిన గృహము యావదాస్తి. **సరిహద్దులు: (తనఖా డాక్యుమెంట్ ప్రకారం): ఉత్తరం:** ఇ.నం. 4-82తో ఈటమోని ఆండమ్మ, **దక్షిణం:** ఈటమోని దర్శన్ గృహము, **తూర్పు:** 30'-0" వెడల్పు రోడ్డు, **పడమర:** ఈటమోని లక్ష్మయ్య యొక్క ఇ.నం. 4-81 (పడమటి భాగం). |
| 5 | రుణగ్రహీత(ల) పేరు:<br>1) కుమార స్వామి ఏజెన్సీస్ (రుణగ్రహీత)<br>2) తమటం శివ శంకర్ రెడ్డి (సహ-రుణగ్రహీత)<br>3) తమటం మాధవి (సహ-రుణగ్రహీత)<br>4) అనిత (సహ-రుణగ్రహీత & తనఖాదారు)<br>మంజూరి తేది: 31.01.2022 & 21.02.2023<br>రుణ ఖాతా నం. CFSLHYDLOAN000005001680 & USFBHYDLOAN000005007969<br>రుణ మొత్తం: రూ. 26,00,000.00/- & రూ. 25,60,072.00/-<br>ఎన్‌పిఎ తేది: 03.12.2024<br>డిమాండ్ నోటీసు తేది: 06.12.2024 (07.12.2024న పంపబడింది)<br>డిమాండ్ నోటీసు మొత్తం : తేది 06.12.2024 నాటికి రూ. 49,03,907.38/- (రూపాయలు నలభై తొమ్మిది లక్షల మూడు వేల తొమ్మిది వందల ఏడు మరియు పైసలు ముప్పై ఎనిమిది మాత్రమే) మరియు వడ్డీ & ఇతర ఛార్జీలు. | మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా - 500072, జిహెచ్ఎంసి సర్కిల్, కూకట్‌పల్లి మండలం, కూకట్‌పల్లి గ్రామం, ఆల్విన్ కాలనీ, ఫేజ్-2 వద్ద సర్వే నం. 336, ప్లాట్ నం. ఎ-356 పైన ఇ.నం. 4-32-1561, 190 చ.గ.లలోని 38 చ.గ.ల భూమి విస్తీర్ణంలో అవిభాజ్యవాటాతో, 1700 చ.అ.ల బిల్టప్ ఏరియా, ఓం సాయి రెసిడెన్సీ (పిటిఐఎన్ నం. 1140401562) లోని 4వ అంతస్తుపై ఫ్లాట్ నం. 401 గల స్థిరాస్తి యావత్తు. **సరిహద్దులు: (తనఖా డాక్యుమెంట్ ప్రకారం): ఉత్తరం:** ఖాళీ ప్రదేశం, **దక్షిణం:** ఖాళీ ప్రదేశం, **తూర్పు:** కారిడార్ మరియు స్టేయిర్ కేస్, **పడమర:** ఖాళీ ప్రదేశం. |
| 6 | రుణగ్రహీత(ల) పేరు:<br>1) మిబ్ బౌన్సర్ ఔట్‌డోర్ & ఇండోర్ ఈవెంట్స్ (రుణగ్రహీత)<br>2) మొహమ్మద్ యూనుస్ (సహ-రుణగ్రహీత)<br>3) జరీనా బేగం (సహ-రుణగ్రహీత & తనఖాదారు)<br>మంజూరి తేది: 28.01.2022 & 22.02.2023<br>రుణ ఖాతా నం. CFSLHYDLOAN000005001748 & USFBHYDLOAN000005007806<br>రుణ మొత్తం: రూ. 8,00,000.00/- & రూ. 5,09,076.00/-<br>ఎన్‌పిఎ తేది: 03.12.2024<br>డిమాండ్ నోటీసు తేది: 06.12.2024 (07.12.2024న పంపబడింది)<br>డిమాండ్ నోటీసు మొత్తం : తేది 06.12.2024 నాటికి రూ. 13,04,537.70/- (రూపాయలు పదమూడు లక్షల నాలుగు వేల ఐదు వందల ముప్పై ఏడు మరియు పైసలు డెబ్బై మాత్రమే) మరియు వడ్డీ & ఇతర ఛార్జీలు. | మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా - 500076, ఉప్పల్ మండలం, కాప్రా సర్కిల్, జిహెచ్ఎంసి క్రింద నాచారం, బాబా నగర్, బ్లాక్ నం. 6, వార్డు నం. 4 వద్ద సర్వే నం. 16/1లో ప్లాట్ నం. 19 భాగం గల ఇ.నం. 4-6-24/పి, (ఇంటి నం. 4-6-24 పడమటి భాగం) యొక్క స్థిరాస్తి యావత్తు. **సరిహద్దులు: (తనఖా డాక్యుమెంట్ ప్రకారం): ఉత్తరం:** పొరుగు వారి ఆస్తి, **దక్షిణం:** రోడ్, **తూర్పు:** పొరుగు వారి ఆస్తి, **పడమర:** పొరుగు వారి ఆస్తి. |

ఒక వేళ పైన తెలిపిన బకాయిలు 60 (అరవై) రోజులలోగా తిరిగి చెల్లించుటలో సదరు చట్టంలోని నిబంధనల క్రింద పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులపై ఈ క్రింది సంతకందారు చర్యలు తీసుకొనెదరు. సదరు చట్టంలోని సెక్షన్ 13(13) క్రింద సెక్యూర్డ్ ఆస్తులపై అమ్మకము, లీజు లేదా ఇతర విధములైన బదిలీలు చేయుటకు మిమ్మలను నిషేధించినారని గమనించగలరు. సదరు చట్టంలోని నిబంధన క్రింద ఉల్లంఘించినచో శిక్షార్హులు.
డిమాండ్ నోటీసు యొక్క కాపీ క్రింది సంతకందారు వద్ద లభించును మరియు రుణగ్రహీత(లు) కోరుకున్నట్లయితే వాటిని ఈ క్రింది సంతకందారు నుండి ఏదైనా పని దినములలో కార్యాలయ పని వేళలలో పొందవచ్చును.

ప్రదేశం: తెలంగాణ
తేది: 30.12.2024

సం/- (అధీకృత అధికారి)
యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

# నాణ్యతకు తిలోధకాలు.. నాసిరకం నిర్మాణాలు..





**మొదటిపేజీ తరువాయి**

కానీ ఇక్కడ మాత్రం అందుకు బిన్నంగా పనులు చేస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేని నాసిరకం ఇసుకను పనుల్లో వినియోగిస్తున్నారు. కనీసం అధికారులు ఇసుక క్వాలిటీని కూడా పరిశీలించకపోవడం గమనార్హం. అంతే కాకుండా నాసిరకం సిమెంటు ఇటుక వాడుతున్నారని ఆరోపణలు ఉన్నాయి.

**రాత్రికి రాత్రే అక్రమ ఇసుక డంపింగ్..**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులకు నాసిరకం ఇసుకను వాడుతున్నట్లు తెలుస్తోంది. సమీపంలోని వాగుల నుంచి రాత్రికి రాత్రే ట్రాక్టర్ల ద్వారా నాసిరకం ఇసుకను తీసుకువచ్చి పని ప్రదేశాల్లో డంప్ చేస్తున్నారు. నిబంధనల ప్రకారం ప్రభుత్వం నుంచి అనుమతులు తీసుకుని క్వాలిటీ ప్రకారం ఇసుకను తీసుకురావాలి, కానీ అలా ఇక్కడ చేయడం లేదనే ఆరోపణలు ఉన్నాయి.

**అధికారుల పర్యవేక్షణ కరవు..**

అభివృద్ధి పనులపై అధికారులు నిత్యం పర్యవేక్షణ చేయాలి. కానీ ఇక్కడ పనుల వద్దకు ఏ ఒక్క అధికారి వచ్చిన దాఖలాలు కన్పించడం లేదు. దీంతో కాంట్రాక్టర్ ఇష్టానుసారంగా పనులు చేస్తున్నాడు. కనీసం నాణ్యత ప్రమాణాలు కూడా పాటించడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. జిల్లా అధికారులు స్పందించి అభివృద్ధి పనులపై పర్యవేక్షణ చేయించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అయితే ఈ విషయమై సంబంధిత అధికారులకు వివరణ కోసం ఫోన్ చేయగా వారు అందుబాటులోకి రాలేదు.

**ఇసుక పర్మిషన్ ఇవ్వటం లేదు**

**దండు శ్రీనివాస్ తహసీల్దార్ మహాముత్తారం జయశంకర్ భూపాలపల్లి**

గత ఆరు నెలల కాలంగా మండలంలో ఎలాంటి నిర్మాణ పనులకు ఇసుక పర్మిషన్ ఇవ్వడం లేదు. మండలంలో జరుగుతున్న నిర్మాణా పనులకు కొందరు అక్రమంగా వాగుల నుంచి ఇసుక తోడేస్తున్నారని తమ దృష్టికి వచ్చింది. అక్రమ ఇసుక తరలిస్తున్న వారిపై నిఘా తీవ్రతరం చేశాం. అక్రమ దారులు దొరికితే చట్టరీత్య చర్య తీసుకుంటాం. ఎవరైనా అక్రమంగా ఇసుక తరలిస్తే చర్యలు తప్పవు.

# రాబోయేది గులాబీ జెండా శకమే

**హైదరాబాద్, నినాదం:**
బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్‌ను ఎదుర్కొనే దమ్ములేకనే తనపైన, కేటీఆర్‌పైన అక్రమ కేసులు పెడుతున్నారని ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. నిజామాబాద్‌లో ఆదివారం జరిగిన బహిరంగసభలో ఆమె ప్రసంగించారు. అనేక ఇబ్బందులు, కష్టాలు ఎదురైనా పిడికిలి ఎత్తి, అన్నీ ఎదిరించి వచ్చానని, తాను నిప్పులాంటి నిజామాబాద్ బిడ్డనని, దేనికీ భయపడనని అన్నారు. మాది భయపడే రక్తం కాదని, భయపెట్టే రక్తమని చెప్పారు. తాము ఏ తప్పు చేయలేదని, కాబట్టి భయపడే ప్రసక్తే లేదని కవిత అన్నారు. ఎన్ని కేసులు పెట్టినా బీఆర్ఎస్ కార్యకర్తలు నిప్పు కణికల్లా బయటికి వస్తారని చెప్పారు. కేంద్రాన్ని ఎదురించి ప్రశ్నిస్తే బీజేపీ కేసులు పెడుతోందని విమర్శించారు. ఇక రాష్ట్రంలో అక్రమ కేసులపై గురించి అయితే చెప్పనవసరం లేదని, సీఎం పేరు మర్చిపోయినా.. రైతులు భూములు ఇవ్వకపోయినా కేసులు పెడుతున్నారని, రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఎందుకింత భయమని ప్రశ్నించారు. బరువు ఎత్తుకున్నోడు ఓపికతో ఉండాలని, సీఎం రేవంత్‌రెడ్డి దగ్గర ఆ ఓపిక లేదని కవిత విమర్శించారు. ప్రజల ఇబ్బందులను పరిష్కరించడానికే అధికారం ఇచ్చారన్న విషయాన్ని బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు మరిచిపోయాయని ఎద్దేవా చేశారు. తాము పోరాటం చేసి రాష్ట్రాన్ని తీసుకొచ్చిన వాళ్లమని, గట్టిగా నిలబడుతామని, ప్రజల పక్షాన పోరాటం చేస్తామని అన్నారు. రాష్ట్రంలో రాబోయేది గులాబీ జెండా శకమేనని, అందులో ఎలాంటి సందేహం లేదని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో ఎగిరేది గులాబీ జెండానేనని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసాపై ప్రభుత్వం మాట్లాడటం లేదని, గురుకులాలను నడపడానికి కూడా ప్రభుత్వానికి చేతకావడం లేదని మండిపడ్డారు. గురుకులాలను సక్రమంగా నిర్వహించలేక ఇప్పటికే 57 మంది పిల్లలను పొట్టనపెట్టుకున్నారని కవిత విమర్శించారు. ఇంకా ఎంత మందిని పొట్టనపెట్టుకుంటారని ప్రశ్నించారు. ఉద్యోగాల పేరిట సీఎం రేవంత్ రెడ్డి యువతను తప్పుదోవ పట్టిస్తున్నారని, ఏడాదికి 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ.. ఇప్పటివరకు కేసీఆర్ ఇచ్చిన నోటిఫికేషన్లకే పరీక్షలు నిర్వహిస్తోందని ఎద్దేవా చేశారు. ఆటో కార్మికులకు ఇబ్బందులు



అన్నీఇన్నీ కాదని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించి, ఉచిత సదుపాయం కల్పించిన ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్ బస్సుల సంఖ్యను తగ్గించారని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి ఏపీ సీఎం చంద్రబాబు శిష్యుడని అన్నారు. రేవంత్ సర్కారు తెలంగాణ తల్లి స్థానంలో కాంగ్రెస్ మాతను ఏర్పాటు చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ మన పొట్టమీద కొట్టడమే కాదని, మన సంస్కృతిపై కూడా దాడి చేస్తున్నదని విమర్శించారు. ఎన్ని కేసులు పెట్టినా, ఎన్ని నిర్బంధాలకు పాల్పడినా భయపడే ప్రసక్తే లేదని, మళ్లొకసారి నిజామాబాద్ దమ్ము ఏమిటో సీఎం రేవంత్ రెడ్డికి రుచి చూపిద్దామని కవిత పిలుపునిచ్చారు.

## చర్చిలో 'జై శ్రీరామ్' అన్న యూట్యూబర్..
### కేసు నమోదు చేసిన పోలీసులు.!



**మేఘలయా:** ఈ మధ్య సోషల్ మీడియాలో పలు యూట్యూబర్‌లు, ఇన్‌స్టాగ్రామ్ ఇన్‌ఫ్లుయెన్సర్‌లు వ్యూస్, లైక్స్ కోసం ప్రతి చెత్త కంటెంట్‌ను అప్‌లోడ్ చేస్తున్న విషయం తెలిసిందే. మొన్నటికి మొన్న హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డుపై ఒక వ్యక్తి డబ్బుల కట్టలను పడేసి.. నేను డబ్బులు చెట్ల పోదల్లో పడేశాను. దొరికితే తీసుకొండి అంటూ వీడియో చేయగా.. ఈ వీడియో ఫుల్ వైరల్‌గా మారడంతో పాటు అతడి చేసిన పనికి పోలీసులు తనపై కేసు నమోదు చేశారు. ఇవే కాకుండా రోజు ఇలాంటి వీడియోలే మనం తరచూ చూస్తూ ఉంటాం. ఇదిలావుంటే ఆకాశ్ సాగర్ అనే యూట్యూబర్ చేసిన చెత్త పని ప్రస్తుతం క్రైస్తవుల మనోభావాలు దెబ్బతినేలా చేసింది. ఆకాశ్ సాగర్ అనే హిందీ యూట్యూబర్‌కి అటు యూట్యూబ్‌తో పాటు ఇన్‌స్టాగ్రామ్‌లో మంచి ఫాలోయింగ్ ఉంది. అతడు చేసేది. అడల్ట్ కంటెంట్ అయిన ఫాలోవర్లను బాగానే పెంచుకున్నాడు ఆకాశ్. అయితే అతడు రీసెంట్‌గా మేఘలయాకు ట్రిప్‌కి వెళ్లగా.. అక్కడ చేసిన ఒక చెత్త పని ప్రస్తుతం వివాదాస్పదంగా మారింది. మేఘలయా ట్రిప్‌కి వెళ్లిన ఆకాష్ తూర్పు ఖాసీ హిల్స్ జిల్లాలో ఉన్న మావ్లిన్నాంగ్‌లోని ఎపిఫనీ చర్చ్‌లోకి వెళ్లి అందరిముందు ప్రభాస్ నటించిన ఆదిపురుష్‌లోని జై సియా రామ్ అనే పాట పాడడంతో పాటు.. జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేశాడు. ఇదంత ఒక వీడియోగా క్రియేట్ చేసి సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేశాడు. ఈ ఘటన డిసెంబర్ 20న జరిగింది. అయితే దీనికి సంబంధించిన వీడియో వైరల్‌గా మారడంతో మేఘలయ ప్రభుత్వం దీనిపై తీవ్రంగా స్పందించింది. చర్చిలోకి ప్రవేశించి బలవంతంగా జై శ్రీరామ్ అనడంతో పాటు భక్తులు మనోభావాలను దెబ్బతీసినందుకు అతడిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఆకాష్ కావాలని ముందే ప్లాన్ చేసి.. ఉద్దేశపూర్వకంగా చేశాడని ఇటువంటి చర్యలు మతపరమైన గొడవలను సృష్టించడంతో పాటు క్రైస్తవుల విశ్వాసాన్ని అవమానిస్తుందని షిల్లాంగ్‌కు చెందిన సామజిక కార్యకర్త పేర్కొంది. మరోవైపు ఈ ఘటనపై మేఘాలయ సిఎం కాన్రాడ్ కె సంగ్మా ఖండించడంతో పాటు.. అతడిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించాడు.

# వెల్లుల్ల రైతన్నలు జిల్లాకే ఆదర్శం

### 20ఏళ్లుగా ఆనవాయితీ కొనసాగింపు - ఎన్పీడీసీఎల్ ఎస్ఈ షాలియా నాయక్



**మెట్ పల్లి, (నినాదం న్యూస్):** ఒక ట్రాన్స్ఫార్మర్‌పై ఉన్న 20 పంపు సెట్ ల బిల్లులు వసూలు చేయాలంటేనే ఎంతో కష్టం కానీ మెటుపల్లి మండలం వెల్లుల్ల గ్రామ రైతులు ఒకే రోజు వంద శాతం 1340 వ్యవసాయ కనెక్షన్ల కస్టమర్ చార్జీలు రూ.4.20 లక్షలు చెల్లించి జిల్లాలో ఆదర్శంగా నిలిచారని ఎన్పీడీసీఎల్ జగిత్యాల జిల్లా ఎస్ఈ షాలియా నాయక్ అన్నారు. ఇదే ఆనవాయితీ వెల్లుల్ల రైతన్నలు గత 20 ఏళ్లుగా కొనసాగించటం అభినందనీయమని ఆదివారం జరిగిన రైతు వేదిక సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన ఎన్పీడీసీ ఎల్ జిల్లా ఎస్ఈ షాలియా నాయక్ కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ సంస్థ చేపట్టే ప్రతి కార్యక్రమం రైతు శ్రేయస్సును దృష్టి లో పెట్టుకొని చేస్తుంటామని, రాబోయే వేసవి దృష్ట్యా కార్యాచరణ ప్రణాళిక రూపొందించి నాణ్యమైన విద్యుత్ సరఫరాకు అదనపు ట్రాన్స్ఫార్మర్లు, సబ్ స్టేషన్లలో సామర్థ్యం పెంపుదల ప్రత్యామ్నాయ 33 కెవి అంతర్గత లైన్ల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. జిల్లాలో మొత్తం 21



ఇంటర్ లింక్ లైన్ లు రూ .13 కోట్లతో మంజూరు అయ్యాయని అందులో మెటుపల్లి సబ్ డివిజన్‌లో 5 పూర్తయ్యే దశలో ఉన్నాయని పేర్కొన్నారు. వాటి ఫలితాలు భవిష్యత్తులో అద్భుతంగా ఉంటాయని, నిరంతర విద్యుత్ సరఫరా కొరకు ఈ నెట్వర్క్ బలోపేతం ఒక



దిక్సూచిగా నిలుస్తుందని అన్నారు. ఒకే రోజు నూరు శాతం బిల్లులు చెల్లించి, గతంలో 700 కెపాసిటర్‌లు స్వచ్ఛందంగా అమర్చుకుని విద్యుత్ సంస్థకు సహరించిన వెల్లుల్ల రైతులను అభినందించారు.

**పొలం బాట...** రైతులు నాట్లు వేసే ప్రస్తుత ముమ్మర దశలో మార్గమధ్యంలో పొలం బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఈ మాట్లాడుతూ జగిత్యాల జిల్లా లో విద్యుత్ ప్రమాదాలను రాబోయే 3 నెలల్లో జీరో స్థాయికి తగ్గించడానికి ప్రతీ అధికారి, సిబ్బంది నిబద్ధతతో కృషి చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా రైతులు ట్రాన్స్ఫార్మర్ లపై ఫ్యూజ్ లు వేయడం చేయరాదని, మోటారు కు ఐరన్ బాక్స్ స్థానంలో ఫైబర్ బాక్స్ అమర్చుకోవాలని, వన్యప్రాణుల నుండి పంటల రక్షణకు విద్యుత్ కంచెలు ఏర్పాటు చేయవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో మెటుపల్లి ఏడీఈ దురిశెట్టి మనోహర్, రూరల్ ఏఈ అజయ్, సబ్ ఇంజినీర్లు నవీన్, అభినయ్, రమేష్, సిబ్బంది నరహరి, జలపతి, శివ, రైతు నాయకులు, మురళీధర్, రాజరెడ్డి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు సత్వర న్యాయం చేకూర్చాలి



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 29(నినాదం న్యూస్):**బాధితులకు సత్వర న్యాయం చేకూర్చాలని కాగజ్నగర్ డిఎస్పి రామానుజన్ అన్నారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్నగర్ సబ్ డివిజన్ పరిధిలోని చింతలమానపల్లి పోలీస్ స్టేషన్ ను ఆదివారం కాగజ్నగర్ డిఎస్పి రామానుజన్ వార్షిక తనిఖీల్లో భాగంగా తనిఖీ చేసారు. పోలీసు స్టేషన్ ఆవరణలో పలు కేసుల్లో పట్టుబడి స్వాదీనంలో ఉన్న వాహనాల వివరాలు అడిగారు. పోలీస్ స్టేషన్‌లో హాజరులో ఉన్న సిబ్బందితో మాట్లాడారు. వారికి కేటాయించబడిన విధులు అడిగి తెలుసు కున్నారు. సరైన పద్ధతిలో రికార్డుల నిర్వహణ, నమోదైన కేసుల వివరాలు సిసిటిఎన్ఎస్ లో పొందుపరచాలన్నారు. పెండింగ్ కేసులపై సమీక్ష చేసారు. వాటికి గల కారణాలు తెలుసుకున్నారు. త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు. నమోదైన సైబర్ నేరాల గురించి తెలుసుకున్నారు. విసిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. గ్రామాల వారీగా పోలీసు స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలకు పోలీసు అధికారులను కేటాయించాలని ఆదేశించారు. నూతనంగా విధుల్లో చేరిన కానిస్టేబుళ్లకు పలు సూచనలు చేసారు. పోలీసు స్టేషన్‌లో అన్ని రకాల విధులను సక్రమంగా నేర్చుకోవాలన్నారు. రికార్డ్ నిర్వహణ, సీసీటీఎన్ఎస్, రిసెప్షను, కోర్టు డ్యూటీ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, బీట్, పెట్రోలింగ్, సమన్లు మొదలుగు విధులను సీనియర్ల ద్వారా తెలుసుకోవాలన్నారు. నిజాయితీ, క్రమశిక్షణ, సమయపాలన తప్పనిసరని తెలిపారు.

## ఏపీకి మరో అంతర్జాతీయ సంస్థ : మంత్రి పయ్యావుల

**కర్నూలు:**ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు మంత్రి పయ్యావుల కేశవ్ కీలక ప్రకటన చేశారు. కాంట్రాక్టు వ్యవస్థనే జగన్ ప్రభుత్వం చంపేసిందని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఆరోపించారు. ఏపీకి పది లక్షల కోట్ల అప్పు ఉందని చెప్పారు. ప్రతి నిమిషానికి ఆర్థిక పరిస్థితులు బేరీజు వేసుకుని పాలన చేయాల్సి వస్తోందని అన్నారు. ఏడు శాతం అప్పులు చేసి జీతాలు చెల్లిస్తున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. ఏపీకి ఆదాయం ఇచ్చేది కాంట్రాక్టర్లే అని చెప్పారు. వైసీపీ ప్రభుత్వం 93 కేంద్ర ప్రభుత్వ పథకాలను రద్దు చేసిందని గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 74 కేంద్ర ప్రభుత్వం పథకాలను రివైండ్ చేశామని... త్వరలో మరికొన్ని చేస్తామని తెలిపారు. ఆర్సల్ మిట్టల్ కంపెనీ సీఎం చంద్రబాబును నమ్మి లక్ష కోట్ల రూపాయలు పెట్టు బడి పెట్టడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. పెద్ద పెద్ద కంపెనీలకే ఆర్థిక శాఖ పేమెంట్‌లు చెల్లిస్తుందనే అపవాదు ఉందని చెప్పారు. ప్రియారిటీ ప్రకారం అన్ని కంపెనీలకు బిల్లులు చెల్లిస్తామని ప్రకటించారు. ఎక్సైజ్ శాఖ నుంచి వచ్చే 25 ఏళ్ల ఆదాయాన్ని జగన్ ప్రభుత్వం పక్కదారి పట్టించిందని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వం కాంట్రాక్టర్లను దోపిడీ దారులుగా చేసుకుందని విమర్శలు చేశారు. కానీ కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధిలో కాంట్రాక్టర్లను భాగస్వాములుగా చేస్తుందని అన్నారు. దీపావళి పండుగకు కొంతమంది కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించామని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే పంచాయతీ నిధులను వైసీపీ ప్రభుత్వం కాజేసిందని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం పంచాయతీలకే కేంద్ర ప్రభుత్వ నిధులు ఇస్తోందని మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. జగన్ ప్రభుత్వంలో బిల్లులు రాక అప్పుల పాలై 43 మంది కాంట్రాక్టర్లు ఆత్మహత్య చేసుకున్నారని ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు ఆవేదన వ్యక్తం చేశారు. తాను ఓ కాంట్రాక్టర్‌నని..

తనకు జగన్ ప్రభుత్వం బిల్లులు ఇవ్వకుండా తనపై కక్షగట్టిందని చెప్పారు. గత ఐదేళ్లలో జగన్ దుర్మార్గపు పాలన చేశారని ఆరోపించారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద తాను పలు పనులు చేశానని గుర్తుచేశారు. చంద్రబాబు హయంలో వర్క్స్ చేశారు కాబట్టి ఆయన్నే బిల్లులు అడగాలని వైసీపీ పెద్దలు తనను హీనంగా మాట్లాడారని వాపోయారు. పార్టీ మారితే బిల్లులు మంజూరు చేస్తామని వైసీపీ పెద్దలు తనపై వత్తిడి చేశారన్నారు. అయినా తాను పార్టీ మారలేదని చెప్పారు. జగన్ ప్రభుత్వం మంజూరు చేయకున్నా వర్క్స్ పూర్తి చేశానని తెలిపారు. వారికి నేటికీ వైసీపీ ప్రభుత్వం బిల్లులు ఇవ్వలేదని ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## నూతన సంవత్సర వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి
### - డివి శ్రీనివాసరావు ఐపిఎస్, జిల్లా ఎస్పీ



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 29(నినాదం న్యూస్):** నూతన సంవత్సర వేడుకలను కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు ఐపిఎస్ ఆదివారం ఒక ప్రకటన తెలియజేశారు. డిసెంబర్ 31న జిల్లా వ్యాప్తంగా విస్తృత తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని, నూతన సంవత్సర వేడుకలు సమీపిస్తున్న వేళ సామాన్య ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా పోలీసు శాఖ ముందస్తు చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. డిసెంబర్ 31 రాత్రి నిర్వహించుకునే నూతన సంవత్సర వేడుకల సందర్భంగా జిల్లా పరిధిలోని స్థానిక పోలీసులతో పాటు ట్రాఫిక్,టాస్క్‌ఫోర్స్, షీ టీమ్స్‌తో పాటు పెట్రోలింగ్ విభాగాలకు చెందిన పోలీసులు ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహిస్తారని అన్నారు. ముఖ్యంగా ఈ వేడుకలను ప్రజలు అర్ధరాత్రి 1 గంటల లోపు ముగించుకోవాల్సి వుంటుందని సూచించారు. ప్రతి సంవత్సరం నూతన సంవత్సర వేడుకలలో మద్యం సేవించి నిర్లక్ష్యంగా వాహనాలను నడుపుతూ ఎంతో మంది తమ అమూల్యమైన ప్రాణాలను కోల్పోవడం,తమ అవయవాలను కోల్పోయి విగత జీవులుగా మారుతున్నారని తెలిపారు. స్థానిక పోలీసుల అధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లోను ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవింగ్ తనిఖీలు నిర్వహించబడుతాయని అన్నారు. అలాగే ప్రజలను ఇబ్బందులకు గురిచేసే విధంగా బహిరంగ ప్రదేశాల్లో నూతన సంవత్సర వేడుకలను నిర్వహిస్తే వారిపై తగు చర్యలు తీసుకోబడతాయని వివరించారు. ఎవరైనా పశువులను అక్రమంగా రవాణా చేసినట్లయితే వారి పైన కఠిన చర్యలు తీసుకోవడానికి ప్రత్యేకంగా పోలీసు బృందాలు తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు.పోలీసు వారు విధించే అంక్షలను ఎవరైన అతిక్రమించినా,ఉల్లంఘించినట్లుగా ప్రజల దృష్టికి వస్తే వెంటనే డయల్ 100 నంబర్‌కు సమాచారం అందించడం ద్వారా తక్షణమే స్పందించి వారిపై కఠిన చర్యలు తీసుకోబడుతాయని అన్నారు.ఈ వేడుకలను ప్రజలు,యువత తమ ఇండ్లలోనే తమ కుటుంబ సభ్యులతో కలిసి సంతోషకరమైన వాతావరణం లో నిర్వహించుకోవాలని తెలియజేశారు.

# డిసెంబర్ 30న పంజాబ్ బంద్



**న్యూఢిల్లీ:** దేశ రాజధాని న్యూఢిల్లీ సరిహద్దుల్లో ఆందోళనకు దిగిన రైతులు.. సోమ వారం పంజాబ్‌లో బంద్‌కు పిలుపు నిచ్చారు. ఈ నేప థ్యంలో ఉదయం 7 .00 గంటల నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు బంద్‌కు సహకరించాలని ప్రజలకు పిలుపు నిచ్చారు. రాష్ట్రంలో ప్రజలకు పాలు, కూరగాయలు తదితర నిత్యవసర వస్తువులు సరఫరా ఉండబోదన్నారు. అలాగే రహదారులపై వాహనాలు, రైళ్లను సైతం తిరగనివ్వమన్నారు. ఈ బంద్‌కు వాణిజ్య సంస్థలు సైతం మద్దతు ఇచ్చా యన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు బంద్‌కు మద్దతుగా మూసి ఉంచాలని కోరారు. అయితే అంబులెన్స్‌లు, వివాహ వాహనాలతో పాటు అత్యవసర పరిస్థితుల్లో రాక పోకలు సాగించే వారికి మాత్రం అనుమతిస్తామని చెప్పారు. డిసెంబర్ 30వ తేదీ 'పంజాబ్ బంద్'కు పిలు పునివ్వాలని గత వారం సంయుక్త కిసాన్ మోర్చా (నాన్ పొలిటికల్)తో పాటు కిసాన్ మజ్దూర్ మోర్చా నిర్ణయం తీసుకున్నాయి. ఈ బంద్‌కు వ్యాపారులు, ఉద్యోగ సంఘాలు, కార్మి కులు, మాజీ సైనికు లు, సర్పంచ్‌లతోపాటు వివిధ వర్గాల వారు మద్దతు ప్రకటించారు. దీంతో వచ్చే ఏడాది జనవరి 4 వ తేదీన ఖౌనౌరీ నిరసన ప్రదేశం లో కిసాన్ మహాపంచాయత్ నిర్వహించాలని ఆందోళన కారులు ప్రకటించారు.

### మెల్‌బోర్న్ సెంచరీ వీరుడు నితీష్ రెడ్డికి
# పవన్ కల్యాణ్ అభినందనలు



**అమరావతి:**ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్‌లో జరుగు తున్న టెస్ట్‌మ్యాచ్‌లో అద్భుతంగా రాణించి సెంచరీ చేసిన తెలుగు కుర్రాడు నితీష్ కుమార్‌రెడ్డికి ప్రశం సల వర్షం కురుస్తుంది. ఆసిస్‌తో జరుగుతున్న ఐదు టెస్ట్‌ల సీరిస్‌లో భాగంగా నాలుగో టెస్ట్ మూడో రోజు భారత జట్టు ఫాలోఆన్ స్థితికి దశలో బ్యాటింగ్‌కు వచ్చిన విశాఖ కుర్రాడు నితీష్ కుమార్ రెడ్డి నిలకడగా ఆడుతూనే భారీ షాట్లతో అంతర్జాతీయ మ్యాచ్‌లో తొలి సెంచరీ) సాధించి జట్టును ఆదుకున్నాడు. ఈ సందర్భంగా మ్యాచ్‌లో భారత్‌ను ఆదుకున్న నితీష్‌ను అంతర్జాతీయ క్రీడాకారులతో పాటు మాజీ క్రికెటర్లు, తెలుగు రాష్ట్రాలకు చెందిన ప్రముఖులు అభినందనలు తెలిపారు. తాజాగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ నితీష్ రెడ్డి ఘనతపై ట్విటర్‌లో స్పందిస్తూ అభినందనలు తెలిపారు. మెల్‌బోర్న్ సెంచరీ వీరుడు మరిన్ని ప్రపంచస్థాయి రికార్డులను సాధించాలని ఆకాంక్షించారు. భారత్‌లో ఏ భాగం నుంచి వచ్చారనేది ముఖ్యం కాదు. భారత్ కోసం మీరు ఏం చేశారనేది ముఖ్యమని పేర్కొన్నారు. నితీష్ కుమార్‌రెడ్డి భారత్ గర్వించేలా చేశారని కొనియాడారు. కాగా ఏపీ సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు, పార్లమెంట్ సభ్యుడు కేశినాని శివనాథ్‌తో పాటు మరికొందరు రాజకీయ ప్రముఖులు అభినందనలు తెలిపారు.

# పేర్ని నాని తప్పు ఒప్పుకో
### తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత బుద్దా వెంకన్న



**విజయవాడ:** మాజీ మంత్రి, వైసీపీ నేత పేర్ని నాని వ్యాఖ్యలపై తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత బుద్దా వెంకన్న స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ఆనాడు చంద్రబాబు సతీమణి భువనేశ్వరి మీద వైసీపీ నేతలు అసభ్యంగా మాట్లాడితే ... ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. అసెంబ్లీలో వైసీపీ నేతలు అలా అనడం సరికాదని చెంపలు ఎందుకు వేసుకోవడం లేదని నిలదీశారు. చివరకు బ్రాహ్మణిని కూడా వదలకుండా మాట్లాడారని ధ్వజమెత్తారు. వైసీపీ నేతలు కొడాలి నాని, వల్లభనేని వంశీపై తాను విమర్శలు చేస్తే.. ఆయనకెందుకు అంత పౌరుషం వచ్చిందని బుద్దా వెంకన్న నిలదీశారు.

**నాపై కేసులు పెట్టారు..**' 'ఆరోజు నామీద పేర్ని నాని కేసులు పెట్టి.. నన్ను ఇబ్బందులు పెట్టాలని చూశాడు. నా దేవుడు చంద్రబాబు ఇంట్లో వాళ్లను తిట్టారు కాబట్టే నేను కూడా కౌంటర్ ఇచ్చాను. మరి నిన్ను అనకుండా.. నువ్వు ఎందుకు కేసు పెట్టావో చెప్పు పేర్ని నాని. అసభ్యంగా మాట్లాడినందుకు అరెస్టు చేయాలని ఫిర్యాదు చేస్తావా. మరి ఇప్పుడు నీ భార్య జయసుధ గురించి మేము ఒక్క మాట అయినా అంటున్నామా. చంద్రబాబు కూడా అంగీకరిచలేదని నువ్వే కదా చెప్పావు. కొడాలి నాని, గన్నవరం వల్లభనేని వంశీ కూడా నాపై కేసులు పెట్టారు" అని బుద్దా వెంకన్న దుయ్యబట్టారు.

**రాంగోపాల్ వర్మతో సినిమాలు తీయించలేదా...**

"సినిమాటోగ్రఫీ మంత్రిగా నువ్వు ఉన్నప్పుడు వివాదస్పద దర్శకుడు రాంగోపాల్ వర్మ చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లపై అసభ్యకరమైన సినిమా తీయడానికి నీతో చర్చ చేసింది వాస్తవమా కాదా..? అక్రమంగా ఉన్న డబ్బులు నువ్వు రాంగోపాల్ వర్మకు ఇచ్చి.. సినిమా తీయడానికి ప్రోత్సహించింది నువ్వు కాదా..? ఈరోజు జయసుధ దోషిగా నిలబడటానికి కారణం నువ్వు కాదా..? గోడౌన్లు ఆమె పేరుతో పెట్టి.. అందులో ఉన్న బియ్యం నువ్వు అమ్ముకున్నావు. అంటే నీ భార్యను నువ్వే కేసులో ఇరికించుకుని.. రాజకీయ కుట్ర అంటావేంటి. నీకు నిజంగా నీ భార్య మీద ప్రేమ ఉంటే.. ఇలాంటి అవినీతి పనులు చేసేవాడివి కాదు. ఏదైనా జరిగినా.. నేను సేఫ్, ఆమె జైలుకు పోతుందని పేర్ని నానికి ముందే తెలుసు. మా పార్టీ గుర్తుతో గెలిచిన వల్లభనేని వంశీ ఎంత ధైర్యవంతుడో ఇప్పుడు అందరూ చూశారు. మేము ఐదేళ్లు మీ అరాచకాలు అడ్డుకుని ప్రజల పక్షాన నిలిచాం. ఇప్పుడు ఓటమి చెందగానే వల్లభనేని వంశీ అడ్రెస్ లేకుండా పోయాడు" అని బుద్దా వెంకన్న ఎద్దేవా చేశారు.

**అందులో నిజం ఉందా..**

"బూతులు తిట్టే కొడాలి నాని, వంశీలతో అంటకాగినప్పుడు నీకు తెలియదా పేర్ని నానీ. ఇప్పుడు ఇంట్లో ఆడవాళ్లను విమర్శించకూడదని నీకు తెలిసిందా. చంద్రబాబు తన సతీమణి పేరుతో కంపెనీలు పెట్టుకుని నడిపారు. నీలాగా ప్రజల బియ్యాన్ని అమ్ముకుని.. భార్యను జైలుకు పంపాలని అనుకోలేదు. నా భార్య ఆత్మహత్య చేసుకునేలా ఉందని అంటున్న నానీ.. అందుకు నువ్వు కారణం కాదా..? 7500 బస్తాల బియ్యం గోడౌన్‌లో మాయం అయితే... నువ్వే కదా నీ భార్య పేరు గోడౌన్‌కు పెట్టుకున్నావు. నిన్ను ఎందుకు అరెస్టు చేయకూడదు.. చట్టం తన పని తాను చేసుకుపోతుందని నువ్వే కదా గతంలో గొప్పగా చెప్పావు. కొడాలి నాని, వంశీ వ్యాఖ్యలను అడ్డుకుని ఇంట్లో వాళ్ల మీద మాట్లాడవద్దని ఎందుకు చెప్పలేదు. మీలాంటి వారితో తిరగను అని పక్కకు ఎందుకు రాలేకపోయావు. జగన్ ఇంట్లో సమావేశాలు పెడితే.. ఇటీవల వారిద్దరినీ పక్కన పెట్టుకుని ప్రెస్‌మీట్‌లు పెట్టావుగా. అసలు నువ్వు చెప్పే దాంట్లో ఒక్కటి అయినా నిజం ఉందా..? రాంగోపాల్ వర్మ నిన్ను సంప్రదించాకే మా అధినేతను అవమానించేలా సినిమా తీసింది నిజం కాదా..? ఆ రోజే చంద్రబాబు, వాళ్ల ఇంట్లో వాళ్లపై సినిమా వద్దని ఎందుకు చెప్పలేకపోయావు. ఇప్పుడు నా భార్య, నా కొడుకు అంటున్న నానీ.. అందరికీ అదే పేగు బంధం ఉండదా..? పాదయాత్ర చేసిన నారా లోకేష్‌పై ఎన్నిసార్లు నోరు పారేసుకున్నావు. జయసుధను నమ్మించి సంతకాలు చేయించుకుని, ఈ కేసులో ఇరికించేలా చేశావు" అని బుద్దా వెంకన్న ధ్వజమెత్తారు.

**అలా చేయకు పేర్నినాని..** "నేనే ఇదంతా ప్లాన్ ప్రకారం చేశాను అని పోలీసుల ముందుకు ఎందుకు రావడం లేదు. అంటే నీ భార్య జైలుకు వెళ్లినా ఫరవాలేదా.. నువ్వు మాత్రం తప్పించుకోవాలనా..? నీకు నీ భార్య మీద ప్రేమ ఉంటే.. పోలీసుల ముందు తప్పు ఒప్పుకో. నేను కొడాలి నాని, వంశీలను తిడితే.. నా మీద కేసు పెట్టాల్సిన అవసరం నీకెందుకు వచ్చింది. ముందు నువ్వు నాకు సమాధానం చెప్పాలి.. వారిని వెంటేసుకున్నప్పుడు తెలియదా..? పేర్ని నాని ఇప్పటికైనా చేసిన తప్పులకు చెంపలు వేసుకుని క్షమాపణ కోరు. చంద్రబాబు వంటి వ్యక్తికి పాదాభివందనం చేసుకుని.. ఆధూళిని బొట్టు పెట్టుకున్నా.. నువ్వు చేసిన పాపం ఊరికే పోదు. పవన్ కల్యాణ్ కులం, నా కులం ఒకటే అని చాలా హేళనగా మాట్లాడిన చరిత్ర నీది. చంద్రబాబు, లోకేష్‌లు గురించి కూడా నీచంగా మాట్లాడిన చరిత్ర నీది. నాకు అధికారం శాశ్వతం అని విర్రవీగి అడ్డగోలుగా చేశారు. మొన్నటి వరకు అసభ్యంగా మాట్లాడిన పేర్ని నాని.. ఇప్పుడు ఎందుకు మాట్లాడటం లేదు. మీ ప్రభుత్వం ఉంటే.. పులి లాగా మాట్లాడతారు.. ప్రభుత్వం లేదంటే.. నక్కలా నంగనాచి నాటకాలు ఆడతారు. 7500 బస్తాలు నేనే దొంగతనం చేశానని పోలీసులకు లొంగిపోయి.. నీ భార్యను కేసు నుంచి తప్పించు" అని బుద్దావెంకన్న హితవు పలికారు.

## కూచిపూడి నృత్యం అజరామరంగా విరాజిల్లేలా చేస్తాం



**కృష్ణాజిల్లా (పామర్రు):** కూచిపూడి నృత్యం అజరామరంగా విరాజిల్లే విధంగా చేసే బాధ్యత కూటమి ప్రభుత్వంపై ఉందని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. మువ్వ మండలం కూచిపూడి కళాక్షేత్రంలో కూచిపూడి పతాక స్వర్ణోత్సవ ముగింపు వేడుకలు ఆదివారం జరిగాయి. ఈ కార్యక్రమంలో మంత్రులు కందుల దుర్గేష్, కొల్లు రవీంద్ర, ఉప సభాపతి రఘురామకృష్ణంరాజు, పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా, కూచిపూడి నృత్య గురువులు, కళాకారులు పాల్గొన్నారు. కూచిపూడి కళాక్షేత్రాన్ని మంత్రి దుర్గేష్, రఘురామకృష్ణంరాజు సందర్శించారు. ప్రపంచంలోని వివిధ ప్రాంతాలకు చెందిన కళాకారులు చేసిన కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడారు. 50 అడుగుల ఏకశిలపై కూచిపూడి నృత్య భంగిమలతో పతాకాన్ని ప్రపంచానికి సమర్పించడం అద్భుతమని తెలిపారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన కూచిపూడి నృత్యం ఆవిర్భవించిన ఏపీలో ఆదరణ లేకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. మనది అని చెప్పుకొని సాంస్కృతిక, సాంప్రదాయ కళలు అంతరించిపోకుండా చూసుకునే బాధ్యత అందరిపై ఉందని మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. కూచిపూడి నృత్యాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లే బాధ్యత జిల్లా వాసిగా తాను తీసుకుంటానని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కళల గురించి ఎప్పుడు మాట్లాడిన నోటి వెంట ముందుగా వచ్చేది కూచిపూడి గురించే అని గుర్తుచేశారు. కూచిపూడి నృత్య కళాకారులను ప్రోత్సహించేలా... ప్రభుత్వ ఉద్యోగాల్లో వారికి అవకాశం కల్పించేలా కార్యాచరణ రూపొందిస్తామని అన్నారు. రాష్ట్రంలోని అన్ని శాఖల సమన్వయంతో, స్థలాలు కేటాయించి కూచిపూడి క్షేత్రాల ఏర్పాటుతో భావితరాలకు కూచిపూడి నృత్యాన్ని చేరువ చేసేందుకు కృషి చేస్తామని మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు. ఆంధ్ర సాంప్రదాయ నృత్య కళ కూచిపూడిని అత్యున్నత స్థాయికు తీసుకెళ్లడంలో ఎందరో మహానుభావులు తమ జీవితాలను అంకితం చేశారని ఏపీ డిప్యూటీ స్పీకర్, ఉండి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే కనుమూరు రఘురామకృష్ణంరాజు వ్యాఖ్యానించారు. మూడు దశాబ్దాల క్రితం సిద్ధేంద్ర యోగి క్షేత్రం మీదుగా ఆవిర్భవించిన కూచిపూడి నృత్యం నేడు ప్రపంచవ్యాప్తంగా దశదిశలా విరాజిల్లుతుందని తెలిపారు. భాషకు, సంస్కృతికి ప్రాధాన్యత ఇచ్చే ప్రజలుం చేసే ప్రభుత్వమే ఐదేళ్లుగా ఉందని నాలాంటి వాళ్లు ఎంతో బాధపడే వాళ్లమని.. కానీ నేడు వాటిని కాపాడే ప్రభుత్వం రావడం ఎంతో సంతోషకరంగా ఉందని పేర్కొన్నారు.



# పేదరికం ఓ శాపం కాగూడదు ?

ఈ భూమి మీద పేదరికానికి మించిన శాపం ఇంకేది లేదు. తర తరాలుగా మానవ జాతిని పట్టి పీడిస్తున్న అతిపెద్ద సమస్య ఇది. ఈ శాపాన్ని రూపుమాపడం అంత సులభం కాదు. పేదరికం నుండి బయట పడడానికి ఒక రోజు చాలదేమోగానీ, పేదరికం లోనికి కూరుకు పోవడానికి ఒక సెకను చాలు. అవి ప్రకృతి ప్రకోపాలు అయినా కావచ్చు లేదా యుద్ధాలు, సంఘర్షణలు లాంటి మానవ నిర్మితచర్యలైనా అవ్వొచ్చు. ప్రకృతి ప్రకోపాలను ఆపడం మన చేతిలో లేదు. కానీ మానవ దాష్టీనానికి బలైన సామాన్యులు ఒక్కరోజులోనే ఈ పేదరికంలోనికి కూరుకు పోతున్నారు. ఇప్పుడు మనం చూస్తున్న ఇజ్రాయిల్ , పాలస్తీనా యుద్ధంలో గాజా స్ట్రిప్ ప్రాంతాన్ని ఉన్న పళంగా ఖాళీ చేసి వెళ్తున్న వారిలో చాలా మంది నిన్నటి వరకూ బాగా బతికినవారే ! మరి రేపటి వారి దుస్థితి ? అలాగే హమాస్ ఉగ్రదాడిలో తన వాళ్లందరినీ కోల్పోయి మిగిలిన కుటుంబాల గతికూడా అంతే !

సంపాదకీయం

పేదరిక నిర్మూలన కోసం 2024 అంతర్జాతీయ దినోత్సవం యొక్క థీమ్ " సామాజిక సంస్థాగత దుర్వినియోగాన్ని అంతం చేయడం – న్యాయమైన, శాంతియుత సమ్మిళిత సమాజాల కోసం కలిసి పనిచేయడం.

పేదరికం కొలవడానికి ఒక ప్రమాణం చాలదు. ఇది ఎన్నో అంశాలపై ఆధార పడి ఉంటుంది. సరళంగా చెప్పాలంటే ఒక వ్యక్తి లేదా కుటుంబానికి కనీస జీవన ప్రమాణాలను భరించే ఆర్థిక వనరులు లేని పరిస్థితిని పేదరికం అని చెప్పొచ్చు. పేదరికం కేవలం ఆర్థిక సమస్య కాదు. ఇది ఒక వ్యక్తి ఆదాయం, సమాజంలో గౌరవంగా జీవించే హక్కు రెండింటి కలబోత. వీరు వారి పేదరికానికి తోడుగా ప్రమాదకరమైన ప్రదేశాలలో పనిచేయడం, సరైన గృహవసతి లేకపోవడం, పోషకాహారాన్ని తినలేకపోవడం, సమన్యాయం పొందలేకపోవడం, రాజకీయ శక్తి లేకపోవడం, నాణ్యమైన వైద్యం లభించకపోవడం మొదలైన ఇతర పరిస్థితులను కూడా కలిగి వుంటారు. అంతర్జాతీయ నివేదికలు పేదరికాన్ని కొలవడానికి ప్రధానంగా ఒక కుటుంబం యొక్క ఆరోగ్యం, విద్య , జీవన ప్రమాణాలను కొలమానంగా తీసుకొని నివేదికలు తయారు చేస్తారు. అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఆర్థికవృద్ధి 2000 నుండి వేగవంతమైంది. ఉద్యోగ కల్పన, లింగ సమానత్వం, విద్య ఆరోగ్య సంరక్షణ, సామాజిక రక్షణ చర్యలు, వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, వాతావరణ మార్పుల అనుకూలత వంటి రంగాలలో కూడా విజయాలు నమోదు చేయబడ్డాయి. 2030 నాటికి పేదరికాన్ని నిర్మూలించడానికి ప్రస్తుత జనాభా పెరుగుదల రేటును బట్టి, రోజుకు 1.90 డాలర్ల కంటే తక్కువ ఆదాయంతో జీవిస్తున్న వారి సంఖ్యను ప్రతి సంవత్సరం దాదాపు 110 మిలియన్లకు తగ్గించాల్సిన అవసరం ఉంది. ఆ ప్రపంచ సవాలును ఎదుర్కోవడంలో ఐక్యరాజ్యసమితి వ్యవస్థ ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ప్రస్తుత విభాగం 2030 ఎజెండాను సమర్థవంతంగా అమలు చేయడం కోసం అన్ని దేశాలకు పేదరికం తగ్గించడానికి అవసరమైన విధానాలు రూపొందించినప్పుడు అన్ని అంశాల్లోను తగిన మద్దత్తు ఇస్తుంది.

పేదరికం – ప్రపంచం :

రెండు రోజుల క్రితం ఐక్యరాజ్యసమితి విడుదలచేసిన నివేదికను ప్రకారం ప్రపంచ జనాభాలో సగం మంది అంటే దాదాపు 350 కోట్ల ప్రజలు రోజుకు 6.85 డాలర్ల కంటే తక్కువ ఆదాయంతో జీవిస్తున్నారు. ఉన్నత మధ్య ఆదాయ దేశాలలో దాదాపు 70 కోట్ల మంది ప్రజలు రోజుకు 2.15 డాలర్ల కంటే తక్కువ సంపాదిస్తూ తీవ్ర పేదరికంలో జీవిస్తున్నారు. ప్రపంచ జనాభాలో ఐదవ వంతు మంది ఇప్పటికీ అధిక అసమానతలతో కూడిన ఆర్థిక వ్యవస్థలలో నివసిస్తున్నారు. వాతావరణ మార్పు పేదరికం తగ్గింపుకు ప్రధాన ముప్పు. ప్రపంచవ్యాప్తంగా దాదాపు ఐదుగురిలో ఒకరు తమ జీవితకాలంలో తీవ్రమైన వాతావరణ ప్రభావాలకు గురవడం వలన దాని నుండి వారు కోలుకోవడానికి కష్టపడుతున్నారు.

మన దేశపరిస్థితి:

2024 నాటికి దాదాపు 12.9 కోట్ల భారతీయులు తీవ్ర పేదరికంలో ఉన్నారు. వీరు రోజుకు సుమారు రూ. 181 కంటే తక్కువ సంపాదిస్తున్నారు. వీరి సంఖ్య 1990లో 43.1 కోట్లుగా ఉండేది. జనాభా పెరుగుదల కారణంగా 1990 కంటే 2024లో ఎక్కువ మంది భారతీయులు దారిద్ర్య రేఖకు దిగువన జీవిస్తున్నారు. 2021లో భారత్‌లో పేదరికం 3.8 కోట్లు తగ్గి 16.749 మిలియన్లకు చేరుకుందని గతంలో ప్రపంచ బ్యాంకు పేర్కొంది. మన దేశంలో పేదరికానికి అనేక కారణాలు ఉన్నాయి. అందరికీ విద్య అందుబాటులో లేకపోవడం, నిరుద్యోగం, ఆరోగ్య సంరక్షణ ఖర్చు ఎక్కువగా ఉండడం, సామాజిక ఆర్థిక అసమానతలు, వేగవంతమైన జనాభా పెరుగుదల, ప్రకృతి వైపరీత్యాలు, వాతావరణ మార్పులు, అవినీతి, సామాజిక మౌలిక సదుపాయాల కొరత ప్రధాన కారణాలుగా చెప్పొచ్చు.

స్థిరమైన పెట్టుబడులను ప్రోత్సహించడం, వాతావరణ ప్రమాదాలను తగ్గించడం, సమ్మిళిత వృద్ధిని ప్రోత్సహించే అవకాశాలను సృష్టించడం ద్వారా కొంత మేరకు పేదరికాన్ని రూపుమాపొచ్చు.

# అంతరిక్ష రంగంలో భారత్ ముందంజ

**డిసెంబర్ 30... విక్రం సారాభాయ్ వర్ధంతి సందర్భంగా**

**"విక్రం సారాభాయ్ ని భారత అంతరిక్ష పరిశోధనా వ్యవస్థకు పితా మహుడిగా" అభివర్ణిస్తారు. 1957లో రష్యా మొట్టమొదటి శాటిలైట్ అయిన స్పుత్నిక్‌ను ప్రయోగించి నపుడు శాటిలైట్ యొక్క ఆవశ్యకతను అప్పటి ప్రధాన మంత్రి అయిన నెహ్రూకు వివరించి, 1962లో, భారత అణుశక్తి వ్యవస్థ పితా మహుడయిన హోమీ భాభా పర్యవేక్షణలో ఇండియన్ నేషనల్ కమిటీ ఫర్ స్పేస్ రీసెర్చ్ (INCOSPAR) ను ఏర్పరచాడు విక్రం సారాభాయ్.**

.

కేరళలో త్రివేండ్రం వద్ద తుంబా ఈక్వటోరియల్ రాకెట్ లాంచింగ్ స్టేషన్ (TERLS) నెలకొల్పి అమెరికా, రష్యాల నుండి దిగుమతి చేసుకున్న రాకెట్లను ప్రయోగిస్తూ ఉపరితలాన్ని అధ్యయం చేయడం మొదలు పెట్టారు. అనతికాలంలోనే భారతదేశం స్వదేశీయంగా పూర్తి స్థాయి రాకెట్లను తయారు చేసి, ఉపరితల అధ్యయంలో పురోగతి సాధించింది. ఉపగ్రహాలను తయారు చేయడమే కాకుండా వాటిని ప్రయోగించే సామర్థ్యాన్ని కూడా కలిగి ఉండాల్సిన ఆవశ్యకతను గుర్తించిన సారాభాయ్, ఉపగ్రహ వాహకనౌక రూపకల్పన మొదలు పెట్టాడు. అలా తయారైనదే సెటిలైట్ లాంచ్ వెహికిల్ (SLV). ఇస్రో తయారు చేసిన తొలి పూర్తిస్థాయి ఉపగ్రహానికి భారత గణిత, ఖగోళ శాస్త్రవేత్త అయిన "ఆర్యభట్ట" పేరు పెటారు. భారత దేశపు మొట్ట మొదటి ఉపగ్రహం ఆర్యభట్టను 1975 ఏప్రిల్ 19న అప్పటి సోవియట్ యూనియన్ నుండి విజయ వంతంగా ప్రయోగించారు.

ఇన్‌శాట్ – INSAT లేదా భారత జాతీయ ఉపగ్రహ వ్యవస్థ (Indian National Satellite System) అనేది సమాచారం, వాతావరణం, ప్రసారాలు మొదలయిన బహుళ ప్రయోజనాల కోసం ఇస్రో తయారు చేసిన ఉపగ్రహాల శ్రేణి. 1983లో మొదలయిన ఇన్‌శాట్, ఆసియా, పసిఫిక్ దేశాల్లో అతిపెద్ద ఉపగ్రహాల వ్యవస్థ. ప్రస్తుతం 199 ట్రాన్స్ పాండర్లతో భారతదేశం లోని దాదాపు అన్ని టెలివిజన్, రేడియోలకు మాధ్యమంగా ఉన్న ఈ ఉపగ్రహాలను కర్నాటకలోని హస్సన్, భోపాల్ ల నుండి అనుక్షణం పర్యవేక్షిస్తుంటారు. తద్వారా అంతరిక్ష పరిశోధనల్లో మన దేశం ఎంతో ముందంజలో ఉందని కొనియాడారు. అంతరిక్ష ప్రయోగాల కోసం కోట్ల రూపాయలు ఖర్చు పెడతారని ప్రశ్నించే వారికి... దీపావళి పండుగ కోసం పటాసులు కాల్చడానికి దాదాపు 600 బిలియన్ డాలర్లు ఖర్చు చేస్తారనేది ఒక అంచనా ఉందని, అయితే మంగళయాన్ ప్రయోగం కోసం ఇస్రో కేవలం వెయ్యి కోట్లు మాత్రమే ఖర్చు పెట్టి విజయం సాధించడం గొప్ప పరిణామమని ఆయన ధీటైన సమాధానం చెప్పారు. ప్రపంచ దేశాలు చేయలేని సాహసం ఇస్రో చేపట్టిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మంగళయాన్ సక్సెస్‌తో భారత్ ప్రపంచ దేశాల సరసన చేరిందని వెల్లడించారు. అంతరిక్ష రంగంలో అధునాతన సామర్థ్యాలు కలిగి ఉన్న కొన్ని దేశాలలో భారత్ ఒకటి. భారత్ లో ప్రతిష్ఠాత్మక ప్రయోగ కేంద్రాలు ఉన్నాయి...1.తుంబా: కేరళలో తిరువనంత పురం సమీపాన భూ అయస్కాంత రేఖకు దగ్గరలో ఉన్న తుంబాలో 1962లో మొదటి రాకెట్ ప్రయోగ కేంద్రాన్ని నిర్మించారు. అప్పటి శాస్త్రవేత్తలలో అబ్దుల్ కలాం ఒకరు. మొదట కేవలం రాకెట్ల ప్రయోగ కేంద్రముగా ఉన్న తుంబా నెమ్మదిగా రాకెట్లకు అవసర మయిన ప్రొపెల్లర్లు, ఇంజన్లు తయారు చేసి అమర్చ గలిగి పూర్తిస్థాయి రాకెట్ నిర్మాణ కేంద్రంగా తయారయింది. 2.శ్రీహరి కోట: భారత దేశంలో ఉపగ్రహాల ప్రయోగానికి అత్యంత అనువయిన ప్రదేశమయిన శ్రీహరికోట నెల్లూరు జిల్లాలో సూళ్ళూరుపేట దగ్గర ఉంది. ఈ అంతరిక్ష కేంద్రం పేరు "సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం". దీనినే "షార్" అని కూడా పిలుస్తారు. ఇది భారత దేశం లోని ఉపగ్రహ ప్రయోగ కేంద్రం. ఇక్కడ నుండి ఎన్నో పి.ఎస్ ఎల్. వి; జి.ఎస్.ఎల్.వి ఉప గ్రహాలను విజయ వంతంగా ప్రయోగించారు. ప్రస్తుతం ఇక్కడ రెండు లాంచ్ ప్యాడ్‌లు ఉన్నాయి. ఈ రెండిటి వల్ల ప్రతి ఏడాది 6 శాటిలైట్లను ప్రయోగించే వీలు ఉంది. 3.బలేశ్వర్ ఒరిస్సాలో ఉంది. శ్రీహరికోటలో ఉన్నట్లు ఇక్కడ శాటిలైట్ల ప్రయోగానికి సౌకర్యాలు లేకున్నా, దీనిని ప్రధానంగా క్షిపణులను ప్రయోగించుటకు ఉపయోగిస్తారు.





2005లో రెండవ లాంచి ప్యాడు ఆపరేషను, 2008 లో చంద్రయాన్, 2014లో మంగళ్‌యాన్, 2016లో పునర్వినియోగ లాంచి వాహనపు తొలి పరీక్ష, 2016లో ఒకే రాకెట్టుతో 20 ఉపగ్రహాల ప్రయోగం – అప్పటికి ఇది ఇస్రో రికార్డు, 2017లో ఒకే రాకెట్టుతో 104 ఉపగ్రహాల ప్రయోగం – ఇది ప్రపంచ రికార్డు;

2017 – జిఎస్ఎల్‌వి మార్క్ 3 ప్రయోగం, దేశీయంగా అభివృద్ధి చేసిన అత్యంత శక్తివంతమైన క్రయోజెనిక్ ఇంజను విజయ వంతమైంది. ప్రసిద్ధమైన ఇస్రో సంస్థ దేశాభివృద్ధి లక్ష్యంగా అంతరిక్ష విజ్ఞానాన్ని అభివృద్ధి చేసే ఉద్దేశంతో ఏర్పాటై, ప్రస్తుతం ప్రపంచంలోని అంతరిక్ష రంగ సంస్థల్లో ఒకటిగా పేరొందింది. బెంగుళూరు కేంద్రంగా ఏర్పాటైన ఇస్రో, దేశంలోని వివిధ ప్రదేశాల్లో పరిశోధన, అభివృద్ధి సౌకర్యాలు కలిగి ఉంది. ఇస్రో భారత ప్రభుత్వపు అంతరిక్ష శాఖకు అనుబంధంగా ఉంది. అంతరిక్ష శాఖ ప్రధాన మంత్రి, అంతరిక్ష కమిషన్ అధీనంలో ఉంటుంది. ఇస్రో కింది విభాగాలను, సంస్థలను నిర్వహిస్తుంది. అంతరిక్ష కార్యకలాపాల లోకి ప్రయివేటు రంగాల భాగస్వామ్యాన్ని మరింతగా పెంచే లక్ష్యంతో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర క్యాబినెట్ అంతరిక్ష రంగంలో చాలా కీలకమైన సంస్కరణలకు ఆమోదం తెలిపింది. భారత అంతరిక్ష రంగంలో ప్రైవేటు భాగస్వామ్యం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి. ఈ నిర్ణయంతో మన అంతరిక్ష విజ్ఞానాన్ని దేశాభివృద్ధికి ఉపయోగించునే సామర్థ్య మరింతగా పెరుగుతుంది. మన అంతరిక్ష రంగం త్వరిత గతిన అభివృద్ధి చెందటమే కాకుండా.. అంతరిక్ష ఆర్థిక వ్యవహారాల్లో భారత్ అంతర్జాతీయంగా కీలక పాత్ర పోషించేందుకు వీలవుతుంది.

**రామ కిష్టయ్య సంగన భట్ల...**
**9440595494**

# రోడ్డు ప్రమాదాలను ఆపడం ఎలా ?



దేశవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలలో సగటున ప్రతీ గంటకు 53 ప్రమాదాలలో 19 మంది ప్రాణాలు కోల్పోతున్నారు. స్టాక్‌హోమ్ డిక్లరేషన్ ప్రకారం భారత ప్రభుత్వం 2030 నాటికి రోడ్డు మరణాలు, గాయాలను 50% తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రయోజనం కోసం రోడ్డు రవాణా రహదారుల మంత్రిత్వ శాఖ 4ఇ విధానాన్ని ప్రవేశ పెట్టింది. అవి ఎడ్యుకేషన్ (రహదారి విద్య),ఇంజనీరింగ్ (రోడ్ల నిర్మాణంలో సాంకేతికత ), ఎన్ఫోర్స్మెంట్ (విధానాలు అమలు చేయడం ), ఎమర్జెన్సీ కేర్ (అత్యవసర సంరక్షణ). దీని ప్రకారం కేంద్ర మంత్రిత్వ శాఖ వివిధ కార్యక్రమాలు చేపట్టింది. మనదేశంలో అన్ని రహదారులు కలిపి 63.31లక్షల కిలోమీటర్ల పొడవుతో ప్రపంచంలోనే రెండవ అతి పెద్ద రోడ్డు వ్యవస్థగా ఉంది.

**ఈ యేడాదిలోనే గరిష్ఠ ప్రమాదాలు:**

జాతీయ రోడ్డు రవాణా రహదారుల మంత్రిత్వ శాఖ నివేదిక ప్రకారం 2022 సం.లో 4,61,312 రోడ్డు ప్రమాదాలలో 1,68,491 మంది ప్రాణాలు కోల్పోగా 4,43,366 మంది గాయాలపాలయ్యారు. 2021 కంటే 2022లో పెరిగిన శాతం వరసగా 11.9 శాతం, 9.4 శాతం, 15.3 శాతంగా ఉంది. మొత్తం ప్రమాదాలలో 33.80 శాతం మంది అక్కడికక్కడే ప్రాణాలు వదులుతున్నారు. ఇందులో గుర్తు తెలియని వాహనాల వలనే అత్యధికంగా 30,486 ( 18.10% ) మంది ప్రాణాలు కోల్పోయారు. ఒక లక్ష జనాభాకు జరుగుతున్న ప్రమాదాల సంఖ్య 2021 సం.లో 30.3 ఉండగా 2022 సం. వచ్చేసరికి ఇది 33.5 కి పెరిగింది. 100 ప్రమాదాలలో ఎంత మంది చనిపోయారో తెలియజేసే సంఖ్యని రోడ్డు ప్రమాద తీవ్రత అంటారు. ఇది 2021 సం.లో 37.3 గా ఉంటే 2022 సం. వచ్చేసరికి 36.5 కి తగ్గింది. ఈ సంఖ్య అత్యధికంగా మిజోరాం (85), బీహార్ (82.4) , పంజాబ్ (77.50) గా ఉంది. మధ్యప్రదేశ్, కర్ణాటక, కేరళ, తమిళనాడు, తెలంగాణా రాష్ట్రాలలో ఈ తీవ్రత జాతీయ సగటు 36.5 కంటే తక్కువగానే ఉంది. దేశసగటు కంటే ఎక్కువగా ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్, రాజస్థాన్,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు ఉన్నాయి. వాహనాల సంఖ్య పెరిగిపోతుండటంతో ప్రమాదాలు, మరణాలు ఎక్కువగుచున్నాయి. మొత్తం రహదారుల్లో జాతీయ, రాష్ట్ర రహదారుల వాటా కేవలం 5 శాతమే అయినప్పటికీ మొత్తం ప్రమాదాలలో 56.1 శాతం ఈ రెండు రహదారుల్లో జరగడం గమనార్హం.

**ప్రమాదాలు ఎక్కువగా జరిగే రాష్ట్రాలు**

దేశంలో 2022 లో జరిగిన ప్రమాదాలలో తమిళనాడు 18,972 ( 12.5 % ) మొదటి స్థానంలో ఉండగా, కేరళ 17,627 (11.6 % ), ఉత్తరప్రదేశ్ 14990 ( 9.9 %), మధ్యప్రదేశ్ 13860 ( 9.1 % ), కర్ణాటక 13384 ( 8.8 % ) తరువాత నాలుగు స్థానాల్లో ఉన్నాయి. మన తెలుగు రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ 8650 ( 5.7 % ), తెలంగాణా 7505 ( 4.9 % ) తో వరుసగా 7వ, 8వ స్థానాలలో ఉన్నాయి.

**ప్రధాన కారణాలు**

ప్రమాదాలకు కారణాలలో మొదటిది అతి వేగం. ఇది 1,19,904 ప్రాణాలను తీసింది. మద్యం తాగి వాహనం నడపడం లేదా మాదక ద్రవ్యాల వినియోగం 4,201, రాంగ్ రూట్ డ్రైవింగ్ 9,094, సిగ్నల్ జంపింగ్ 1,462, మొబైల్ ఫోన్ వాడకం 3,395 ప్రాణాలు తీశాయి. హెల్మెట్ ధరించకపోవడం, సీటు బెల్టు పెట్టుకోపోవడం, మైనర్లు డ్రైవింగ్ వంటి కారణాలుతో పాటుగా గతుకులతో కూడిన రహదారులు కూడా మరో ప్రధానమైన కారణం. ఇంకా పాదాచారుల నిర్లక్ష్యం, వాహనాలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించడం, రోడ్డు నిర్మాణంలో లోపాలు, నిద్ర లేకుండా సుదీర్ఘంగా వాహనాలను నడపడం, కాలం చెల్లిన భద్రతా ప్రమాణాలు లేని వాహనాలలో ప్రయాణం చేయడం, అర్ధరాత్రి తరువాత కూడా వాహనాలు నడపడం, ట్రాఫిక్ చిహ్నాలపై అవగాహన లేకపోవడం, వయస్సు మళ్ళిన వారు డ్రైవింగ్ చేయడం, నో పార్కింగ్ జోన్లలో వాహనాలు నిలపడంతో పాటుగా స్పీడ్ బ్రేకర్స్ మీద తెలుపు చారలు గుర్తించక పోవడం, మలుపుల దగ్గర సైన్ బోర్డ్లు ఏర్పాటు చేయక పోవడం వంటివి కూడా ఇతర కారణాలు.

**పరిష్కారాలు:**

అతివేగంగా వాహనాలు నడుపరాదు. బ్లూటూత్స్, మొబైల్ వాడుతూ డ్రైవింగ్ చేయరాదు. రాత్రిపూట రోడ్డుపై వాహనాలు నిలుపరాదు. తెల్లవారు జామున వాహనాలు డ్రైవింగ్ చేయకూడదు. జన సమూహం ఎక్కువగా ఉన్న చోట, పాఠశాలల వద్ద నిదానంగా వెళ్ళాలి. ఒకే విడతలో ఎక్కువ గంటలు ట్రక్కులు నడుపరాదు. రాత్రిళ్ళు చీకటిలో సైకిళ్లపై ప్రయాణం చేయకూడదు. ద్వి చక్ర వాహనదారులు హెల్మెట్లు, కార్లలో ప్రయాణం చేయువారు సీటు బెల్టులు ధరించాలి. తల్లిదండ్రులు మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వరాదు.రహదారుల వెంబడి మరిన్ని స్పీడ్ గన్స్ ఏర్పాటు చేయాలి. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ముమ్మరం చేయాలి. స్పీడ్ బ్రేకర్స్ మీద రేడియం రంగువేయాలి. మలుపుల దగ్గర, ప్రమాదాలు జరగడానికి అవకాశం ఉన్న దగ్గర సైన్ బోర్డ్లు పెట్టాలి. అవసరం లేని వారికి స్పోర్ట్స్ బైక్స్ నిషేధించాలి. లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపే వారిపై జరిమానాతో పాటుగా 5 సంవత్సరముల వరకు కొత్తగా లైసెన్సులు జారీ చేయకూడదు. మైనర్లు పట్టుబడితే వారిపైనే కాకుండా ఆ బండి యాజమానుల పైనా జరిమానాతో పాటుగా వారి లైసెన్సులు కూడా రద్దు చేయాలి. లైసెన్స్ విధానం కఠిన తరం చేయాలి. ఇవి కేవలం అధికారులు, ప్రభుత్వాలు చేయలేవు. ప్రజలు కూడా సహకరించాలి.

**- జనక మోహన రావు దుంగ**

**భగవాన్ శ్రీరమణుల జయంతి**

# సిద్ధి పొందిన తాపసి రమణ మహర్షి

ఆది 1879వ సంవత్సరం డిసెంబర్ 29వ తేదీ. దక్షిణ భారతావని లోని తమిళనాట తిరుచ్చుళీ క్షేత్రం. శివుని పంచమూర్తులలో నటరాజ ఆనందమూర్తి ఆవిర్భావాన్ని పురస్కరించుకుని, జరుపుకున్న ఆరుద్ర దర్శనం' అనే ఉత్సవ సందర్భం. శ్రీభూమి నాథేశ్వర ఆలయ సంబంధ ఆలంకృత ఉత్సవ మూర్తులను రథంపై వీధుల గుండా ఊరేగించిన ఉత్సవ సమయం. కొనసాగుతున్న ఉత్సవ క్రమంలో అర్థరాత్రి దాటాక డిసెంబర్ 30నాటి తొలి గంటలో కోవెలను ఆనుకుని ఉన్న ఇంటిలో ఒక మగ శిశువు జన్మించాడు. సుందరం అయ్యర్, ఆళగమ్మ దంపతులకు కలిగిన ఆ బాలునికి .. "వేంకటేశ్వరన్" అని పేరు పెట్టారు. ఆ బాలుడే తర్వాతి కాలాన "భగవాన్ రమణ మహర్షి" అని ఖ్యాతి గడించాడు. బాలుని బాల్యం సాధారణంగా సాగింది. తండ్రి మందలింపు తో ఒకమారు పక్క గుడిలో జగన్మాత విగ్రహం వెనుక దాగి ఉన్నాడు. తెలియని వయసులో ప్రాపంచిక సంకటాల నుండి ఉపశమన లక్ష్యంతో దైవసన్నిధిని ఆశ్రయించడం భవిష్యత్ జీవితానికి సంకేతం. అద్భుత జ్ఞాపక శక్తి కారణంగా పాఠశాలలో విన్నవన్ని వెంటనే అప్పచెప్పేవాడు. యువకునిగా పెరియ పురాణం (శివభక్త విలాసం) గ్రంథాన్ని పఠించారు. శివునికి ధన ప్రాణమానాలను సమర్పించిన 63 నాయనార్ల గాథల పట్ల దివ్యావేశానికి లోనై, త్యాగభరితమై సాయుజ్యానికి

దారితీసే గాథలకు పరవశుడై, సాధుమార్గ అన్వేశి అయినారు.

నాటినుండి ఆయనలో దివ్య ప్రేరణ కలిగింది. రామస్వామి అనే వ్యక్తిని ఎక్కడనుండి వస్తున్నారని ప్రశ్నించి ," ఆరుణాచలం" , నుండి అని సమాధానం పొందగా, ఆయన ఏదో తెలియని అనుభూతికి లోనైనారు. నాటి నుండి ప్రాపంచిక విషయాల పట్ల విముఖులు కావడం ప్రారంభమైంది. 1896 ఆగస్టు 29న చదువుల పట్ల నిరాసక్తత కలిగి, ఇల్లు వదిలి స్కూల్ ఫీజు కు 5రూపాయలు అన్న వద్ద తీసుకుని, ఉదాత్తమైన ఆశయ సాధనకోసం వెళుతున్నానని 3 రూపాయలు మాత్రమే వెంట ఉంచుకుని, లేఖ వదిలి వెళ్ళి, దైవ మార్గ నిర్దేశత్వంతో, కష్ట నష్టాలకులకు ఓర్చి, సుదీర్ఘ ప్రయాణానంతరం సెప్టెంబర్ 1న ఆరుణోదయ వేళలో . . . ఆరుణాచలంలో మంగళ ప్రద మంగళవారం మంచి ఘడియలో పాదం మోపి, ప్రాకార

ద్వారాలు, గర్భాలయం సహా బార్ల తెరిచి ఉన్న శ్రీఆరుణాచలేశ్వర ఆలయ ప్రవేశం చేశారు. మహాలింగాలింగనం ద్వారా ఆత్మ సమర్పణం చేసుకున్నారు. నాటి అరుణాచల ఆగమనం నుండి నేటి రమణాశ్రమంగా రూపు దిద్దుకున్న గిరి దక్షిణ పాదంలో స్థిరపడి, 1950 , ఎప్రిల్ 14 మహా నిర్యాణం వరకు 54 ఏళ్ళు, బ్రాహ్మణ స్వామిగా చిరపరిచితులై, తమకు ప్రియమైన అరుణగిరి పొలిమేర దాటనే లేదు. స్వామి ఉనికిని గురించి తెలుసుకున్న తల్లి అళగమ్మ, ఇంటికి వెళదామని అర్థించ గా,.. "కర్త వారివారి ప్రారబ్ధానుసారం జీవులనా డించును. జరుగనిది ఎంత ప్రయత్నించినను జరుగదు. జరుగునది ఎవరెంత యడ్డు కున్నను జరుగనే జరుగును. ఇది సత్యము. కనుక మౌనముగ ఉండుటయే ఉత్తమము"... అని కాగితంపై రాయగా , ఆమె ఖిన్నవదనయై వెనుతిరుగారు. రమణులు గిరిపై విరూపాక్ష గుహలోనే 17 ఏళ్ళ వాసాన్ని గడిపారు. 1916లో

రమణులు విరూపాక్ష నుండి స్కందాశ్రమానికి మారారు. తల్లి అక్కడున్న అందరికీ వండి పెట్టగా , ఆమెకు అనుక్షణం వైరాగ్యాన్ని బోధించారు. 1920లో తల్లి ఆరోగ్యం క్షీణించగా , ఆమను కంటికి రెప్పలా కాపాడుతూ, 22లో రమణుల హస్త మస్తక సంయోగ దీక్ష ద్వారా అళగమ్మకు దేహ విముక్తి కలిగించారు . ఆమెకు స్పృహ ఉన్నంత వరకు వేదాంత బోధ చేస్తూ, చివరగా తమ కుడి చేతిని ఆమె హృదయం పైన, ఎడమ చేతిని శిరస్సుపైన ఉంచి, తదేక దృష్టితో వీక్షిస్తూ, మోక్షాన్ని ప్రసాదించారు . ఆమె పార్థివ శరీరాన్ని దహనం చేయకుండా, గిరి దక్షిణ పాదంలో సమాధి చేశారు . ఆ సమాధి చుట్టూ నిర్మాణాల సమాహారమే నేటి శ్రీరమణాశ్రమం. 1949లో మహర్షుల ఎడమ మోచేతిపై సార్కమా ( క్యాన్సర్) రాగా 1950, ఏప్రిల్ 14 న స్వామి అంతిమ ఘడియలు సమీపించాయని గ్రహించిన భకులు "ఆరుణాచల శివ" అంటూ రమణ మహర్షి విరచితాలను నినదించగా, రా త్రి 8 .47 గంటల సమయాన దక్షిణాకాశంలో ఒకపెద్ద కాంతి గోళం మెరసి, ఈశాన్యం వైపు పయనించి, ఆరుణాచల శిఖరా న అంతర్హితమైంది. రమణుల ఆధ్యాత్మిక శక్తి వికాసం ఆయన దేహయా త్ర అనంతరం నానాటికీ మహోజ్జ్వలంగా బాసిస్తునే ఉన్నది .



# అప్పులు చేయడంలో చంద్రబాబు దిట్ట

**● మాజీ మంత్రి బుగ్గన**




**తిరుమల, డిసెంబర్ 29(నినాదం న్యూస్):** అప్పులు చేసి రాష్ట్రాన్ని తిప్పలు పాలు చేయడంలో ఏపీ సీఎం చంద్రబాబు ఎప్పుడూ ముందంజలో ఉంటారని వైసీపీ నాయకుడు, మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల కాలంలో లక్షా 20 వేల కోట్లు అప్పుచేశారని విమర్శించారు. ఆదివారం హైదరాబాద్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అమరావతి రాజధాని పేరిట రూ. 31వేల కోట్లు అప్పటు చేశారని, అప్పుల వల్ల రాష్ట్రం ఏమవుతుందో ఆందోళనకరంగా ఉందని అన్నారు. చేసిన అప్పులు ఎవరు కడతారని ప్రశ్నించారు. వైసీపీ హయాంలో కేవలంలో 13 శాతం మాత్రమే అప్పులు చేయగా కూటమి ఆరు నెలల కాలంలో 22.6 శాతం అప్పులు చేసిందని మండిపడ్డారు. ఇచ్చిన హామీలు ఎక్కడా అమలు కావడం లేదని బుగ్గన ఆరోపించారు. చేనేత రుణాలు మాఫీ,పుట్టిన ప్రతీ బిడ్డకు మహాలక్ష్మి పథకం కింద డబ్బుల హామీ ఎంతవరకు వచ్చిందని పేర్కొన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా విజన్ డాక్యుమెంట్ పేరిట ప్రజలను మరోసారి మోసం చేస్తున్నారని దుయ్యబట్టారు. రాష్ట్రంలో విచ్చలవిడిగా బెల్టుషాపులు పెట్టారని ఆరోపించారు. ఇంటికో ఉద్యోగం అటకెక్కిందని వాపోయారు. మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం ఊసు ఎత్తడం లేదని విమర్శించారు. దీపం పథకానికి రూ. 3,955 కోట్లు అవసరముండగా బడ్జెట్‌లో రూ. 895 కోట్లు మాత్రమే కేటాయించారని అన్నారు. ప్రభుత్వ పథకాలు అమలు కాకుంటే నిలదీస్తానని కూటమిలో ఉన్న నేత గతంలో వివరించారని, అదే నేత ఇప్పుడు మౌనంగా ఎందుకు ఉన్నారో తెలుపాలని డిమాండ్ చేశారు. వైసీపీ 12 లక్షల కోట్లు అప్పు చేసిందని తప్పుడు ప్రచారం చేసి కూటమి అధికారంలోకి వచ్చిందని పేర్కొన్నారు. చంద్రబాబు ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో మాత్రం 7లక్షల22 వేల కోట్లు మాత్రమే గత ప్రభుత్వం అప్పులు చేసిందని లెక్కలు చూపించారని తెలిపారు. ఇందులో కూడా గత టీడీపీ చేసిన అప్పులే సగం వరకు ఉన్నాయని ఆరోపించారు.


## ఏపీలో పెరిగిన సైబర్ నేరాలు..

**● రూ.1,229 కోట్లు మాయం : డీజీపీ**



**అమరావతి, డిసెంబర్ 29(నినాదం న్యూస్):** ఆంధ్రప్రదేశ్‌లో సైబర్ నేరాలు గణనీయంగా పెరిగాయి. ఒక ఏడాదిలోనే రూ. 1,229 కోట్ల సొత్తును సైబర్ నేరగాళ్లు కొల్లగొట్టారు. ముఖ్యంగా ఫోన్‌కాల్స్ ద్వారా పోలీసులకు 7,23,378 ఫిర్యాదులు అందడం రికార్డు. 2024లో రాష్ట్రంలో జరిగిన నేరాలను డీజీపీ ద్వారకా తిరుమలరావు వెల్లడించారు. సగటున రోజుకు రూ. 3.36 కోట్లను సైబర్ నేరగాళ్లు డబ్బును దోచుకున్నారని వివరించారు. 2023లో ఫోన్‌కాల్స్ ద్వారా 4.74,391 కాల్స్ రాగా 682 కేసుల్లో రూ. 173 కోట్లను బాధితులు నష్టపోయారు. 2024లో 52.4 శాతం ఫిర్యాదులు పెరుగగా బాధితుల నుంచి 610 శాతం సొత్తును కోల్పోయ్యారని డీజీపీ తెలిపారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గంజాయి, మాదకద్రవ్యాలను అరికట్టడానికి పెద్ద ఎత్తున చర్యలు చేపట్టినా కాని గతంలో కంటే ఎక్కువగా కేసులు నమోదు అయ్యాయని తెలిపారు. మొత్తంగా అన్ని రకాల నేరాలపై గతేడాది 97,760 కేసులు నమోదు కాగా ఈ సంవత్సరం 92,094కు పరిమితమైందన్నారు. ఈ ఏడాది హత్యలు, హత్యాయత్నం కేసులు తగ్గగా, లాభం కోసం హత్యలు, దోపిడీలు, పగలు, రాత్రి వేళల్లో ఇళ్లలో దొంగతనాలు ఎక్కువయ్యాయని తెలిపారు. మహిళల హత్యలు పెరుగగా అత్యాచారాలు, వరకట్న చావులు, మహిళల ఆత్మగౌరవానికి భంగం కలిగించే ఘటనలు గణనీయంగా తగ్గాయని వివరించారు. ఏపీలో గత ఏడాది 18,597 రోడ్డు ప్రమాదాల్లో 8,136 మంది చనిపోగా 20,977 మంది గాయపడ్డారని తెలిపారు. 2024లో 17,688 రోడ్డు ప్రమాదాల్లో 7,863 మంది చనిపోగా 19,711 మంది క్షతగాత్రులయ్యారని అన్నారు.

## గిన్నిస్‌బుక్ వరల్డ్ రికార్డు కోసం రాంచరణ్ భారీ కటౌట్



**అమరావతి, డిసెంబర్ 29(నినాదం న్యూస్):** గ్లోబల్‌స్టార్ రాంచరణ్ నటించిన గేమ్ ఛేంజర్ సినిమా విజయవంతం కావాలని కోరుతూ ఆయన అభిమానులు భారీ కటౌట్‌ను ఏర్పాటు చేశారు. ఇంతకు ముందు దేశంలో ఎక్కడా లేని విధంగా తొలిసారి విజయవాడ వజ్ర గ్రౌండ్‌లో 256 అడుగుల ఎత్తు వరకు రాంచరణ్ కటౌట్‌ను నెలకొల్పారు. రాంచరణ్ పేరిట గిన్నిస్‌బుక్ వరల్డ్ రికార్డు ఉండాలనే లక్ష్యంతో ఈ భారీ కటౌట్‌ను రాంచరణ్ యువశక్తి ఆధ్వర్యంలో నెలకొల్పామని అభిమానులు తెలిపారు. సుమారు వారం, పదిరోజుల పాటు నుంచి చెన్నై వారి సహకారంతో నిర్మాణ పనులు చేపట్టామని వెల్లడించారు. కాగా వజ్ర గ్రౌండ్‌లో ఆదివారం సాయంత్రం జరుగనున్న గేమ్‌ఛేంజర్ వేడుకల్లో కటౌట్‌ను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. రాంచరణ్‌కు బహుమానంగా ఇవ్వాలని భావించి కటౌట్‌ను నిర్మించామని తెలిపారు. సాయంత్రం జరిగే వేడుకలకు దర్శక, నిర్మాతలతో పాటు చిత్ర బృందం సభ్యులు పాల్గొంటారని వివరించారు. ప్రముఖ దర్శకుడు శంకర్ దర్శకత్వంలో శ్రీవెంకటేశ్వరా క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్‌రాజు నిర్మించిన గేమ్ ఛేంజర్ సినిమాకు ఎస్.ఎస్. థమన్ సంగీతం అందించాడు. రామ్ చరణ్, కియారా అద్వాణి, ఎస్.జె.సూర్య, సునీల్ ప్రధాన పాత్రల్లో నటించారు. ఈ సినిమా తెలుగు, తమిళ, హిందీ భాషల్లో 2025 జనవరి 10న విడుదల కానుంది.

## మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు
# పార్కింగ్ ప్రదేశాలు.. ఏర్పాట్ల తనిఖీ



**శ్రీశైలం, డిసెంబర్ 29(నినాదం న్యూస్):** ఫిబ్రవరి 19 నుంచి మార్చి ఒకటో తేదీ వరకూ శ్రీశైలంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు జరుగనున్నాయి. ఈ ఉత్సవాల నిర్వహణకు దేవస్థానం విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. శ్రీశైల బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను దేవస్థానం ఈఓ ఎం శ్రీనివాసరావు పలు పార్కింగ్ ప్రదేశాలు, ఆరు బయలు ప్రదేశాలను పరిశీలించారు. ఆయన వెంట సంబంధిత ఇంజినీరింగ్ విభాగం అధికారులు ఉన్నారు. గంగాధర మండపం నుంచి దక్షిణం, ఉత్తర వైపు ప్రధాన రహదారులు, టూరిస్ట్ బస్టాండ్, యజ్ఞ వాటిక , జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీప ప్రదేశాలు, సాంస్కృతిక కళా ప్రదర్శన వేదిక (యాంపీ థియేటర్), ఏనుగుల చెరువు కట్ట తదితర ప్రాంతాలను ఈఓ శ్రీనివాసరావు పరిశీలించారు. గంగాధర మండపం నుంచి నంది గుడి వరకూ ప్రధాన రహదారికి ఇరువైపులా భక్తులు సేద తీరడానికి తాత్కాలిక షెడ్లు ఏర్పాట్లు చేయాలని చెప్పారు. ఈ షెడ్లలో గ్రీన్ మ్యాట్లు కూడా ఏర్పాటు చేయాలని అన్నారు.

**విశాలమైన షెడ్.. క్యూలైన్లు నిర్మించాలి**

గంగాధర మండపం నుంచి సర్వ దర్శనం క్యూలైన్ ప్రారంభ ప్రవేశ ద్వారం వరకూ ప్రధాన రహదారికి కుడివైపు దర్శనం కోసం భక్తులు వేచి ఉండటానికి విశాలమైన షెడ్, క్యూలైన్లు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఈఓ శ్రీనివాసరావు ఆదేశించారు. ప్రధాన రహదారికి ఎడమ వైపు సామాన్లు భద్రపరుచుకునే గది, పాదరక్షలు భద్రపరుచుకునే గదులను ఏర్పాటు చేయాలన్నారు. వీటిని వీలైనంత విశాలంగా ఏర్పాటు చేయాలని చెప్పారు. క్యూ కాంప్లెక్సుకు కుడి వైపున శాశ్వత ప్రాతిపదికన షెడ్ నిర్మించాలని శ్రీనివాసరావు చెప్పారు. ఈ షెడ్‌లో శీఘ్ర దర్శనం క్యూలైన్లు ఏర్పాటు చేసే వీలు కలుగుతుందన్నారు. వివిధ పార్కింగ్ ప్రదేశాల్లో ఇప్పటికే జంగిల్ క్లియరెన్స్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. జంగిల్ క్లియరెన్స్ (పిచ్చి మొక్కల తొలగింపు) తర్వాత వెంటనే గ్రావెల్ వేయించి, ఆయా ప్రదేశాలను చదును చేసి లెవెలింగ్ పనులు ప్రారంభించాలన్నారు. ముఖ్యంగా పార్కింగ్ ప్రదేశాల్లో అక్కడక్కడ గల బండలు వెంటనే తొలగించి తగిన విధంగా చదును చేయాలన్నారు. పార్కింగ్ ప్రదేశాలు, వాటి పరిసరాలన్నీ శుభ్రంగా ఉండేందుకు అవసరమైన చర్యలన్నీ చేపట్టాలని పారిశుధ్య విభాగాన్ని ఆదేశించారు. అన్ని ప్రదేశాల్లోనూ ఎక్కువ సంఖ్యలో చెత్త కుండీలు ఏర్పాటు చేయాలన్నారు.

**తాగునీటి వసతి.. విద్యుద్ధీకరణ పనులు చేపట్టాలని ఆదేశం**

అన్ని పార్కింగ్ ప్రదేశాల్లోనూ మంచినీటి సదుపాయం, తాత్కాలిక విద్యుద్ధీకరణ పనులు చేపట్టాలని నీటి సరఫరా, ఎలక్ట్రికల్ విభాగాల అధికారులను ఈఓ శ్రీనివాసరావు ఆదేశించారు. వీలైనంత మేరకు అన్ని ప్రదేశాల్లోనూ తాత్కాలిక శౌచాలయాలను ఏర్పాటు చేయాలని చెప్పారు. అలాగే పార్కింగ్ ప్రదేశాల్లో వీలైనన్ని చోట్ల ప్రథమ చికిత్సా కేంద్రాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. ముఖ్యంగా సమాచార కేంద్రాలు కూడా ఏర్పాటు చేసి, వాటిల్లో సమాచార కరప్రతాలు అందుబాటులో ఉంచాలని అన్నారు. ఆయా పార్కింగ్ ప్రదేశాలకు చేరుకోవాల్సిన దారులు, పార్కింగ్ స్థలాలు స్పష్టంగా తెలిపే విధంగా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని శ్రీశైల ప్రభ, ఇంజినీరింగ్ విభాగాన్ని ఆదేశించారు. పాత ఫిల్టర్ బెడ్‌లో సంచార వాటర్ ట్యాంకుల వాటర్ ఫిల్లింగ్ పాయింట్ ను ఈఓ శ్రీనివాసరావు పరిశీలించారు. ఈ ప్రాంతంలో పిచ్చి మొక్కలు తొలగించి పరిసరాలు పరిశుభ్రం చేయాలన్నారు. పాత ఫిల్టర్ బెడ్ వరకూ ఒకే రహదారి ఉందని, దీనివల్ల వాటర్ ట్యాంకుల రాకపోకలకు ఇబ్బందిగా ఉంటుందన్నారు. కనుక అదనంగా వాటర్ ఫిల్లింగ్ పాయింట్ వరకూ మరో రహదారి ఏర్పాటు చేయాలని చెప్పారు. వాటర్ ట్యాంకర్లు ఫిల్లింగ్ పాయింట్ వరకూ వెళ్లేందుకు ఒకదారి, బయటకు వచ్చేందుకు మరో దారిని వినియోగించాలన్నారు.

**పాత వాటర్ ఫిల్టర్ బెడ్ పరిసరాల్లో ఉసిరివనం**

పాత వాటర్ ఫిల్టర్ బెడ్ ప్రాంగణంలో ఉసిరివనం ఏర్పాటు చేయాలని ఈఓ శ్రీనివాసరావు ఆదేశించారు. ఈ ప్రతిపాదిత వనంలో ఇతర దేవతా వృక్షాలు, ఫల వృక్షాలు, పూల మొక్కలు నాటాలని ఉద్యానవన విభాగాన్ని ఆదేశించారు. ఈ ప్రాంగణాన్ని కార్తీక వన భోజనాలకు అనువుగా తీర్చి దిద్దాలని చెప్పారు. దీనివల్ల ఈ ప్రదేశంలో భక్తులు కార్తీక మాసంలో వన భోజనాలు చేసేందుకు వీలు కలుగుతుందన్నారు. ఇక మాడ వీధిలోని కళా ప్రాంగణం వెనుక కూడా పార్కింగ్ ప్రదేశం ఏర్పాటు చేయాలని ఈఓ శ్రీనివాసరావు తెలిపారు. ఈ ప్రదేశంలో ప్రముఖులు, అధికారుల వాహనాలు నిలిపేందుకు ఏర్పాట్లు చేయాలని చెప్పారు. ఏనుగుల చెరువు కట్ట సుందరీకరణకు తగిన ప్రణాళికలు రూపొందించడంతోపాటు వెంటనే పనులు చేపట్టాలన్నారు. ఈ సుందరీకరణతో ఆలయ వెనుక భాగమంతా కూడా ఆహ్లాదకరంగా ఉంటుందన్నారు. ఈ సంవత్సరం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో హేమారెడ్డి మల్లమ్మ మందిరం సమీపంలోని యాంపీ థియేటర్ లో కూడా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓ శ్రీనివాసరావు వెంట ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు పీఎం మురళీ బాలకృష్ణ, ఎం నరసింహారెడ్డి, పారిశుద్ధ్య విభాగపు సహాయ కార్య నిర్వహణాధికారి బీ మల్లికార్జున రెడ్డి, సివిల్ అండ్ ఎలక్ట్రికల్ విభాగం ఇన్ చార్జీ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు పీ చంద్రశేఖర శాస్త్రి, పీవీ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు భాష పరిరక్షణ కోసం కృషి

**● మంత్రి సత్యకుమార్**



**విజయవాడ, డిసెంబర్ 29(నినాదం న్యూస్):** అధికారుల కోసం కూడా తెలుగు భాషపై సదస్సు నిర్వహించాలని మంత్రి సత్యకుమార్ తెలిపారు. ప్రభుత్వ శాఖల్లో ఆదేశాలు తెలుగులో వచ్చేలా చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. తెలుగు భాష ఔన్నత్యం గురించి అందరూ తెలుసుకోవాలని మంత్రి సత్యకుమార్ తెలిపారు. విజయవాడలో జరుగుతున్న 6వ ప్రపంచ తెలుగు మహా సభల్లో మంత్రి సత్యకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ... గొప్ప వారి ముందు కూర్చున్నప్పుడు తనలో ఆత్మనూన్యతాభావన వస్తుందని.. వారి ద్వారా తాను ఎన్నో విషయాలు తెలుసుకుని.. ఆచరిస్తానని చెప్పారు. ఆంగ్లం మాట్లాడితే తాము చాలా గొప్ప అనే భావన చాలా మందిలో ఉందని.. కానీ దేశ భాషలందు తెలుగు లెస్స అన్న రాజులెందరో ఉన్నారని గుర్తుచేశారు. నన్నయ్య, తిక్కన్న, ఎర్రన్న పేర్లను ప్రస్తావించకుండా తెలుగు భాష గురించి మాట్లాడలేమని అన్నారు. ఆ తర్వాత అనేక మంది మహానుభావులు తెలుగు భాష పరిరక్షణకు పాటుపడ్డారని ఉద్ఘాటించారు. రాజకీయంగా నేతల మధ్య సైద్ధాంతిక విబేధాలు ఉన్నా.. భాష కోసం అందరూ కలిసి నడవాలని సూచించారు. తెలుగు భాష కోసం చేపట్టిన యజ్ఞంలో తాను కూడా భాగస్వామిగా నడుస్తానని మంత్రి సత్యకుమార్ పేర్కొన్నారు.

# మాతృభాషకు పిల్లలను దూరం చేయొద్దు

**● జేడీ లక్ష్మీనారాయణ**



**విజయవాడ, డిసెంబర్ 29(నినాదం న్యూస్):** తెలుగు భాష రాగానుయుక్త భాష, హృదయంలో నుంచి వచ్చే భాష అని జై భారత్ నేషనల్ పార్టీ అధ్యక్షుడు జేడీ లక్ష్మీనారాయణ తెలిపారు. విజయవాడలో జరుగుతున్న 6వ ప్రపంచ తెలుగు మహాసభల్లో జేడీ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జేడీ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ... తెలుగు భాష గొప్పదనం గురించి అందరికీ తెలిస్తేనే.. పని చేస్తామని అన్నారు. రాజకీయ నాయకుల పాత్ర ఇందులో చాలా ముఖ్యమైనదని చెప్పారు. మాతృభాష విషయం గురించి రాజకీయ పక్షాల్లో అవగాహన వస్తేనే మార్పు వస్తుందని తెలిపారు. భాష గొప్పతనం ప్రాచీనతను బట్టి ఉండదు.. కళలు, సమాజంపై ప్రభావాన్ని బట్టి భాష గొప్పతనం ఉంటుందన్నారు. ఉర్దూ భాష ప్రేమ, విషాదాలను పంచడంలో ఒక ప్రత్యేకతను సంతరించుకుందని చెప్పారు. మన ప్రయత్నం చేయకుండా సాధారణంగా మాట్లాడే భాష మాతృభాష అని తెలిపారు. మన భాషను ఎందుకు పరిరక్షించుకోవాలో ముందు ప్రజలకు తెలియచెప్పాలన్నారు. తెలుగు భాషలో ఉన్న మాధుర్యాన్ని అర్థం చేసుకోవాలని చెప్పారు. అమ్మలో ఉన్న కమ్మదనం మరే భాషలో ఉండదన్నారు. మాతృభాషకు మన పిల్లలను దూరం చేయొద్దన్నారు. పసితనంలో మన భాషను తీసివేస్తే భ్రూణ హత్యతో సమానంగా భావించాలని చెప్పారు. వేరే భాషను బలవంతంగా ప్రవేశ పెట్టే విధానానికి తల్లిదండ్రులు స్వస్తి పలకాలని అన్నారు. ఇంగ్లీష్ మీడియం వద్దంటే.. ఇంగ్లీష్ భాషను వ్యతిరేకించినట్లు కాదన్నారు.ఐదోతరగతి లేదా ఎనిమిదో తరగతి వరకు మాతృభాషలో విద్యాబోధన జరగాలని చెప్పారు. భాష పట్ల సహజత్వం ఉండాలే తప్ప.. కృత్రిమ భాష కరెక్టు కాదని అన్నారు. దీని వల్ల వారి వ్యక్తిత్వానికి ఇబ్బంది కలగడమేగాకుండా, బట్టీ బట్టీ మాట్లాడే పరిస్థితి వస్తుందన్నారు.


**UNITY Small Finance Bank — యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**
రిజిస్టర్డ్ ఆఫీస్ : బసంత్ లోక్, వసంత్ విహార్, న్యూ ఢిల్లీ-110057.
కార్పొరేట్ కార్యాలయము : సెంట్రమ్ హౌస్, విద్యానగరి మార్గ్, కలీనా, శాంతక్రజ్ (ఈ), ముంబయి - 400098

**డిమాండ్ నోటిసు సెక్షన్ 13(2) క్రింద**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ("చట్టము") మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("రూల్స్")లోని నిబంధనల క్రింద నోటీసు.
సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద జారీ చేసిన డిమాండ్ నోటీసు(ల)లోని రూల్ 3తో చదువబడు విధంగా చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ ("బ్యాంక్") యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా సంబంధిత నోటీసు(ల)లో తెలిపిన మొత్తాన్ని తిరిగి చెల్లించవల్సిందిగా క్రింద తెలిపిన రుణగ్రహీత(లు)ను కోరడమైనది. కొన్ని నోటీసులు పోస్టల్ రిమార్క్స్ ప్రకారం అందజేయబడనందున, సదరు నోటీసు(ల)ను రుణగ్రహీత(లు)లకు ప్రత్యామ్నాయ సేవలు అనగా దినపత్రికలలో ప్రచురించడం ద్వారా జారీ చేయడమైనది.

| క్ర.సం. | రుణ ఖాతా వివరములు | సెక్యూర్డ్ ఆస్తులు |
|---|---|---|
| 1. | రుణగ్రహీత(లు) పేరు:<br>1) బక్క నాగమణి (రుణగ్రహీత & తనఖాదారు)<br>2) బక్క సిద్ధ రెడ్డి (సహ-రుణగ్రహీత)<br>మంజూరు తేదీ: 16/08/2023<br>రుణ ఖాతా నం:- USFBVJWLOAN000005011647<br>రుణ మొత్తం: రూ. 20.63,342/-<br>ఎన్‌పిఎ తేదీ: 03/12/2024<br>డిమాండ్ నోటీసు తేదీ: 09/12/2024 (12/12/2024న పంపబడింది)<br>డిమాండ్ నోటీసు మొత్తం: రూ. 21,13,834.94/- (05.12.2024 ప్రకారం) (రూపాయలు ఇరవై ఒక్క లక్షా పదమూడు వేల ఎనిమిది వందల ముప్పై నాలుగు మరియు పైసలు తొంభై నాలుగు మాత్రమే) మరియు వడ్డీ & ఇతర ఛార్జీలు. | డోర్ నెం. 2-181, అస్సెస్‌మెంట్ నెం.200 గల ఆర్‌సిసి భవనముతో సైటు, 193.6 చ.గ.ల విస్తీర్ణపు డోర్ నెం.141/1, కర్లపాలెం గ్రామం, కోతనందయపాలెం, గ్రామ పంచాయతి ఏరియా, కర్లపాలెం మండలం, బాపట్ల రిజిస్ట్రేషన్ జిల్లా, బాపట్ల జిల్లా వద్ద స్థిరాస్తి యొక్క యావదాస్తి.<br>సరిహద్దులు: (తనఖా డాక్యుమెంట్ ప్రకారం) :<br>తూర్పు: శ్రవణం శ్రీనివాస రెడ్డి ఆస్తి, పడమర: పంచాయతి రోడ్డు, ఉత్తరం: యెత్ర శ్రీనివాస రెడ్డికి చెందిన సైట్, దక్షిణం: యెత్ర సుధాకర్ రెడ్డికి చెందిన ఇంటి సైట్.<br>ఆర్‌సిసి భవనంతో 193.6 చ.గ.లు లేదా 161.86 చ.మీ.ల విస్తీర్ణం పై సరిహద్దులలో కలదు. |
| 2. | రుణగ్రహీత(లు) పేరు:<br>1) మురారి ఫుడ్ కోర్ట్ (రుణగ్రహీత)<br>2) వి శివ మాధవి లత (సహ రుణగ్రహీత & తనఖాదారు)<br>3) వదలమూడి శ్రీనివాస్ రావు (సహ-రుణగ్రహీత)<br>మంజూరు తేదీ: 03/12/2024<br>రుణ ఖాతా నం:- USFBVJWLOAN000005016592<br>రుణ మొత్తం: రూ. 15,74,847/-<br>ఎన్‌పిఎ తేదీ: 03/04/2024<br>డిమాండ్ నోటీసు తేదీ: 09/12/2024 (12/12/2024న పంపబడింది)<br>డిమాండ్ నోటీసు మొత్తం: 16,67,451.52/- (రూపాయిలు పదహారు లక్షల అరవై ఏడు వేల నాలుగు వందల యాభై ఒకటి మరియు యాభై రెండు పైసలు మాత్రమే) 05.12.2024 నాటికి మరియు వడ్డీ & ఇతర ఛార్జీలు. | డోర్ నెం. 14-358, అస్సెస్‌మెంట్ నెం.21 గల ఆర్‌సిసి భవనముతో సైటు, ఎక. 0.05 సెట్లు లేదా 242 చ.గ.ల విస్తీర్ణపు డోర్ నెం.401/7, గణపవరం గ్రామం, పెదగొల్లపాలెం గ్రామ పంచాయతి ఏరియా, కర్లపాలెం మండలం, బాపట్ల రిజిస్ట్రేషన్ జిల్లా, బాపట్ల జిల్లా వద్ద స్థిరాస్తి యొక్క యావదాస్తి.<br>సరిహద్దులు: (తనఖా డాక్యుమెంట్ ప్రకారం) :<br>తూర్పు: పాసేజ్, పడమర: నక్కల ప్రసాద్ ఆస్తి, ఉత్తరం: చీమట రెడ్డమ్మ ఆస్తి దక్షిణం: చీమట శశిరేఖమ్మ ఆస్తి. |
| 3. | రుణగ్రహీత(లు) పేరు:<br>1) శ్రీనివాసరావు డైరీ ఫామ్ (రుణగ్రహీత)<br>2) శ్రీనివాస్ రావు కొజ్జా (సహ రుణగ్రహీత & తనఖాదారు) తనఖాదారు)<br>3) కొజ్జా వెంకట త్రివేణి (సహ-రుణగ్రహీత)<br>మంజూరు తేదీ: 27.06.2023<br>రుణ ఖాతా నం:- USFBVJWLOAN000005010536<br>రుణ మొత్తం: రూ. 13,15,206/-<br>ఎన్‌పిఎ తేదీ: 03/12/2024<br>డిమాండ్ నోటీసు తేదీ: 09/12/2024 (12/12/2024న పంపబడింది)<br>డిమాండ్ నోటీసు మొత్తం: రూ. 13,46,431.17/- (రూపాయిలు పదమూడు లక్షల నలభై ఆరువేల నాలుగు వందల ముప్పై ఒకటి మరియు పైసలు పదిహేడు మాత్రమే) 05.12.2024 నాటికి మరియు వడ్డీ & ఇతర ఛార్జీలు. | డోర్ నెం. 5-89 గల ఆర్‌సిసి సైట్‌తో 156.66 చ.గ.లు, 600 చ.అ.ల విస్తీర్ణం, ఎస్సెస్‌మెంట్ నెం.889, డోర్ నెం.102-3, పెదపాలెం గ్రామం, పెదపాలెం గ్రామ పంచాయతి, అచ్చంపేట మండలం, క్రోసూరు సబ్ జిల్లా, నర్సరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, పల్నాడు వద్ద స్థిరాస్తి యొక్క యావదాస్తి.<br>సరిహద్దులు: (తనఖా డాక్యుమెంట్ ప్రకారం) :<br>తూర్పు: కుంభం వీరాంజనేయులు ఆస్తి, పడమర: పంచాయతి రోడ్, ఉత్తరం: కొజ్జా పెద్ద వెంకటేశ్వర్లుకు చెందిన ఆస్తి, దక్షిణం: కొజ్జా అచ్చయ్య ఆస్తి.<br>ఆర్‌సిసి భవనంతో 156.66 చ.గ.లు లేదా 126.89 చ.మీ.ల విస్తీర్ణం పై సరిహద్దులలో కలదు. |
| 4. | రుణగ్రహీత(లు) పేరు:<br>1) కుంచాల రామకృష్ణ రెడ్డి (రుణగ్రహీత & తనఖాదారు)<br>2) కుంచల నందీశ్వరి (సహ-రుణగ్రహీత)<br>మంజూరు తేదీ: 14-09-2023<br>రుణ ఖాతా నం:- USFBVJWLOAN000005012390<br>రుణ మొత్తం: రూ. 11,28,920,00/-<br>ఎన్‌పిఎ తేదీ: 03/12/2024<br>డిమాండ్ నోటీసు తేదీ: 09/12/2024 (12/12/2024న పంపబడింది)<br>డిమాండ్ నోటీసు మొత్తం: రూ.11,72,144.10/- (రూపాయలు పదకొండు లక్షల డెబ్బై రెండు వేల నూట నలభై నాలుగు మరియు పైసలు పది మాత్రమే) 06-12-2024 నాటికి మరియు వడ్డీ & ఇతర ఛార్జీలు. | డోర్ నెం. 4-302బి, ఎస్సెస్‌మెంట్ నెం.235 గల మొదటి అంతస్తులో 136 చ.అ.ల ఎసిసి షీటెడ్ ఇల్లు మరియు గ్రౌండ్ ఫ్లోర్‌లో 233 చ.అ.ల ఆర్‌సిసి భవనంతో 108.9 చ.గ.ల విస్తీర్ణపు సైట్, డోర్ నెం.205/3, కర్లపాలెం గ్రామం యెత్రవారిపాలెం గ్రామ పంచాయతి ఏరియా, బాపట్ల రిజిస్ట్రేషన్ జిల్లా, బాపట్ల జిల్లా వద్ద స్థిరాస్తి యొక్క యావదాస్తి.<br>సరిహద్దులు: (తనఖా డాక్యుమెంట్ ప్రకారం) :<br>తూర్పు: తుమ్మా వెంకటేశ్వరమ్మకు చెందిన ఆస్తి, దక్షిణం: హౌస్ టు తుమ్మా బ్రహ్మారెడ్డి ఇల్లు, పడమర: కర్లపాలెం నుండి గుడిపూడి వరకు రోడ్డు, ఉత్తరం: ఉమ్మడి గల్లీ.<br>ఎసిసి షీటెడ్ ఇంటితో 108.9 చ.గ.లు లేదా 91.05 చ.మీ.ల సైట్ విస్తీర్ణం పై సరిహద్దులలో కలదు. |
| 5. | రుణగ్రహీత(లు) పేరు:<br>1) మరియమ్మ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ (రుణగ్రహీత)<br>2) తోట జయపాల్ (సహ-రుణగ్రహీత & తనఖాదారు)<br>3) తోట సుజాత (సహ-రుణగ్రహీత)<br>మంజూరు తేదీ: 12-05-2023<br>రుణ ఖాతా నం:- USFBVJWLOAN000005009917<br>రుణ మొత్తం: రూ. 10,31,672.00/-<br>ఎన్‌పిఎ తేదీ: 03/12/2024<br>డిమాండ్ నోటీసు తేదీ: 10/12/2024 (16/12/2024న పంపబడింది)<br>డిమాండ్ నోటీసు మొత్తం: రూ. 10,56,175.62/- (రూపాయలు పది లక్షల యాభై ఆరు వేల నూట డెబ్బై ఐదు మరియు పైసలు అరవై రెండు మాత్రమే) 06-12-2024 నాటికి మరియు వడ్డీ & ఇతర ఛార్జీలు. | వట్లూర్ సబ్ రిజిస్ట్రీ, ఏలూరు జిల్లా, పెదపాడు మండలం, వట్లూర్ గ్రామం మరియు గ్రామ పంచాయతి, ఎస్సెస్‌మెంట్ నెం. 3113 ఇన్ ఆర్ఎస్ నెం. 443, డోర్ నెం.8-159 (స్వాధీనతా సర్టిఫికెట్ ప్రకారం), డోర్ నెం.15-64 (డాక్యుమెంట్ ప్రకారం) గల ఆర్‌సిసి దాబాతో సహా 100.0 చ.గ.లు లేదా 0.83613 చ.మీ.ల స్థిర కొలత గల ఆస్తి యావదాస్తి.<br>సరిహద్దులు: (తనఖా డాకుమెంట్ ప్రకారం) :<br>ఉత్తరం: దొరపాటి వరలక్ష్మీ ఆస్తి, దక్షిణం: కర్రె పద్మ ఆస్తి, తూర్పు: పంచాయతి బజార్, పడమర: ఉయ్యాల రంగమ్మ ఆస్తి. |

ఒక వేళ పైన తెలిపిన బకాయిలు 60 (అరవై) రోజులలోగా తిరిగి చెల్లించుటలో సదరు చట్టంలోని నిబంధనల క్రింద పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులపై ఈ క్రింది సంతకందారు చర్యలు తీసుకొనెదరు. సదరు చట్టంలోని సెక్షన్ 13(13) క్రింద సెక్యూర్డ్ ఆస్తులపై అమ్మకము, లీజు లేదా ఇతర విధములైన బదిలీలు చేయుటకు మిమ్మలను నిషేధించినారని గమనించగలరు. సదరు చట్టంలోని నిబంధన క్రింద ఉల్లంఘించినచో శిక్షార్హులు.
డిమాండ్ నోటీసు యొక్క కాపీ క్రింది సంతకందారు వద్ద లభించును మరియు రుణగ్రహీత(లు) కోరుకున్నట్లయితే వాటిని ఈ క్రింది సంతకందారు నుండి ఏదైనా పని దినములలో కార్యాలయ పని వేళలలో పొందవచ్చును.

ప్రదేశం: ఆంధ్రప్రదేశ్ — సం/- (అధీకృత అధికారి)
తేది: 30.12.2024 — యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్


## తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్న ఏపీ డీజీపీ



**తిరుమల, డిసెంబర్ 29(నినాదం న్యూస్):** ఏపీ డీజీపీ ద్వారకా తిరుమలరావు దంపతులు తిరుమలలో వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఉదయం బ్రేక్‌దర్శన్‌లో స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు, అధికారులు డీజీపీకి ఘన స్వాగతం పలికారు. దర్శనంతరం రంగనాయకుల మండపంలో అర్చకులు వేద ఆశీర్వచనం చేయగా ఆలయ అడిషనల్ ఈవో వెంకయ్యచౌదరి డీజీపీ దంపతులకు శ్రీవారి ప్రసాదాన్ని, తీర్థ ప్రసాదాలను, స్వామివారి ఫొటోను అందజేశారు. డీజీపీ వెంట ఎస్పీ సుబ్బారాయుడు, సీవీఎస్‌వో శ్రీధర్, డిప్యూటీ ఈవో లోకనాథం తదితరులు ఉన్నారు.

**తిరుమలలో పెరిగిన భక్తుల రద్దీ**

తిరుమలలో భక్తుల రద్దీ పెరిగింది. స్వామివారి దర్శనానికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో కంపార్టుమెంట్లు అన్ని నిండిపోయి ఎంపీసీ వరకు క్యూలైన్లో నిలబడ్డారు. టోకెన్లు లేని భక్తులకు 20 గంటల్లో సర్వదర్శనం అవుతుందని అధికారులు వివరించారు. నిన్న స్వామివారిని 78,414 మంది దర్శించుకోగా 26,100 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీకి రూ. 3.45 కోట్లు ఆదాయం వచ్చిందని వెల్లడించారు.

## జనవరిలో తిరుమలలో జరిగే విశేష పర్వదినాలు ఇవే



**తిరుమల, డిసెంబర్ 29(నినాదం న్యూస్):**కలియుగ ప్రత్యక్షదైవం వేంకటేశ్వరస్వామి వెలసిన తిరుమల పుణ్యక్షేత్రంలో జనవరి నెలలో జరిగే విశేష కార్యక్రమాలను టీటీడీ అధికారులు ప్రకటించారు. జనవరి 9న చిన్న శాత్తుమొర, 10న వైకుంఠ ఏకాదశి, స్వర్ణ రథోత్సవం, వైకుంఠ ద్వార దర్శనం ప్రారంభం, 11న వైకుంఠ ద్వాదశి, స్వామి పుష్కరిణి తీర్థ ముక్కోటి చక్ర స్నానం పర్వదినాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 15వ తేదీన ప్రణయ కలహోత్సవం గోదా పరిణయం, 17న తిరుమళిసై ఆళ్వార్ వర్ష తిరు నక్షత్రం, 18న శ్రీ త్యాగరాజ ఆరాధనోత్సవం, 19న పెద్ద శాత్తుమొర, వైకుంఠ ద్వార దర్శనం నిర్వహిస్తున్నట్లు వివరించారు. 20న శ్రీ కూరత్తాళ్వార్ వర్ష తిరు నక్షత్రం, 23న అధ్యాయనోత్సవాలు సమాప్తం, 24న తిరుమల నంబి చెంతకు శ్రీ మలయప్పస్వామి వేంచేపు, 25న సర్వ ఏకాదశి, 26న గణతంత్ర దినోత్సవం, 27న మాస శివరాత్రి, 29న శ్రీ పురంధర దాస ఆరాధన మహోత్సవాలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

# పోలీసులకు సైబర్ నేరగాళ్ల బెదిరింపు

- సిబిఐ అధికారులంటూ ఫేక్ కాల్
- పాకిస్తాన్ దేశం నుంచి వచ్చినట్టుగా నిర్ధారణ

**మణుగూరు, డిసెంబర్ 29( నినాదం న్యూస్) :** దేశంలో సైబర్ నేరగాళ్ల ఆకృత్యాలు రోజురోజుకి పెరిగిపోతున్నాయి. సైబర్ నేరగాళ్ల ఉచ్చులోచిక్కుకొని అనేకమంది అమాయకులు బలైపోతున్నడం పోలీసులకు సవాల్ గా మారింది. కానీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు డిఎస్పి కార్యాలయానికి సైబర్ నేరగాళ్లు వీడియో ఫోన్ చేసి బెదిరించిన సంఘటన సంచలనం సృష్టించింది. ఆదివారం మణుగూరు డిఎస్పి కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ గా పనిచేస్తున్న హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు కు సైబర్ నేరగాళ్లు వీడియో కాల్ చేసి సీబీ ఐ ఆఫీసర్ నంటూ బెదిరించారు. ఫోన్ కాల్ వివరాలు ఇలా ఉన్నాయి హాలో మై సిబిఐ ఆఫీసర్ బాత్ కరేంగే తుమ్ గంజాయి కేస్ మీ ఇన్వాల్వ్మెంట్ హాయ్, హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు వెంటనే స్పందించి. మీరు ఎక్కడి నుంచి ఫోన్ చేస్తున్నారు అడిగాడు. సైబర్ కేట్ గాడు మాట్లాడుతూ మై ఢిల్లీ ఆఫీసర్ అంటూ వీడియో ఫోన్ కాల్ ద్వారా బెదిరించాడు. వెంటనే నువ్వు ఢిల్లీ వచ్చి మాకు ఫోన్ కాల్ చేసి మాకు డబ్బులు చెల్లిస్తే నీ మీద కేసులను లేకుండా చేస్తామని చెప్పినట్లు హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.ఫోన్ కాల్ అని గ్రహించిన వెంకటేశ్వర్లు ఇది సైబర్ నేరగాళ్ల పనేనని గట్టిగా మందలిస్తూ బెదిరించడంతో సైబర్ నేరగాడు ఫోన్ కాల్ కట్ చేయడం జరిగింది. వెంటనే తిరిగి ఫోన్ కాల్ చేసిన సైబర్ నేరగాళ్లు స్పందించలేదు. ఆ తర్వాత వెంకటేశ్వర్లు వెంటనే సమాచారాన్ని తమపై అధికారులకు అందించాడు. పై అధికారుల ఆదేశాల మేరకు ఫోన్ కాల్ ఎక్కడి నుంచి వచ్చింది అనేది కంప్యూటర్ ద్వారా విచారణ చేయగా, పాకిస్తాన్ దేశం నుంచి వచ్చినట్టుగా నిర్ధారణ అయినట్లు ఆయన తెలిపారు. సైబర్ నేరగాడు ఫేసు సిస్టం జనరేటర్ ఫేస్ గా గుర్తించడం జరిగినట్లు ఆయన పేర్కొన్నారు. సైబర్ మోసాలు లిస్టు పరిశీలించగా సైబర్ మోసగాళ్ల ఫేసులో అన్నిట్లో సిస్టం జనరేట్ ఫేస్ గా కనపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. వెంటనే మణుగూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి ఈ సైబర్ నేరగాళ్లు ఫోన్ కాల్ నెంబర్‌పై కేసు నమోదు చేసి కొత్తగూడెం సైబర్ పోలీస్ స్టేషన్‌కి పంపించడం జరిగిందని అని ఆయన పేర్కొన్నారు. ఇటీవల సైబర్ మోసాలు రోజురోజుకు పెరిగిపోతూ చివరకు పోలీసులు మెడ కూడా చుట్టుకుంటున్నాయని పోలీసులే ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఇతర రాష్ట్రాలు ఇతర జిల్లాలు నుంచి ఈ సైబర్ మోసగాళ్లు ఫేక్ కాల్ చేసే వాళ్లని ఇప్పుడు మన శత్రుదేశం పాకిస్తాన్ నుంచి సైబర్ నేరగాళ్లు మన దేశంపై సైబర్ మోసాలకు పాల్పడడం ఆశ్చర్యాన్ని గురి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. భారతదేశంలోని సైబర్ మోసాలకి పాల్పడితే ఎక్కడున్నా ఏ రాష్ట్రంలో ఉన్న సైబర్ పోలీసులు అరెస్టులు చేస్తున్నట్లు గమనించిన సైబర్ నేరగాళ్లు పాకిస్తాన్ దేశాన్ని అనుసంధానం చేస్తూ భారతదేశంలో సైబర్ నేలలకు పాల్పడుతున్నట్లు నిర్ధారణ అయింది. సైబర్ నేరగాళ్లు అంతర్జాతీయ నేరగాళ్లు జాబితా లో చేరిపోయినట్లు ఈ ఫేక్ ఫోన్ కాల్ ద్వారా నిర్ధారణ అయింది. ఈ సైబర్ నేరగాళ్లు ఉచ్చులో చిక్కు కోవద్దని హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు ప్రజలకు పిలుపునిచ్చారు. సైబర్ నేరగాళ్లు అనేక నూతన పద్ధతుల ద్వారా ఫేక్ కాల్ చేస్తూ అలాగే వీడియో కాల్స్ చేస్తూ ప్రజలను మోసగించే అవకాశం ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. దీనిపట్ల ప్రజలు అప్రమత్తంతో ఉండాలని నేరగాళ్లు ఉచ్చులో చిక్కుకోవద్దని ఆయన పిలుపునిచ్చారు.



ఫోన్ చేసిన సైబర్ నేరస్తుడు

## మన్మోహన్ సింగ్ మృతితో దేశం గొప్ప మానవతా వాదిని కోల్పోయింది

- రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి



**మహేశ్వరం, డిసెంబర్ 29 (నినాదం న్యూస్):** మన్మోహన్ సింగ్ మృతితో దేశం ఒక గొప్ప మానవతా వాదిని, గొప్ప ఆర్థికవేత్తను కోల్పోయిందని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రధాని, ఆర్థిక మంత్రిగా మన్మోహన్ సింగ్ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు. భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల గోలి శ్రీనివాస్ రెడ్డి సంతాపం తెలిపి విచారం వ్యక్తం చేశారు.మన దేశం ఇతర దేశాలకు పోటీపడే విధంగా ఆర్థిక సంస్కరణలు రూపొందించి తనదైన ముద్ర వేశారని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ప్రధానిగా ఆయన పోషించిన పాత్ర తెలంగాణ ప్రజలు మర్చిపోరని గుర్తు చేశారు. మన్మోహన్ సింగ్ జీవితం నేటితరం నాయకులకు ఆదర్శనీయమన్నారు.

## మన్మోహన్ సింగ్ జీవితం భావితరాలకు స్ఫూర్తిదాయకం



**మహేశ్వరం, డిసెంబర్ 29 (నినాదం న్యూస్):** దేశ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ జీవితం భావితరాలకు స్ఫూర్తి అని మేడిగడ్డ తాండ మాజీ ప్రజాప్రతినిధులు ప్రభుత్వ ఉద్యోగులు యూవజన నేతలు అన్నారు.ఆదివారం అమనగల్లు మండలం మేడిగడ్డ తాండ గ్రామపంచాయతీ లో జరుగుతున్న క్రికెట్ ప్రాంగణంలో క్రికెట్ జట్టు యూవకుల ఆధ్వర్యంలో మాజీ ప్రధాని,ఆర్థికసం స్కరణ వేత్త మన్మోహన్ సింగ్ కు ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ప్రధాని మన్మో హన్ సింగ్ మరణం భారతదేశానికి తీరని లోటు అని,తన జీవన గమనంలో చరిత్రలో నిలిచిపోయే ఎన్నో విజయ శిఖరాలను అధిరోహించారని,వారి జీవితం భావితరాలకు ఆదర్శమన్నా రు. గ్రామీణ ఉపాధి హామీ పథకం,విద్యా హక్కు చట్టం, ఆధార్ కార్డు వంటి ఎన్నో ప్రతిష్టాత్మకమైన పథకాలకు శ్రీకారం చుట్టిన మహా యోధుడని తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామపంచాయతీ యూవకులు. ప్రభుత్వ ఉద్యోగులు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్‌ఎం పాషాకు అబ్దుల్ కలాం అవార్డ్

**ఆళ్లపల్లి, డిసెంబర్ 29 (నినాదం న్యూస్):** ప్రొఫెసర్ డాక్టర్ అమృత్ రావు ఎడ్యుకేషనల్ సొసైటీ ఇన్ అసోసియేషన్ విత్ మెంటర్క్స్, ఎమినంట్ ప్రిన్సిపల్స్, ఎడ్యులీడర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఎడ్యుజెనిసిస్:2025 ప్రిన్సిపల్స్ కాన్క్లేవ్‌లో అబ్దుల్ కలాం మెమోరియల్ మెడల్ ఆఫ్ అప్రిసియేషన్ తెలంగాణ స్టేట్ గ్రీన్ రేంజర్ కోఆర్డినేటర్, ఎంపిపిఎస్ జాకారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ మహమూద్ పాషాకు ఆదివారం అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీబిల్డింగ్ జూబిలీ హిల్స్‌లో అందజేశారు. అట్టహాసంగా జరిగిన ఈ కార్యక్రమంలో పాషా కు అవార్డు ను మెంటార్క్స్ సీఈఓ మునీష్ జిందాల్, అల్ ఇండియా ప్రిన్సిపల్స్ అండ్ ఏడ్యుకేటర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు డాక్టర్ జోష్నరావు చేతుల మీదుగా అందుకోవడం విశేషం అని తెలిపారు. ఈ అవార్డు ప్రకృతి పట్ల తనకు మరింత బాధ్యత పెంచిందని పాషా తెలిపారు.అవార్డు నిర్వాహకులకు పాషా ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.




## ఖమ్మం జిల్లా యాదవులకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలి

**ఖమ్మం, డిసెంబర్29( నినాదం న్యూస్):** ఖమ్మం జిల్లా యాదవులకు రాష్ట్రస్థాయిలో, జిల్లా స్థాయిలో నామినేటెడ్ పదవులు కల్పించాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రాధాన్యత కల్పించాలని, గొర్రెల పెంపకం దారులకు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన పథకాలను వెంటనే అమలు చేయాలని,ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ నాయకులు అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారి సింహాద్రి యాదవ్, రాష్ట్ర కార్యదర్శి లోదిగ వెంకన్న యాదవ్ డిమాండ్ చేశారు. ఈరోజు రామకృష్ణ ఫంక్షన్ హాల్ ఖమ్మంలో అఖిలభారత యాదవ మహాసభ రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. వక్తలు ప్రసంగిస్తూ బీసీలలో అధిక జనాభా కలిగి, రాజకీయ చైతన్యం కలిగి ఉన్న యాదవులకు రాష్ట్రస్థాయిలో రాజకీయ ప్రాతినిధ్యం లేకపోవడం దురదృష్టకరమని, వ్యాఖ్యానించారు. ఎన్నికల సమయంలో ప్రచారాలకు ఉపయోగించుకొని, యాదవులకు ఎన్నో వాగ్దానాలు చేయడం జరిగిందని, ప్రభుత్వం ఏర్పాటు ఒక ఏడాది అయినప్పటికీ, ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని, మాట తప్పి, అవసరం తీరాక తెప్ప తగలేసినట్లుగా చేస్తే భవిష్యత్తు కార్యాచరణ ప్రకటించి, రాబోయే ఎన్నికలలో తగిన బుద్ధి చెబుతామని, హెచ్చరించారు. రాష్ట్రస్థాయిలో నామినేటెడ్ పదవులు కల్పించాలని, జిల్లాలో రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని, మేనిఫెస్టోలో ప్రకటించిన పథకాలను వెంటనే అమలు చేయాలని, గతంలో



కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గొర్రెల సంఘాలకు జారీ చేసిన జీవోలను అమలు చేయాలని, జనాభా ప్రాతిపదికన రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దుబాకుల శ్రీనివాస్, దుబాకుల వెంకటేశ్వర్లు, గూదే భద్రయ్య, చేతుల నాగేశ్వరరావు బొల్లి కొమరయ్య మొరిమేకల కోటయ్య, బండారి ప్రభాకర్,పొదిలి సతీష్, తెల్లబోయిన రమణ, లింగరాజు, భారీ విజయ్, బమ్మిడి శ్రీనివాస్, సోమన బోయిన లింగయ్య రాగం మల్లేష్ తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## గంజాయి మరియు డ్రగ్స్ వినియోగంపై ఉక్కుపాదం

- 31 రాత్రి విస్తృతంగా తనిఖీలు
- నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు తప్పవు



**ఖమ్మం, డిసెంబర్29(నినాదం న్యూస్):** నూతన సంవత్సర వేడుకలను ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలని రఘునాథ పాలెం సీఐ కోరారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ.... ఈనెల 31న రాత్రి రఘునాదపాలెం మండల పరిధిలో విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తామన్నారు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. బ్రీత్ అనలైజర్ లతో తనిఖీలు నిర్వహిస్తామని, మద్యం సేవించి వాహనాలు నడిపితే వాహనాలు సీజ్ చేయడంతోపాటు కేసులు నమోదు చేస్తామన్నారు.నిబంధనలు ఎవరు అతిక్రమించిన కఠిన చర్యలు తప్పవన్నారు.

**పోలీస్ వారి సూచనలు...**

1) బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగడం నిషేదం.

2) మైనర్లు, యువకులకు బైకులు ఇవ్వడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుంది. కావున తల్లి దండ్రులు మైనర్ యువకులకు బైకులు ఇవ్వవద్దు. ఏదైనా ప్రమాదం జరిగితే మీ కుటుంబ సభ్యులకు శోకాన్ని మిగిలిస్తారని, కావున యువత ఎవరూ కూడా త్రిబుల్ రైడింగ్, ర్యాష్ డ్రైవింగ్ చేయకూడదు.

## ఘనంగా రామస్వామి ఉద్యోగ విరమణ వేడుకలు



**మహేశ్వరం, డిసెంబర్ 29 (నినాదం న్యూస్)** నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం బాల్మూర్ మండలం పోలిశెట్టి పని గ్రామానికి చెందిన నాగటి రామస్వామి లింగాల సిపిఎస్ ప్రభుత్వ ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం గా పనిచేస్తున్న రామస్వామి పదవీ విరమణ కార్యక్రమం బీ.కే ఫంక్షన్ హాల్‌లో స్నేహితుల బంధువుల మిత్రుల అధికారుల మధ్య అంగ రంగ వైభవంగా ఘనంగా జరిగింది. ముఖ్య అతిథులుగా హాజరైన డిసిసి అధ్యక్షులు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, సిపిఎం చైర్పర్సన్ డాక్టర్ అనురాధ, తెలంగాణ రాష్ట్ర గిరిజన అభిమానుడు పార్టీ సీనియర్ నాయకులు సిబ్బంది స్థానిక స్థానిక నాయకులు బంధువులు కుటుంబ సభ్యులు స్నేహితులు మిత్రులు అభిమానులు సభ్యులు యువకులు పెద్దలు స్థానిక ప్రజల స్నేహితుల బృందం తో కలిసి రామస్వామి ను పూలమాలలు వేసి మెమొంటో అందజేస్తూ శాలువతో ఘనంగా సన్మానించారు. ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వ సంస్థల హోదాల్లో రామస్వామి గా నిరాడంబరంగా నిరంతరంగా సేవలు అందించారని పనిచేశారని గుర్తింపు పొందారని ప్రశంసిస్తూ ఉన్నంత స్థానాలు చేరుకోవాలని అంధించిన సేవలను కొనియాడారు. అదేవిధంగా పదవి విరమణ చేసిన ప్రభుత్వ ఉద్యోగస్తులకు తన అనుభవాలను ఆయన పంచుకున్నారు. తన కిందిస్థాయి సిబ్బంది సహకారంతో తనకిచ్చిన బాధ్యతలను విజయవంతంగా పూర్తి చేశానన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సీనియర్ నాయకులు పెద్దలు మహిళలు కుటుంబ సభ్యులు అభిమానులు పెద్దలు సభ్యులు స్నేహితులు మిత్రులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ మాటలే నాకు స్ఫూర్తి









- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 29 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఇందిరమ్మ కాలనీ ఫేజ్ -1 నందు నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ఆవిష్కరించారు.ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నీకోసం జీవిస్తే నీలోనే నిలిచిపోతావు, అదే జనం కోసం జీవిస్తే జనంలో నిలిచిపోతావు అనే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మాటలే తనకు స్ఫూర్థి అన్నారు. నేడు మహిళలకు అందుతున్న రిజర్వేషన్లు అంబేద్కర్ రచించిన రాజ్యాంగం సాధ్యమైందని అన్నారు. అంబేద్కర్ ఎంతో దూరదృష్టితో రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్ 3 ద్వారా తెలంగాణ రాష్ట్రం సాధించగలిగామన్నారు. మహనీయులు అంబేద్కర్ గౌరవార్థం 125 అడుగుల బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి వారికి సముచిత స్థానం కల్పించిన ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వమన్నారు. ఇప్పటికే దాదాపు 16 మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేస్తూ సమాజానికి పూర్తిగా నిలిచిన అంబేద్కర్ విగ్రహ దాత మేకల నాగేష్ ను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ధన్ రాజ్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ రంగరాయ ప్రసాద్, కార్పొరేటర్ అవుల పావని జగన్ యాదవ్, గాజుల సుజాత, సీనియర్ నాయకులు చంద్రగిరి సతీష్, సాంబశివారెడ్డి, బిక్షపతి, ముత్యాలు, జలగం చంద్రయ్య, అంబేద్కర్ సంఘం గౌరవ అధ్యక్షులు కుంటపల్లి రమేష్, అధ్యక్షులు దాసరి మల్లేష్, ఉపాధ్యక్షులు మూరకొండ మధు, ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల శ్రీనివాస్, సహాయ కార్యదర్శి దాదిమాల సూరి, దేవరాయ యాదగిరి, దేవరాయ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజ్గిరిలో బీఆర్ఎస్‌కు భారీ షాక్

- ఎంపీ ఈటల సమక్షంలో బిజెపిలో చేరిన కార్పొరేటర్





**అల్వాల్, డిసెంబర్ 29 (నినాదం న్యూస్):** మల్కాజ్గిరిలో టిఆర్ఎస్ పార్టీకి పలువురు గుడ్ బై చెప్పి బిజెపిలో చేరారు. నేరేడ్మెట్ కార్పొరేటర్ మీనా ఉపేందర్ రెడ్డి యువ నాయకుడు సాయి కిరణ్ రెడ్డి తన అనుచరులతో ఆదివారం నేరేడ్మెట్ జీకే ఫంక్షన్ హాల్ లో మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్. మాజీ ఎమ్మెల్సీ మల్కాజ్గిరి ఇంచార్జ్ ఎన్ రామచంద్రరావు సమక్షంలో తన అనుచరులతో బిజెపి పార్టీలో చేరారు. ఎంపీ ఈటెల. మాజీ ఎమ్మెల్సీ రాంచందర్రావు లు కార్పొరేటర్ మీనా ఉపేందర్ రెడ్డి, సాయి కిరణ్ రెడ్డి, తన అనుచరులకు బిజెపిలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మీనా ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ బిజెపి సిద్ధాంతాలకు ఆకర్షితులై మోడీ చేస్తున్న అభివృద్ధికి గాను తాను తన అనుచరులతో బిజెపిలో చేరుతున్నానన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మీనా ఉపేందర్ రెడ్డి తోపాటు అక్రమ సాయి, శ్యామ్. రమేష్. రాజు. ఆల్బర్ట్ మోహిత్, అజయ్ ,జాన్, జానయ్య ,రమేష్, సురేష్ ,ప్రమోద్, ఉషారాణి ,ఆకాంక్ష, కళలక్ష్మీలు భారీ అనుచరులతో పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వీకే మహేష్, టీం సాయి, మల్లారెడ్డి, సుధీర్ రెడ్డి, మల్లికార్జున్ గౌడ్, శ్రావణ్, భాను ప్రసాద్, పార్టీ అభిమానులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆలయ రాజగోపురం నిర్మాణానికి ఎమ్మెల్యే ఆర్థిక సాయం



**అల్వాల్, డిసెంబర్ 29( నినాదం న్యూస్)** నేరేడ్మెట్ లోని శ్రీ అన్నపూర్ణ సహిత శ్రీ కాశీ విశ్వనాథ దేవాలయం వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ఆలయంలో నిర్మిస్తున్న రాజగోపురం నిర్మాణం కోసం తన వంతు విరాళంగా రెండు లక్షల రూపాయలను మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆలయ కమిటీ పెద్దలకు ఆదివారం మాస శివరాత్రి సందర్భంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం రాజగోపురం నిర్మాణం పనులను పరిశీలించి తన వంతు సహకారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, రావుల అంజయ్య, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## గౌడ సంఘం జిల్లా అధ్యక్షులుగా తోటకూరి శ్రీకాంత్ గౌడ్




**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):** గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడిగా తోటకూరి శ్రీకాంత్‌గౌడ్‌ను ఎన్నిక చేశారు. ఆదివారం హైదరాబాద్‌లోని హిమాయత్ నగర్ గౌడ భవన్‌లో నిర్వహించిన సమావేశంలో ములుగు జిల్లా గౌడ సంఘం అధ్యక్షులుగా తోటకూరి శ్రీకాంత్ గౌడ్ ను ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి హాజరైన తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు పల్లె లక్ష్మణ్ గౌడ్, చేతుల మీదుగా శ్రీకాంత్ కు నియామక పత్రాన్ని అందజేశారు. జిల్లాలోని గౌడ సంఘం జాతి కోసం, గౌడల అభివృద్ధి కోసం వారి సమస్యలపై నిరంతరం ఉద్యమించి సమస్యల పరిష్కరించే దిశగా పనిచేస్తానని అన్నారు. ములుగు ఏజెన్సీ ప్రాంతంలో సొసైటీల పునరుద్ధరణ కోసం ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న గౌడ లను ఎస్టీలుగా గుర్తించాలని ఆయన సందర్భంగా డిమాండ్ చేశారు. త్వరలోనే ములుగు జిల్లా కేంద్రం, మల్లంపల్లి మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ఆవిష్కరణకు ఏర్పాటు చేస్తానని తెలిపారు. జిల్లా అధ్యక్షునిగా అవకాశం కల్పించిన తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం ఉపాధ్యక్షులు బద్దం ధనుంజయ గౌడ్, జాయింట్ సెక్రెటరీ గోపిగాలి వసంత కుమార్ గౌడ్, జాయింట్ సెక్రెటరీ గడ్డమీది కళ్యాణ్ గౌడ్, ములుగు గౌడ సంఘం జేఏసీ అధ్యక్షులు ముంజాల బిక్షపతి గౌడ్, తెలంగాణ గౌడ సంఘం మహిళా అధ్యక్షురాలు గడ్డమీది అనురాధ గౌడ్, జాయింట్ సెక్రెటరీ శ్రీనివాస్ గౌడ్, బాలరాజ్ గౌడ్, తెలంగాణ ఆదర్శ కిరణము ఎడిటర్ ఫౌండర్ తాటి సుదర్శన్ గౌడ్, రాష్ట్ర ఎంసీ నెంబర్ తీగల లక్ష్మణ్ గౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టు రమేష్ గౌడ్, హన్మకొండ జిల్లా జాయింట్ సెక్రెటరీ బత్తిని వెంకటేశం గౌడ్ లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## జ్ఞాన దినోత్సవ పోస్టర్ ఆవిష్కరణ



**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):** సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా నిర్వహించే జ్ఞాన దినోత్సవ పోస్టర్‌ను ములుగు ఎస్ఐ ఆవిష్కరించారు. స్వేరోస్ ములుగు జిల్లా అధ్యక్షులు కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ చేపట్టారు. జనవరి 3న సావిత్రి భాయి పూలే జయంతి సందర్భంగా జ్ఞాన దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా స్వేరోస్ రాష్ట్ర కన్వీనర్, భూపాలపల్లి, ములుగు జిల్లా ఇంచార్జి, ఎస్‌డీసీ చీఫ్ బోట్ల ప్రశాంత్ హాజరై స్వేరోస్ నెట్వర్క్ ని మరింత బలోపేతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వావిలాల రవితేజ, మందపెల్లి సాగర్, పదిదెల మహేందర్, వంశీ ఐకాన్,నవీన్, పాషా, సతీష్ పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో రైతు మృతి




**మంగపేట, డిసెంబర్ 29 ( నినాదం న్యూస్ ) :** విద్యుత్ షాక్ తో జవ్వాజి రామకృష్ణ ( 32 ) అనే రైతు మృతి చెందిన సంఘటన ములుగు జిల్లా మంగపేట మండలం కోమటిపల్లిలో ఆదివారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించి స్థానికులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. కోమటిపల్లి ఎస్టీ కాలనీకి చెందిన జవ్వాజి రామకృష్ణ కోమటిపల్లిలోని బూర్కబందాల (కట్టు కాల్వ) ప్రాంతంలో ఉన్న వరి పొలంకు నీరు పెట్టడానికి ఆదివారం పొలం వద్దకు వెళ్ళాడు . ఈ క్రమంలో మోటారుకు విద్యుత్ సరఫరా రాకపోవడంతో సమీపంలోని ట్రాన్స్ ఫారం ఎల్టీ లైనుకు మోటారు వైర్లు తగిలించే క్రమంలో జవ్వాజి రామకృష్ణ విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు . మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

## కాంట్రాక్ట్ టీచర్ల సమస్యలు పరిష్కరించాలే

### - బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనరసింహారావు




**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):** న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం కాంట్రాక్ట్ టీచర్లు చేపట్టిన సమ్మెపై ప్రభుత్వం స్పందించి వారి సమస్యలు పరిష్కరించాలని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనరసింహారావు అన్నారు. ఉమ్మడి వరంగల్ కరీంనగర్ జిల్లాల గిరిజన సంక్షేమ శాఖ రాష్ట్ర పాఠశాల కాంట్రాక్ట్ టీచర్ల సమ్మెకు మద్దతుగా ఆదివారం దీక్ష శిబిరాన్ని సందర్శించిన ఆయన వారికి మద్దతు ప్రకటించారు. కాంట్రాక్ట్ ఉద్యోగుల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించవద్దని, వారి సమస్యలను పరిష్కరించి వారికి అండగా నిలువాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ పూరికా గోవింద నాయక్, ఏటూరు నాగారం మండల కమిటీ అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్, ఏటూర్ నాగారం మండల పిఏసిఎస్ చైర్మన్ కూనూరు అశోక్ గౌడ్, ఏటూర్ నాగారం పట్టణ అధ్యక్షుడు ఎండి. ఖాజా పాషా, మాజీ శివాలయం చైర్మన్ తాడూరు రఘు, మాజీ ఎంపీటీసీ కావిరి సంతోష్, వావిలాల పోశాలు తదితరులు పాల్గొన్నారు.


## గిరిజన నేత రాగ్య నాయక్ ఆశయం గొప్పది



**నూతనకల్ డిసెంబర్ 29 (నినాదం న్యూస్):** గిరిజనుల్లో రాజకీయంగా చైతన్యాన్ని కలిగించిన వ్యక్తి మాజీ ఎమ్మెల్యే ధీరావత్ రాగ్యనాయక్ 23వ వర్ధంతి సందర్భంగా మండల పరిధిలోని కొత్త తండాలో ఆదివారం అతని స్మరిచుకుంటూ చిత్రపటానికి నివాళులు అర్పించారు. గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బానోతు శ్రీను నాయక్ మాట్లాడుతూ రాగ్య నాయక్ మన మధ్యలో లేకపోవడం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని వారు చేసిన కృషి గణనైనదని అన్నారు.వారి ఆశయాలను సాధించాలని తెలియజేసినారు.

## సరిహద్దులో డ్రగ్స్ కలకలం...?

- **చాక్లెట్ల రూపంలో ఉన్న డ్రగ్స్ పట్టివేత...?**
- **చాక్లెట్స్ పాన్ మసాలా పాకెట్స్ గా మార్చిన వైనం**
- **పకడ్బందీ తనిఖీలో పట్టుకున్న పోలీసులు**

**కోదాడ/రూరల్, డిసెంబర్ 29(నినాదం న్యూస్):** న్యూ ఇయర్ వేడుకల వేళ డ్రగ్స్ కలకలం రేపాయి. ఆంధ్ర ప్రాంతం నుంచి గంజాయి, డ్రగ్స్ రవాణా అవుతున్న నేపథ్యంలో పోలీసులు ఆంధ్ర తెలంగాణ సరిహద్దు వద్ద పూర్తిస్థాయిలో భద్రతను పెంచారు.ప్రతి వాహనానికి క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. తనిఖీలలో భాగంగా సూర్యాపేట జిల్లా కోదాడ మండల పరిధిలోని నల్లబండగూడెం అంతర్రాష్ట్ర చెక్పోస్టు వద్ద డ్రగ్స్ దొరికిన సంఘటన చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం భువనేశ్వర్ నుంచి హైదరాబాద్ కు వెళ్తున్న ప్రైవేట్ బస్సులో వాహనాల తనీకి సమయంలో డ్రగ్స్ ప్యాకెట్స్ ను అబ్కారీ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. బస్సును, బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులను ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. వాటిని పరిశీలించగా చాక్లెట్ , పాన్ మసాలా రూపంలో ఉన్నాయని వాటిని ల్యాబ్ పరీక్షల అనంతరం వివరాలు వెల్లడిస్తామని అబ్కారీ పోలీసు అధికారులు తెలిపారు.బస్సులో ఉన్న డ్రగ్స్ బ్యాగు తమది కాదు అని ప్రయాణికులు తెలపడంతో ప్రయాణికుల్ని, బస్సు డ్రైవర్ ని అబ్కారీ పోలీసులు విచారిస్తున్నారు. కొంతమంది బస్ స్టార్టింగ్ పాయింట్ వద్ద ఎక్కకుండా బంకు వద్ద కొంతమంది ఎక్కడంతో వారిని విచారిస్తున్నట్లు తెలిపారు.పట్టుబడిన డ్రగ్స్ ప్యాకెట్ల విలువను అంచనా వేస్తున్నట్లు తెలిపారు.

# వరంగల్ జిల్లాను వణికిస్తున్న పెద్ద పులి సంచారం

### -భయాందోళనలో ప్రజలు




**నర్సంపేట, డిసెంబర్ 29(నినాదం న్యూస్):** వరంగల్ ఉమ్మడి జిల్లాలో వారం రోజులగా పెద్ద పులి సంచారంతో ప్రజలు బయాందో లనలకు గురౌతున్నారు. రైతులు పంట పొలాలకు వెళ్లి పనులు చేసుకోలేక ఇబ్బందుల పాలౌతున్నారు. మొదట భూపాలపల్లి, ములుగు జిల్లాల నుండి బయలు దేరిన పెద్ద పులి నర్సంపేట డివిజన్ నల్లబెల్లి మండలం రుద్రగూడెం శివారు కాకతీయ మూడు చెక్కల పల్లి, మామిండ్ల వీరయ్య పల్లి, ఓల్లే నర్సయ్య పల్లి నుండి రుద్ర గూడెం గురుకులం ప్రక్కన గల పంట చేనులో రైతుకు దాని కాలి ముద్రలు గుర్తించడం జరిగింది. దీంతో నర్సంపేట అటవీ శాఖ రేంజ్ ఆఫీసర్ రవికిరణ్ , ఏసీపీ కిరణ్ కుమార్ లు పులి సంచరించినట్లు గుర్తించారు. నల్లబెల్లి మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేశారు. ఊరురా వృద్ధులు, పిల్లలు సాయంత్రం 5నుండి ఉదయం 6 గంటల వరకు ఇంట్లో వద్ద నుంచి బయటకు రావొద్దని దండోరా వేయించడం జరిగింది. గత రాత్రి నర్సంపేట మండలం ముత్యాలమ్మ తండా మీదుగా ఖానాపురం మండలం కీర్య తండా పొలాల నుండి కొత్తగూడ మండలం ఎంచగూడెం అడవి లోకి ప్రవేశించినట్లు నర్సంపేట సీఐ రమణ మూర్తి తెలిపారు. పెద్ద పులి నర్సంపేట నియోజకవర్గం నుండి ములుగు జిల్లా కొత్త గూడ అటవీ శాఖ అధికారులు నిర్ధారించారు.గ్రామాల్లోని ప్రజలు సైతం తమ పనులు చేసుకోలేక భయపడే పరిస్థితి నెలకొంది.నర్సంపేట నియోజకవర్గ ప్రజలకు పెద్ద పులి సంచారంతో భరోసా కల్పించేందుకు మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదివారం పర్యటన చేయడం జరిగింది.

**పులి సంచరిస్తున్న గ్రామాల్లో మాజీ ఎమ్మెల్యే పర్యట**

ననర్సంపేట నియోజకవర్గం లోని నల్లబెల్లి, నర్సంపేట రూరల్ , ఖానాపూర్ మండలాలలో వివిధ గ్రామాలలో పులులు సంచరిస్తున్న,ప్రదేశాలలో నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదివారం పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో,అధికారులతో మాజీ శాసనసభ్యులు పెద్ది మాట్లాడి భరోసా కల్పించడం జరిగింది.నర్సంపేట నియోజకవర్గం లోని గత మూడు రోజులుగా ఖానాపూర్ నర్సంపేట రూరల్ మండలం మరియు నల్లబెల్లి మండలాలలో వివిధ గ్రామాలలో కన్నరావుపేట, రుద్రగూడెం, కొండయ్య పల్లి, నర్సంపేట రూరల్ మండలంలోని రాజుపేట, జంగలపల్లి తండా,ఇప్పల తండా, , ఖానాపురం మండలంలోని ద బ్బీర్ పేట,కీర్యతండ గ్రామాలలో పులి సంచారిస్తున్నట్లు అటవీ శాఖ అధికారులు పులుల అడుగులను గుర్తించి, నిర్ధారించినట్లు ఆయన వివరించారు.పులుల సంచారంతో నియోజకవర్గంలోని గ్రామాలలోని ప్రజలు భయాందోళనలకు గురి అవుతున్నారని పేర్కొన్నారు.స్థానిక నాయకులతో కలిసి పులులు సంచరిస్తున్న గ్రామాలలో రుద్రాగూడెం,పెద్దతండ, పలిగేనా బొడులో తిరుగుతూ గ్రామ ప్రజలకు మనో ధైర్యాన్ని పెద్ది కల్పించారు .అనంతరం అటవీ శాఖ రేంజ్ ఆఫీసర్ రవికిరణ్, పోలీస్ అధికారులతో ఫోన్లో మాట్లాడి,గూగుల్ మ్యాప్,డ్రోన్ కెమెరాల ద్వారా పులుల సంచారాన్ని గుర్తించాలని సుదర్శన్ రెడ్డి సూచించారు.

## నేటి బహిరంగ సభను జయప్రదం చేయండి




**చౌటుప్పల్ డిసెంబర్ 29(నినాదం న్యూస్ ):** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా నేడు నల్లగొండలో ఎన్జీ కాలేజీ గ్రౌండ్లో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి కోరారు చౌటుప్పల్ మున్సిపల్ కార్యాలయంలో సమావేశంలో మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ 99 సంవత్సరాలు పూర్తి చేసుకుని 2024 డిసెంబర్ 26 నాటికి 100వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా నల్లగొండలో భారీ బహిరంగ సభ జరుగుతుందని ఈ బహిరంగ సభకు సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా, మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం. సుధాకర్ రెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని. సాంబశివరావు, సిపిఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకటరెడ్డి, హాజరవుతున్నందున సిపిఐ 100 వసంతాల ఉత్సవాలకు ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ నాయకులు పిల్లి శంకర్, టంగుటూరి రాములు, నీల బిక్షపతి, దాసరి అంజయ్య, దాసరి కృష్ణ, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గీత దాటితే చర్యలు తప్పవు : డీఎస్పీ శ్రీధర్ రెడ్డి



**కోదాడ, డిసెంబర్ 29 (నినాదం న్యూస్):** న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ -2025 దృష్ట్యా పోలీసులు నిబంధనలు కఠినతరం చేశారు. కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా ఆంక్షలు అమలులోకి తెచ్చారు. డిసెంబర్ 31వ రాత్రి జాతీయ రహదారులపై, స్థానిక రోడ్లపై నూతన సంవత్సర వేడుకలు అనుమతించబడవని పోలీసులు తెలిపారు. ప్రజా రహదారులు,అన్ని ప్రమాదాలకు గురయ్యే సున్నిత ప్రాంతాల వద్ద తగిన బందోబస్తు ఏర్పాట్లు, ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరణ చేయనునట్టు తెలిపారు. న్యూ ఇయర్ వేడుకల్లో భాగంగా ఫైర్ క్రాకర్స్ కాల్చడాన్ని ఖచ్చితంగా నిషేధించారు. మద్యం మత్తులో , సైలెన్సర్లు లేకుండా వాహనాలు నడపరాదు. అలాంటి రైడర్స్ పై మోటార్ వెహికల్ చట్టం ప్రకారం చర్యలు చేపట్టనున్నారు.మద్యం త్రాగి వాహనాలను నడిపే వారిని బ్రీత్ ఎనలైజర్ టెస్ట్ ద్వారా గుర్తించి వారిపై కఠిన చర్యలు చేపడతామన్నారు. మద్యం త్రాగి వాహనాలను నడిపిన డ్రైవర్లను కోర్టులో హాజరుపరచడం ద్వారా మెజిస్ట్రేట్ వారు భారీగా ఫైన్ విధించే అవకాశం వుందని పోలీసులు తెలిపారు. బార్‌లను నిర్ణీత సమయంలో మూసివేయాలని, డీజేలు నిషేధించామని కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డి తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో పెట్రోలింగ్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రోడ్లపై యువత మద్యం బాటిళ్లు బీర్లు త్రాగుతూ వీధుల్లో నడుస్తూ బైక్స్ పై తిరుగుతూ ఆడవాళ్లపై బాలికలపై టీజింగ్ చేయడం లాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు. సైలెన్సర్ లేని బైక్‌లను సీజ్ చేస్తామన్నారు. గుంపులు గుంపులుగా రోడ్లపై తిరుగుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే విధంగా ప్రవర్తిస్తే వారిపై కఠిన చర్యలు వుంటాయన్నారు. స్నేహపూర్వక వాతావరణం లో న్యూ ఇయర్ వేడుకలు జరుపుకోవాలని పోలీస్ యంత్రాంగం సూచించింది. మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ విచక్షణ రహితంగా స్పీడ్ గా బైక్ కార్ ఇతర వాహనాలు నడపడం వల్ల ప్రాణాలకు ముప్పు తెచ్చుకోవద్దన్నారు. న్యూ ఇయర్ పార్టీ ఎవరి జీవితాల్లో, కుటుంబాల్లో విషాదం మిగల్చరాదు అని ఆకాంక్షిస్తున్నామని కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డి పత్రికా ప్రకటనను విడుదల చేశారు.

## ఐఎన్‌టియుసి మున్సిపల్ కమిటీ అధ్యక్షుడిగా ముత్యాల గణేష్



**చౌటుప్పల్, డిసెంబరు 29(నినాదం న్యూస్):** ఐఎన్‌టియుసి చౌటుప్పల్ మున్సిపల్ కమిటీ అధ్యక్షుడిగా పట్టణ కేంద్రానికి చెందిన ముత్యాల గణేష్‌ను నియమిస్తూ చౌటుప్పల్ బ్లాక్ ఐఎన్‌టియుసి అధ్యక్షుడు సామకూర రాజయ్య ఉత్తర్వులు జారీ చేశారు. ఈమేరకు రాజీవ్‌స్మారక భవన్‌లో నియామకపు పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా గణేష్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఐఎన్‌టియుసి బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.ఈకార్యక్రమంలో రాష్ట్ర జనరల్ సెక్రెటరీ బోయ రాంచందర్, ఐఎన్‌టియుసి బ్లాక్ అధ్యక్షుడు ఎస్.రాజయ్య , మున్సిపల్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు సుర్వి నర్సింహగౌడ్, నాయకులు పెద్దగోని రమేష్‌గౌడ్, చింతల సాయిలు, వీరమల్ల సత్తయ్య, ఎస్‌కెజానిబాబు, ఆవుల ఏసు, ఎండి.ఆరీఫ్, బడేసాబ్, దోనకొండ కృష్ణ, జనార్ధన్, సుక్క మణిచరన్, కంచర్ల జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## సర్కారు సొమ్ము మట్టి పాలు




**మంగపేట, డిసెంబర్ 29 ( నినాదం న్యూస్ ) :** రాజుల సొమ్ము రాళ్ళ పాలు. ఇది పాత సామెత . మరి కొత్త సామెతేంటో తెలుసా ? సర్కారు సొమ్ము మట్టిపాలు . రాజుల సొమ్ము రాళ్ళ పాలు అన్న నానుడిని మంగపేట రెవెన్యూ అధికారులు అక్షర సత్యం చేస్తున్నట్లు ఈ ఫోటోలు చూస్తే ఎవ్వరికైనా తెలుస్తుంది. మంగపేట తహసీల్ కార్యాలయం వద్ద తహసీల్ ఆఫీస్ ఆవరణలోని రెవెన్యూ గెస్ట్ హౌస్ సమీపంలో తహసీల్ కార్యాలయ ఆవరణ సరిహద్దున సిమెంట్ పోల్స్ వేసి ఇనుప తీగతో ఫెన్సింగ్ ను గతంలో పని చేసిన అధికారులు ఏర్పాటు చేసారు. ఈ మధ్య కాలంలో రెవెన్యూ గెస్ట్ హౌస్ ప్రాంతం వద్ద గడ్డి, చెత్తా చెదారం ఉన్నాయి. దీంతో ప్రస్తుతం పని చేస్తున్న అధికారులు ఇటీవల ఆ గడ్డి, చెత్తా చెదారంను డ్రోజర్ ట్రాక్టర్ పెట్టి తొలగించారు. అధికారులు చేసిన పని మంచిదే కానీ ఇక్కడే చిన్న పొరపాటు జరిగింది. తహసీల్ కార్యాలయ సరిహద్దున డబ్బులు వెచ్చించి గతంలో పని చేసిన అధికారులు ఏర్పాటు చేసిన సిమెంట్ పోల్స్, ఇనుప తీగతో వేసిన ఫెన్సింగ్ ను కూడా మట్టిలో పూడ్చేశారు. దీంతో గతంలో ఏర్పాటు చేసిన ఫెన్సింగ్ మట్టిలో కూరుకుపోయింది.డబ్బులు వెచ్చించి ఏర్పాటు చేసిన ఫెన్సింగ్ మట్టిలో కూరుకుపోయినా రెవెన్యూ అధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడంపై విమర్శలు వినవస్తున్నాయి.

## నేడు అమరవీరుల స్థూపం ఆవిష్కరణ

**కోదాడ/అనంతగిరి ,డిసెంబర్ 29(నినాదం న్యూస్):** అనంతగిరి మండలం శాంతినగర్ గ్రామంలో నేడు అమరవీరుల స్తూపం ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దం కృష్ణారెడ్డి ఆదివారం తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పార్టీ కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ ,జిల్లా పార్టీ సెక్రెటరీ బెజవాడ వెంకటేశ్వర్లు కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ ముఖ్య నాయకులు హాజరుకానునట్లుగా తెలిపారు. ఉదయం 9 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి జిల్లా నుండి భారీ సంఖ్యలో పార్టీ శ్రేణులు, ప్రజలు హాజరుకావాలని కోరారు. అమర వీరుల స్తూపం ఆవిష్కరణ కార్యక్రమం అనంతరం నల్గొండలో నేడు సిపిఐ పార్టీ 100 వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా పార్టీ ప్రారంభ సభకు తరలి వెళ్ళనున్నట్లుగా తెలిపారు.

## పేదలకు అండగానున్న సిపిఐ జెండాకు వందేళ్లు



**నూతనకల్ డిసెంబర్ 29 (నినాదం న్యూస్):** శతాబ్ద కాలంగా పేద, బడుగు బలహీన వర్గ ప్రజలకు కార్మిక కర్షకులకు అండగా ఉంటూ అనేక పోరాటాలు చేసి ఎన్నో విజయాలు సాధించిన ఘనత భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కి ఉందని ఆ పార్టీ మండల కార్యదర్శి తొట్ల ప్రభాకర్ గౌడ్ అన్నారు. ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నల్లగొండ జిల్లా ఎన్జీ కళాశాల మైదానంలో నిర్వహించనున్న శత వార్షికోత్సవ సభను విజయవంతం చేయాలని కార్యకర్తలు భారీగా తరలి జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి, లింగయ్య, వెంకన్న, రవి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అనంతగిరి గుట్టపై దేవాలయ నిర్మాణం అద్భుతం



**కోదాడ/అనంతగిరి, డిసెంబర్ 29 (నినాదం న్యూస్):** అనంతగిరి గుట్టపై హరిహర పుత్ర అయ్యప్ప దేవాలయం నిర్మించడం అద్భుతం అని, భవిష్యత్తులో భావితరాలకు ఇది ఒక అద్భుతమైన సాక్ష్యంగా నిలబడుతుందని అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రసారం సమితి జాతీయ అధ్యక్షులు బ్రహ్మశ్రీ రాజు దేశ్పాండే గురుస్వామి ఉన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని గుట్టపై గల అయ్యప్ప స్వామి దేవాలయంలో సందర్శించి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమలో ఆయన వెంట ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు, సమితి జిల్లా అధ్యక్షులు అర్వపల్లి సత్యనారాయణ, గౌరవ సలహాదారు చంటి స్వామి,రాష్ట్ర కమిటీ సభ్యులు నాయిని వెంకన్న గురుస్వామి, పందిరి వీరయ్య గురుస్వామి , జిల్లా ఆర్గనైజర్ జగిని ప్రసాద్, జిల్లా సభ్యులు ముత్తినేని కోటేశ్వరరావు, గరినే శ్రీనివాసరావు గురుస్వామి, జిల్లా కోశాధికారి వడేపూడి వీరబాబు, సమితి మండల అధ్యక్షులు యరసాని మన్మధ కుమార్ పాల్గొన్నారు..

## మట్టి తవ్వకాలను అడ్డుకున్న గ్రామస్తులు



**కోదాడ /రూరల్ , డిసెంబర్ 29 (నినాదం న్యూస్):** అక్రమంగా మా గ్రామం నుండి మట్టి తోలకాలను జరుపుతున్నారని అధికారులకు చెప్పిన పట్టించుకోవటం లేదని ఆగ్రహిస్తూ గ్రామస్తులు టిప్పర్లకు అడ్డంగా నిలబడి తమ నిరసన వ్యక్తం చేశారు. కోదాడ మండలం కూచిపూడి గ్రామ రెవిన్యూ శివాలలోని రాతు భూమి సర్వేనెంబర్ 542, 544 ,545 ,546, 547, 548 ,549 సర్వే నెంబర్లలో గల భూమి నుండి మట్టిని అక్రమంగా తరలిస్తున్నారని వారు ఆరోపించారు. టిప్పర్ల సహాయంతో మట్టిని తోలుతూ ఉండడంతో గ్రామంలో దుమ్ము ధూళి లేచి ఇబ్బందికరంగా మారిందన్నారు. అదేవిధంగా టిప్పలను మితిమీరిన వేగంతో తోలుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. మా పంట పొలాలకు తోలుకోవాలంటే సవా లక్ష అడ్డంకులు చెప్పే అధికారులు ఇంత భారీ ఎత్తున తోలకాలు జరుపుతున్న ఇటువైపు కన్నెత్తి చూడకపోవడంపై అధికారులు మట్టి దళారులతో లాలిచ్చి పడ్డారని వారు ఆరోపించారు. నిరసన వ్యక్తం చేస్తున్న విషయం అధికారుల దృష్టికి వెళ్లడంతో ఎట్టకేలకు అధికారులు స్పందించి ఆర్ఐ శ్రీధర్ మట్టి తోలకాల వద్దకు చేరుకుని అనుమతులు లేని రెండు టిప్పర్లను ఒక ప్రోక్లైన్ ను సీజ్ చేశారు.

# అంబేద్కర్ దేవుడి కంటే తక్కువేమీ కాదు

● ఆయనతోనే దేశంలో పీడితులకు హక్కులు
● అంబేద్కర్‌ను అవమానించిన అమిత్ షాను భర్తరఫ్ చేయాలి



**కూకట్‌పల్లి, డిసెంబర్ 29 (నినాదం న్యూస్):** అంబేద్కర్ దేవుడి కంటే తక్కువ ఏమి కాదని, ఆయన వల్లే ఈదేశంలో పీడిత వర్గాలకు హక్కును లభించాయని అంబేద్కర్ ప్రజా సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కట్టెల మల్లేశం అన్నారు. తెలంగాణ ప్రోగ్రెసివ్ యూత్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బాలానగర్ రాజు కాలనీ కమ్యూనిటీ హాల్లో ఆదివారం అమిత్ షా ను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ వివిధ ప్రజా సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ వేలాది దేవతలు ఉన్నప్పటికీ, అంబేద్కర్ వచ్చేవరకు కోట్లాదిమంది ప్రజలు కుల, వర్ణ వ్యవస్థలతో అణిచివేతకు గురై బానిస బతుకులు బతికారని ఆవేదన వ్యక్తం చేశారు. కూడు గూడు గుడ్డ స్వేచ్ఛ సమానత్వాలకు, విద్యా, ఉపాధి, అధికారం, సంపదలకు మనుధర్మ శాస్త్రం ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాలను దూరంగా నెట్టిందన్నారు. పుష్కలంగా ఉన్న మానవ వనరులను ఉపయోగించుకోకుండా దేశ వెనుకబాటుకు మనువాదం కారణమైందన్నారు. సమాజాన్ని తిరోగమనం వైపు నడిపించే మనుధర్మ శాస్త్రాన్ని తిరిగి రాజ్యాంగంగా తీసుకురావడం కోసం మనవాదులు ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. అది సమీప భవిష్యత్తులో సాధ్యం కాదని తెలిసి అసహనంతో అమిత్ షా నిండు పార్లమెంటు సాక్షిగా ఆ పార్టీ అసలు రంగు బయట పెట్టారని అన్నారు. కానీ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని అడ్డుకోవడం ఎవరి తరం కాదని స్పష్టం చేశారు. రాజ్యాంగ నిర్మాతను అవమానించిన అమిత్ షాను భర్తను చేయాల్సింది పోయి మోడీ అతని వెనుకేసుకురావడం దుర్మార్గమన్నారు. ఇప్పటికైనా రాజ్యాంగంలో చూపించిన స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం ఈ దేశంలో వెల్లివిరిసే విధంగా ప్రభుత్వ చర్యలు ఉండాలని సూచించారు. లేకుంటే వారికి భవిష్యత్తులో పుట్టగతులు ఉండవని హెచ్చరించారు. తెలంగాణ మాదిగ దండోరా వ్యవస్థాపక అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి దేవుని సతీష్ మాదిగ మాట్లాడుతూ అంబేద్కర్ ప్రవేశపెట్టిన హిందూ కోడ్ బిల్లును, ఆయనకు భారతరత్న ఇచ్చిన విపి సింగ్ ప్రభుత్వాన్ని బిజెపి వ్యతిరేకించిందని గుర్తు చేశారు. అసమానతల హిందూ వ్యవస్థను సంస్కరించేందుకు అంబేద్కర్ జీవితాంతం కృషి చేశారని తెలిపారు. అంబేద్కర్ ఆలోచన విధానం ప్రజలకు అర్థమైతే మనువాదానికి సమాధి అవుతుందన్నారు. ఆ భయంతోనే బిజెపి నాయకులు ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. కానీ అంబేద్కర్ వారికి అందనంత ఎత్తుకు ఎదిగారని, బిజెపి కుట్రలు పటాపంచలయ్యే రోజులు దగ్గర పడ్డాయని అన్నారు. అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ఇంటింటికి తీసుకుపోయే బాధ్యతను యువత భుజాలపై వేసుకోవాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ ను విమర్శించిన అమిత్ షాకు ఒక్క నిమిషం కూడా పార్లమెంట్లో ఉండే హక్కు లేదని అన్నారు. తెలంగాణ ప్రోగ్రెషన్ యూత్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు నగేష్ సతీష్ కుమార్ మాట్లాడుతూ మనవాదులు అధికార మదంతో మాట్లాడుతున్నారని విమర్శించారు. ఇలాంటి వారికి బుద్ధి చెప్పేందుకు గ్రామ గ్రామాన యువతను చైతన్య పరచనున్నట్లు స్పష్టం చేశారు. రాజ్యాంగాన్ని వ్యతిరేకించిన వారంతా కాలగర్భంలో కలిశారని, ఎప్పటికైనా రాజ్యాంగమే ఈ దేశానికి దిశా దశ చూపిస్తుందని అన్నారు. ఒంటి చేత్తో రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ ను విమర్శిస్తే సహించమని హెచ్చరించారు. ఈ దేశంలో మత, కుల చాంధసవాదాన్ని రెచ్చగొడుతూ, విద్వేషాలకు ఆజ్యం పోసిన వీర సావర్కర్ విధానాలను దేశ ప్రజలు అంగీకరించరనే విషయాన్ని కేంద్ర ప్రభుత్వ పెద్దలు గమనించాలన్నారు. బిజెపి కుట్రలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఈ దేశంలో సమసమాజ నిర్మాణం కోసం ప్రయత్నం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రోగ్రెసివ్ యూత్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసన్న కుమార్, కార్యనిర్వాక కార్యదర్శి నర్సింగరావు, వివిధ ప్రజా సంఘాల నాయకులు మోజెస్, జగన్, శంకర్, శ్రీరామ్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప సేవలో శ్రీరాములు అందెల



**మహేశ్వరం, డిసెంబర్ 28 (నినాదం న్యూస్):** మహేశ్వరం నియోజకవర్గ బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్ గ్రామంలో అశోక్ గురు స్వామి గారి ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి జనగే శ్రీశైలం యాదవ్ గారి అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహోత్సవంలో లిబిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇన్ చార్జి అందెల శ్రీరాములు యాదవ్ హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరాములు గారు మాట్లాడుతూ ప్రజలపై అయ్యప్ప స్వామి వారి కృప తప్పక ఉంటుందని ప్రజలందరూ సుఖసంతోషులతో జీవించాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి గారు, సహకార బ్యాంకు డైరెక్టర్ తోట ప్రతాప్ రెడ్డి, బిజెపి నాయకులు రవికాంత్ గౌడ్, నర్సింగ్ యాదవ్, బిజెపి మరియు బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు బస్‌పాసులు పంపిణీ



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 29 (నినాదం న్యూస్):** జాతీయ సుపరిపాలన దినోత్సవం సందర్భంగా భారత మాజీ ప్రధాని శ్రీ అటల్ బిహారీ వాజపేయి 100 వ జయంతి వేడుకల సందర్భంగా డిసెంబర్ 25 రోజు దివ్యాంగులకు బస్సు పాసుల కోసం ఈసారి కృష్ణారెడ్డి సొంత డబ్బులు కేటాయించి అప్లై చేయించారు. డిసెంబర్ 29 ఆదివారం బిజేపీ నాయకులు పీసరి కృష్ణారెడ్డి సొంత డబ్బులతో దివ్యాంగుల కోసం బస్సు పాసులు మంజూరు చేయించి బౌరంపేట దివ్యాంగులకు ఆర్టీసీ బస్సు పాసులు పంపిణీ చేశారు. అనంతరం పీసరి కృష్ణారెడ్డి మాట్లాడుతూ బాలమణి కృష్ణారెడ్డి కౌన్సిలర్ గా గెలిచిన గత ఐదు సంవత్సరాల నుండి దివ్యాంగులకు సేవ చేయాలనే ఉద్దేశంతో బౌరంపేట్ గ్రామ పరిధి సుమారు 50 మందికి పైగా సొంతం నిధులతో బస్సు పాసులు పంపిణీ చేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బౌరంపేట బిజెపి నాయకులు పెద్దలు సర్గారి సత్తిరెడ్డి, డి ప్రభాకర్ రెడ్డి, ఆర్ నరసింహ చారి, డి సీతారాం రెడ్డి పాల్గొన్నారు.

## ప్రజలు ఆధ్యాత్మికత అలవరచుకోవాలి



**మహేశ్వరం, డిసెంబర్ 29 (నినాదం న్యూస్):** ఆధ్యాత్మికత ద్వారానే మానసిక ప్రశాంతత సాధ్యమని ప్రతి ఒక్కరు భక్తిని అలవర్చుకోవాలని భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదు చౌహాన్ అన్నారు. ఆదివారం కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం గ్రామపంచాయతీ మైసిగండి పరిధిలోని సింబ ప్యాలెస్ పరిధిలోని అయ్యప్ప స్వాములు జనవరి 3 న శుక్రవారం అయ్యప్ప స్వామి వారి ప్రత్యేక పూజలకు హాజరు కావాలని భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదు చౌహాన్ కు ఆహ్వానం పలికారు. చైర్మన్ సానుకూలంగా స్పందించి అత్యంత వైభవంగా పూజలు నిర్వహించాలని స్వామి స్వామివార్లకు భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదుచౌహాన్ మాట్లాడారు... భక్తులందరూ ఆధ్యాత్మికత ద్వారానే మానసిక ప్రశాంతత సాధ్యమని ప్రతి ఒక్కరు భక్తిశ్రద్ధలతో అలవర్చుకోవాలని అన్నారు. దినదిన అభివృద్ధి మానవులు నిజాయితీగా అన్ని రంగాల్లో రాణించాలన్నారు. స్వామి వారి ఆశీర్వాదంతో భక్తులందరూ భక్తిశ్రద్ధలతో స్వామివారిని పూజించాలన్నారు. రాబోయే తరాలకు అత్యంత వైభవంగా ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భగవాన్ ఫౌండేషన్ ప్రధాన కార్యకర్త కేతావత్ తులసి రామ్ నాయక్, స్వాములు ఎం. రవీందర్ రెడ్డి, జె. హరికిషన్, కే. అశోక్, ఏ. భాస్కర్, పి. ప్రశాంత్, జి. విగ్నేష్, తెలంగాణ స్టేట్ జర్నలిస్టు సింగ్ భక్తులు పెద్దలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మన్మోహన్‌సింగ్ మరణం దేశానికి తీరని లోటు

● జాతీయ అంబేద్కర్ అవార్డు గ్రహీత జగన్ నాయక్



**మహేశ్వరం, డిసెంబర్ 29 ( నినాదం న్యూస్) :** భారతదేశం ఆర్థికంగా క్లిష్ట సమయంలో ఉన్నప్పుడు మాజీ ప్రధాని పి.వి. నర్సింహారావు తెచ్చిన ఆర్థిక సంస్కరణలను అమలు చేయడంలో ఆర్థికరంగ నిపుణుడు పి.వి మనసును గెలిచిన మన్మోహన్ సింగ్ అనేక ఉన్నతశిఖరాలకు చేరుకున్న భరతమాత ముద్దుబిడ్డ భారతప్రధానిగా డాక్టర్, మన్మోహన్ సింగ్ హయాంలోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగింది. మిత భాషి గా అత్యంత సౌమ్యుడి గా జ్ఞానాన్ని సొంతం చేసుకున్న స్థిత ప్రజ్ఞత కలిగిన నేతగా భారత ప్రధానిగా దేశానికి అందించిన సేవలు గొప్పవి 1932 సెప్టెంబర్ 26 న అవిభక్త భరత్ లోని పంజాబ్ రాష్ట్రంలో జన్మించిన మన్మోహన్ సింగ్ 2004 నుండి 2014 వరకు ప్రధానిగా సేవలందించిన మన్మోహన్ సింగ్ దేశాన్ని సుదీర్ఘ కాలం పాలించిన ప్రధానుల్లో ఒకరు 1991 నుంచి 1996 వరకు పి. వి క్యాబినెట్ లో ఆర్థిక మంత్రి ఎన్నో సేవలు అందించి నూతన ఆర్థిక విధానాలను ఆద్యం పోసిన నాయకుడిగా సేవ లందించారని డాక్టర్ జగన్ నాయక్ విస్లావత్ డాక్టర్ అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ జగన్ నాయక్, విస్లావత్ డాక్టర్ అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత తెలంగాణ రాష్ట్ర భారత్ గోర్ బంజారా ఫౌండేషన్ చైర్మన్ అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దలు అభిమానులు కార్యకర్తలు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్‌బాబును కలిసిన సుంకిరెడ్డి



**మహేశ్వరం, డిసెంబర్ 29 (నినాదం న్యూస్) :** టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి శనివారం తెలంగాణ రాష్ట్రఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ఐటీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జైష్ రంజన్తో మర్యాద పూర్వకంగా కలిశారు. ఇటీవల న్యూయార్క్ నగరం లో జరిగిన 1ఎం1బి 8వ ఇంపాక్ట్ సమ్మిట్లో తెలంగాణ రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహించి యునైటెడ్ నేషన్స్ పర్యటనను విజ యవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర ఐటీశాఖ మంత్రి శ్రీధర్ బాబుతో పాటు ఐటీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జైష్ రంజన్తో సచివాలయంలో భేటీ అయినట్లు టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పనే ధ్యేయంగా కల్వకుర్తి పట్టణంలో టాస్క్ ఆధ్వర్యంలో స్కిల్ సెంటర్ ఏర్పాటు తదితర అంశాలపై వారితో మాట్లాడినట్లు సుంకిరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పెద్దలు అభిమానులు కార్యకర్తలు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన మేయర్






● విజేతలకు బహుమతులు ప్రధానం



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 29 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్ 4వ డివిజన్ సీనియర్ నాయకులు సురేంద్ర కుమార్ యాదవ్, సభ్యుల ఆద్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాల వేడుకలలో మేయర్ కొలను నీలా గోపాల్ రెడ్డి ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన రంగోలి(ముగ్గుల) పోటీలు,పెయింటింగ్,డ్రాయింగ్ వంటి పోటీలలో గెలుపొందిన విజేతలకు మేయర్ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ముందస్తుగా సంక్రాంతి సంబరాల కార్యక్రమాన్ని నిర్వహించిన వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులకు అభినందనలు తెలుపుతూ అందరికీ ముందస్తు నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ సీనియర్ నాయకులు, సభ్యులు సుబ్బు,చంద్ర శేఖర్,శివ కుమార్,మహమ్మద్,మహేశ్వర్ రెడ్డి,వెంకట్ రావు,చంద్ర శేఖర్,ప్రతాప్ రెడ్డి, అంజద్,ఆంజనేయ వర్మ,భాస్కర్,శ్రీధర్,స్థానిక డివిజన్ ఆయా కాలనీ వాసులు,మహిళలు చిన్నారులు ఇతర ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పడిపూజలో పాల్గొన్న కార్పోరేటర్



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 29 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రావినారాయణ రెడ్డి నగర్ ఈస్ట్ విశ్వకర్మ సోదరుడు అధ్యక్షులు సింహాద్రి జోగారావు కుమారుడు సింహాద్రి శ్రావణ్ గురు స్వామి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ ప్రారంభ ఉత్సవంలో సోమేశ్ గురుస్వామి పూజా కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి గురు స్వామి, నాగేష్ గురుస్వామి, జగదీష్ గురుస్వామి, కాలనీ అధ్యక్షులు బి.నారాయణ,, జిల్లా మోర్చా ఉపాధ్యక్షులు లకోజి మురళి కృష్ణ, భాస్కర్, మహేందర్, చిన్న మురళి, రాంబాబు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ స్కూల్‌లో టెన్త్, ఇంటర్ కోర్సులలో ప్రవేశానికి నేడు లాస్ట్ డేట్





**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 29 (నినాదం న్యూస్):** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దూలపల్లి తెలంగాణా ఓపెన్ స్కూల్ సొసైటీ రాష్ట్ర - కో ఆర్డినేటర్ పద్మశ్రీ, మేడ్చల్ జిల్లా - కోఆర్డినేటర్ సత్యనారాయణ ఆదివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దూలపల్లి లో ఓపెన్ స్కూల్ తరగతులను పరిశీలించారు. విద్యార్థులు దూర విద్యా విధానంలో పదవ, ఇంటర్మీడియట్ కోర్సు లను పూర్తి చేయడానికి తెలంగాణ ఓపెన్ స్కూల్ ద్వారా అవకాశంను ప్రభుత్వం కల్పించింది. ఓపెన్ స్కూల్ లో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవడానికి డిసెంబర్ 30 వరకు సమయం ఉన్నదని వారు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో స్థానిక జిల్లా పరిషత్ దూలపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కో ఆర్డినేటర్ యన్ బ్రహ్మ చారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాములుపై దాడికి సిఐటియు నిరసన



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 29 (నినాదం న్యూస్):** సిఐటియు కుతుబుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో సూరారం డివిజన్ షాపూర్ నగర్ లో గెజిటెడ్ హెడ్మాస్టర్ రాములు పై మతోన్మాదుల దాడిని ఖండిస్తూ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎర్ర అశోక్, కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి ఈ దేవదానం పాల్గొని మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగుడా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ హెడ్మాస్టర్ ( జి హెచ్ ఎం ) కంబలపల్లి రాములు విధులు నిర్వహిస్తున్న సమయంలో తొమ్మిదవ తరగతి చదువుతున్న అయ్యప్ప మాల లో ఉన్న అబ్బాయికి ప్రధానోపాధ్యాయుడు కాలు తగిలించాడని హెడ్మాస్టర్ పై మతోన్మాదులు భౌతిక దాడి చేయడం అమానుస చర్య అని పేర్కొన్నారు. మాలలో ఉన్న 9వ తరగతి విద్యార్థి కాళ్ళు మొక్కించడం చూస్తే సమాజము తలదించుకునే పరిస్థితులు ఉత్పన్నమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దైవం కంటే గురువు గొప్పవాడనే మన సంస్కృతి ఎటు పోతుందో గమనించాలని, మతం ముసుగులో ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా చూడాలని మతోన్మాదులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కుత్బుల్లాపూర్ మండల అధ్యక్షులు కీలుకాని లక్ష్మణ్, కే శీను, డి కరుణాకర్, బి, నర్సింలు, కే, బీరయ్య, గోపాల్, మధు, షఫీ, ఖలీల్, తదితరులు పాల్గొన్నారు.

## కాలనీ సమస్యలు పరిష్కరించాలి

● సొంటిరెడ్డి పున్నారెడ్డిని కలిసిన లెనిన్‌నగర్ కాలనీవాసులు



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 29 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం 125 డివిజన్ లెనిన్ నగర్ కాలనీవాసులు కాలనీ సమస్యలను పరిష్కరించాలని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి కాలనీ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా సొంటిరెడ్డి పున్నారెడ్డి మాట్లాడుతూ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి త్వరితగతిన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు అరవింద్ కమల్, రాజ్ కుమార్, లాల్ బాబు గిరి సుజిత్ కౌ సామి,దీపక్ గిరి, దంజిగిరి, రంజిత్ , మున్నాస, విజయ్ చవాన్, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, పవన్, మర్లింగ తదితరులు పాల్గొన్నారు.

## మేయర్ పారిజాతకు ఘన సన్మానం



**మహేశ్వరం, డిసెంబర్ 29 (నినాదం న్యూస్):** మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ లో 31 వ డివిజన్ బాలాజీ నగర్ లో చౌహన్ ఆసుపత్రి బాలాపూర్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహ రెడ్డి వైద్య అధికారులు సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి ఆమెకు పూల బొకే అందజేస్తూ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పేద ప్రజలకు అండగా ఉంది సేవలు అందించడం అభినందనీయమన్నారు. మన సేవలు ప్రపంచ దేశానికే ఆదర్శనీయమన్నారు. స్థానిక సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలకు కోరారు. ఈ కార్యక్రమంలో లక్ష్మారెడ్డి, డా.ఉదయ్ చౌహన్, డా.వినయ్ చౌహన్, డా.భాగ్యలక్ష్మి, డా.గాయత్రి చౌహన్, మేనేజర్ శ్రీకాంత్ సిబ్బంది కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా పత్రాజీ ధ్యానయోగ వేడుకలు



**మహేశ్వరం, డిసెంబర్ 29 (నినాదం న్యూస్):** కడ్తాల్‌లోని కైలాసపురి మహేశ్వర మహా పిరమిడ్‌లో పత్రీజీ ధ్యాన మహా యాగం అత్యంత వైభవంగా జరుగుతోంది. యాగంలో 9వ రోజు డిసెంబర్ 29న నిర్వహించిన యోగా, వేదపఠనం, సంగీత నాథ ధ్యానం కార్యక్రమాలు ధ్యానులను బాగా ఆకట్టుకుంటున్నాయి. ఈ కార్యక్రమంలో విశేష సంఖ్యలో ధ్యానులు పాల్గొని ఎంతో ఉత్సాహంగా ధ్యాన సాధన చేసి నృత్యాలు చేసి సందడి చేసారు.

## ఘనంగా ప్రపంచ మాదిగల దినోత్సవం



**జమ్మికుంట, డిసెంబర్ 29 (నినాదం న్యూస్) :** ప్రపంచ మాదిగ దినోత్సవం సందర్భంగా హుజురాబాద్ అంబేద్కర్ విగ్రహం దగ్గర మాదిగ మేధావుల ఫోరం ఆధ్వర్యంలో ప్రపంచ మాదిగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఫోరం నాయకులు మాదిగ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఫోరం నాయకులు మాట్లాడుతూ భారతదేశంలో అత్యధికంగా 22 కోట్ల జనాభా కలిగిన ఏకైక జాతి మాదిగలని కావున మాదిగలకు జనాభా దామాషా ప్రకారం విద్యా, ఉద్యోగ, రాజకీయ అవకాశాలు దక్కాలని నాయకులు డిమాండ్ చేశారు. మాదిగల జనాభా దామాషా ప్రకారం తెలంగాణ రాష్ట్రం లో ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలు చేసి మాదిగలకు 10 శాతం రిజర్వేషన్లను కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు, బాలింతలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాదిగ మేధావుల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల రత్నం, హుజురాబాద్ డివిజన్ మాదిగ మేధావుల ఫోరం ప్రధాన కార్యదర్శి రొంటాల సుమన్ మరియు ఫోరం నేతలు, బొడిగ మల్లయ్య, తునికి సమ్మయ్య, మట్టెడ ప్రకాష్, వేల్పుల ప్రభాకర్, డాక్టర్ తడికమల్ల శేఖర్, మోరే సతీష్ , రాం రాజేశ్వర్, రాం సారయ్య, మేకల మల్లేష్, అంబాల రవీందర్, ఇమ్మడి కమలాకర్ , రుద్రారపు రవి తేజ, మానేటి సంపత్, గాజుల సంపత్, మొలుగూరి కొమురయ్య, బొడ్డు ఐలయ్య, అరికిళ్ళ ఐలయ్య పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కి కొవ్వత్తులతో నివాళులు




**జమ్మికుంట, డిసెంబర్ 29 (నినాదం న్యూస్):** భారత మాజీ ప్రధానమంత్రి ఆర్థిక సంస్కరణల పితామహులు దివంగత నేత డా. మన్మోహన్ సింగ్ అకాల మరణానికి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ హుజురాబాద్ మండలం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పంజాల అరవింద్ గౌడ్ ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ నిర్వహించి నివాళులు అరిపించడం జరిగింది.. ఈ సందర్భంగా అరవింద్ మాట్లాడుతూ డాక్టర్ మన్మోహన్ సింగ్ భారత ఆర్థిక వ్యవస్థకు బలమైన పునాదులు వేసి, దేశాన్ని ప్రగతిపథంలో నడిపించిన మహనీయ నేత అని కొనియాడారు. ఆయన సారథ్యంలో భారతదేశం ఆర్థిక స్వావలంబనతో పాటు ప్రపంచ వాణిజ్యంలో కీలకమైన స్థానం పొందినది అని తెలిపారు."నాయకత్వం అనేది పదవిని కాదు, బాధ్యతను సూచిస్తుందని ప్రజల కోసం పనిచేయడం నా ధర్మం నా కర్తవ్యము అని నమ్మిన వ్యక్తి డాక్టర్ మన్మోహన్ సింగ్ అని కొనియాడారు.ఈ కార్యక్రమం జిల్లా యువజన ప్రధాన కార్యదర్శులు పర్లపెల్లి నాగరాజు, సజ్జు, ఎన్ ఎస్ యు ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఇమ్రాన్ హుజురాబాద్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శులు శనిగారం తరుణ్ కుమార్, మార్క సురేందర్, నరేష్, సందీప్,నవీన్. మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మేకల రాజుకుమార్, సందీప్,చల్లురి విష్ణువర్ధన్ ప్రధాన కార్యదర్శి పంజాల రాజు గౌడ్ మరియు యువజన కాంగ్రెస్ నాయకులు శివమణి , మధుకర్, రావుల సురేందర్, గణేష్, సంపత్, వంశీ, కృష్ణంరాజు, అక్లేష్, రాజు, సందీప్, బన్నీ , మనోజ్ , రామిజ్ , నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఈత వనం తొలగించిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి


### -ఎక్సైజ్ సీఐకి ఫిర్యాదు చేసిన మడిపల్లి గౌడ కులస్తులు

**జమ్మికుంట,డిసెంబర్ 28,(నినాదం న్యూస్):**



జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలోని గౌడ కులస్తుల కుటుంబ పోషణకు ఆధారమైన ఈత వనం ను గూడెం గ్రామానికి చెందిన ఆకుల కొమురయ్య అనే వ్యక్తి జెసిబి ద్వారా 150 నుండి 200 వరకు ఈత వనాన్ని పూర్తిగా తొలగించిన వ్యక్తిపై చట్టరీత్య కఠిన చర్యలు తీసుకోవాలని గౌడ కులస్తులు ఎక్సైజ్ సీఐ కి ఫిర్యాదు చేశారు.. గీత వృత్తిని నమ్ముకున్న తమకు ఎంతోకాలంగా పెంచుకున్న ఈత వనాన్ని తొలగించిన వారిపై చర్యలు తీసుకొని గౌడ కులస్తులకు తగిన నష్టపరిహారం చెల్లించే విధంగా సహకరించాలని ఈ సందర్భంగా కోరారు.. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు ఒల్లాల రాజు గౌడ సంఘ సభ్యులు కిరణ్, శ్రీనివాస్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా నేతన్న విగ్రహ ప్రథమ వార్షికోత్సవం



**జమ్మికుంట, డిసెంబర్ 29 (నినాదం న్యూస్) :** హుజురాబాద్ మండలం శాలపల్లి గ్రామానికి చెందిన శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి సంఘం అధ్యక్షులు వేముల రమేష్ ఆధ్వర్యంలో పద్మశాలి నేతన్న విగ్రహ ప్రథమ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా నేతన్న విగ్రహానికి పూలమాలలు వేసి స్వీట్లు పంచిపెట్టారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి హుజూరాబాద్ మండలం పద్మశాలి సంఘం అధ్యక్షులు సంగెం సత్యనారాయణ మాట్లాడుతూ శాలపల్లి గ్రామ కుల బంధువులు ఏకతాటిపైకి వచ్చి ఇలాంటి నేతన్న విగ్రహాన్ని నెలకొల్పడం ప్రథమ వార్షికోత్సవాన్ని నిర్వహించడం చాలా అభినందనీయమని పేర్కొన్నారు మునుముందు శాలపల్లి గ్రామ కుల బాంధవులు పద్మశాలి సమాజానికి మేల్కొల్పే విధంగా ఇలాంటి కార్యక్రమాలు చేస్తూ మిగతా గ్రామాలకు మండలాలకు జిల్లాలకు రాష్ట్ర పెద్దలను కూడా ఆలోచించే విధంగా పద్మశాలి సమాజం తరఫున చేయాలని వీరికి ఆ భక్త మార్కండేయని ఆశీస్సులు అనుగ్రహం ఎల్లవేళలా ఉండాలని కోరుతూ శాలపల్లి పద్మశాలి సంఘానికి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమానికి పద్మశాలి కుల బాంధవులు అధిక సంఖ్యలో హాజరైనారు. ఈ సందర్భంగా టిఆర్పిఎస్ జిల్లా కో కన్వీనర్ చిలుక మారి శ్రీనివాస్ హుజరాబాద్ మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు సంగెం సత్యనారాయణ , చెల్పూర్ గ్రామ పద్మశాలి సంఘం అధ్యక్షులు ఆడెపు సమ్మయ్య, రంగాపూర్ గ్రామ పద్మశాలి సంఘం అధ్యక్షులు కొక్కుల సమ్మయ్య పద్మశాలి చేనేత సహకార సంఘం గౌరవ సభ్యులు గుండేటి దేవయ్య, తో పాటు కుల బంధువులను శాలువాతో సన్మానించి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పద్మశాలి కుల బంధువులు పాల్గొన్నారు

## 3న బీసీల సభను జయప్రదం చెయ్యాలి

### -బిఆర్ఎస్ ఏంఎల్సి కల్వకుంట్ల కవిత



**కరీంనగర్, డిసెంబర్ 29 (నినాదం న్యూస్ ):** ఎమ్మెల్సీ కవితను మర్యాద పూర్వకంగా కలిసిన రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్, బిసి కులాల ఐక్యవేదిక రాష్ట్ర నాయకులు గుంజ పడుగు హరిప్రసాద్, ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తేజ్ దీప్ రెడ్డి లు కలిసినారు. నిజా మాబాద్ పర్యటన విచ్చేసిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ను వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ, జనవరి మూడవ తారీకు నాడు సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద బిసి కులాలలో బిసి కుల సంఘాల నాయకులతో సభ ను ఎర్పాటు చేయడం జరిగిందని ఆ సభ ను బిసిలు పెద్దఎత్తున తరలివచ్చి విజయవంత చెయ్యాలని కవిత పిలుపును ఇవ్వడం జరిగింది.

# అన్ని వర్గాల పట్టభద్రులకు అందుబాటులో ఉంటా

- నిరుద్యోగ రూపకల్పనలో ముందుటా
- మంచిర్యాల పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి



**కరీంనగర్, డిసెంబర్ 29(నినాదం న్యూస్ ):** రాబోయే రోజుల్లో అన్ని వర్గాల పట్టభద్రులకు అందుబాటులో ఉండి నిరుద్యోగ యువతకు ఉద్యోగ రూపకల్పనలో తన వంతుగా కృషి చేస్తానని పట్టభద్రులు ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు.. ఆదివారం మంచిర్యాల పట్టణంలో జిల్లాస్థాయి పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనం అంగరంగ వైభవంగా జరిగింది.. ఈ కార్యక్రమానికి ప్రైవేటు ఉపాధ్యాయులు ప్రభుత్వ ఉద్యోగులు బ్యాంకు ఉద్యోగులు ఇన్సూరెన్స్ ఉద్యోగులు మెడికల్ రిప్రజెంటివ్స్,మైన్స్ లో పని చేసే పట్టభద్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీటెక్ , ఎంటెక్ చదువుకున్న 70 శాతం మంది యువత సింగరేణి మైన్స్ లో పనిచేస్తున్నట్టు తన దృష్టికి వచ్చిందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన జాబ్ క్యాలెండర్ అమలును తూచా తప్పకుండా అమలు చేస్తానని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే 50 వేల ఉద్యోగాలు ఇచ్చిందని..ఈ ప్రక్రియ ఆరంభ శూరత్వం కాకుండా మిగతా నాలుగు సంవత్సరాలు కూడా అదే విధంగా ఉద్యోగ రూపకల్పనలో ముందుండాలని ఆకాంక్షించారు.. నిరుద్యోగ యువతకు అండగా ఉండేందుకే ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నట్టు వెల్లడించారు.ప్రైవేటు జూనియర్ డిగ్రీ పీజీ కళాశాల యాజమాన్యాలకు ప్రభుత్వం నుండి రావలసిన ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను ఇప్పించేందుకు తన వంతుగా కృషి చేస్తానని యాజమాన్యాలు మూడోసారి సమ్మె చేయడానికి పావులు కదుపుతున్నారని అన్నారు .గత 15 రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు ఉద్యోగ భద్రత తో కూడిన మినిమం పే స్కేల్ అమలుతో పాటు వారి ఉద్యోగాలను రెగ్యులరైజేషన్ చేయాలని సమ్మె చేస్తున్నారని ఉట్నూర్ లో ఐటీడీఏ ఉద్యోగులు సమ్మె చేస్తున్నారని ప్రభుత్వం స్పందించి ఎస్-ఎస్ఏ,ఐటీడిఏ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో సమ్మెలు మంచి పరిణామం కాదని ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకొని కస్తూర్బా టీచర్ల సమ్మె విరమించి విధుల్లో హాజరయ్యే విధంగా ఏదైనా హామీ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న లైబ్రరీలను బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. అన్ని గ్రంథాలయాలు మౌలిక సదుపాయాలతో పాటు ప్రభుత్వ పక్షాన మధ్యాహ్న భోజనం ఏర్పాటుకు కృషి చేస్తారని అన్నారు.. బీసీ ఎస్సీ ఎస్టీ స్టడీ సర్కిల్లో ఫుల్ టైం ఎంప్లాయిస్ మరియు ట్రైనర్స్ ను నియమించి నిరంతరం ట్రైనింగ్ ఇచ్చే విధంగా కృషి చేయాలని అన్నారు.. వివిఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కరీంనగర్ టీఎన్జీవో ఫంక్షన్ హాల్ లో 450 మంది బిఈడి పూర్తి చేసుకున్న నిరుద్యోగ యువతి యువకులకు టెట్ కోచింగ్ ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు.రాబోయే పట్టణ భద్రుల ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# డాక్టర్ జీడి అంకుస్ చూపు సజీవం

- నేత్రదానంతో ఇద్దరి అంధుల జీవితాల్లో వెలుగు
- కుటుంబ సభ్యులను అభినందించిన సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు
- నేత్రాలను సేకరించిన ఎల్‌విపి టెక్నీషియన్ రాజేంద్రప్రసాద్



**జమ్మికుంట, డిసెంబర్ 29 (నినాదం న్యూస్) :** జమ్మికుంట పట్టణానికి చెందిన డాక్టర్ జీడి అంకుష్ గుండె పోటుతో ఆదివారం మృతిచెందగా డాక్టర్ సన్నిహితులు కిరణ్ సమాచారం మేరకు వంగల రమేష్ , రావికంటి రాజు (కౌన్సిలర్) యోగ గురువు నరహరి అంకుస్ కుటుంబ సభ్యులకు నేత్రదానంపై వారి కుటుంబ సభ్యులకు అవగాహనకల్పించగా కుటుంబ సభ్యులు ఒప్పుకోవడంతో యోగా గురువు సదాశయ ఫౌండేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మచ్చ గిరి నరహరి ఆధ్వర్యంలోలి, వరంగల్ ఎల్వి ప్రసాద్ టెక్నీషియన్ రాజేంద్ర ప్రసాద్ సహకారంతో నేత్ర సేకరణ చేసి హైదరాబాద్ ఎల్ వి ప్రసాద్ ఐ బ్యాంక్ పంపడం జరిగింది. తాను మృతి చెందిన ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన మృతుడి భార్య కటుకూరి స్వరూప, కుమారుడు సందీప్, కూతుర్లు శిల్పా, రుతీష సహకరించిన వంగల రమేష్ (జిరాక్స్) గర్రెపల్లి వెంకటేశ్వర్లు చిదురాల శ్రీనివాసు, చిటికెశి శివనందయ్య, కిరణ్‌కు బంధుమిత్రులకు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ , జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి ,జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి,ముఖ్య సలహాదారులు నూక రమేష్, గౌరవ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి,ప్రచార కార్యదర్శి వాసు కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు నరహరి లగిశెట్టి చంద్రమౌళి, బంధు మిత్రులు అభినందనలు ధన్యవాదాలు తెలిపారు.

### డాక్టర్ అంకూస్ మరణం పేద ప్రజలకు తీరని లోటు



జమ్మికుంట ప్రాంతంలోని నిరుపేదలకు విశేష సేవలను అందించి ఆదివారం ఉదయం గుండెపోటుతో డాక్టర్ అంకుష్ మరణించడం అత్యంత బాధాకరమని దళిత నాయకులు అన్నారు. పేదల వైద్యుడిగా పేరుపొందిన డాక్టర్ అంకుష్ ఈ చుట్టుపక్కల ప్రాంతాలలో అందరికీ సుపరిచితుడే. జమ్మికుంట ప్రభుత్వ హాస్పిటల్లో తన వైద్య సేవలను అందించాడని రిటైర్మెంట్ అయిన తర్వాత కూడా ఎంతోమందికి తాను వైద్యం అందించి సహాయం చేశాడని వారు అన్నారు. అనంతరం డాక్టర్ అంకుస్ పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా అంకుస్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎంఎస్పి తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ ఇంజం వెంకటస్వామి రుద్రారపు రామచంద్రం , తునికి వసంత్,వెయ్యి గొంతులు లక్ష డప్పులు మహా ప్రదర్శన నిర్వహణ కమిటీ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ రామంచ భారత్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అంబాల ప్రభు తదితరులు పాల్గొన్నారు.

# అతి త్వరలో జర్నలిస్టు ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారం



**కరీంనగర్, డిసెంబర్ 29(నినాదం న్యూస్):** టియుడబ్ల్యూజె (ఐజెయు) కరీంనగర్ జిల్లా శాఖ కార్యవర్గ సమావేశాన్ని స్థానిక ప్రెస్ భవన్ లో జిల్లా అధ్యక్షులు గాండ్ల శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జాతీయ కార్యవర్గ సభ్యులు నగునూరి శేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, సంవత్సర కాలంగా కరీంనగర్, హుజురాబాద్ జర్నలిస్టుల ఇళ్ల స్థలాల పై నెలకొన్న సమస్య పరిష్కారానికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఇందుకోసం జిల్లా శాఖ ప్రత్యేక ప్రణాళిక రూపొందించు కోవాలని చెప్పారు. కరీంనగర్ పట్టణంలో ఇళ్ల పట్టాలు పొందిన జర్నలిస్టులు, పొందవలసిన జర్నలిస్టులు సమిష్టిగా కృషి చేస్తే సమస్య సులభంగా పరిష్కారం అవుతుందని అన్నారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల పరిష్కారానికి మంత్రి పొన్నం ప్రభాకర్ సుముఖంగా ఉన్నట్లు చెప్పారు. యూనియన్ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించకూడదని హెచ్చరించారు. అనంతరం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎలగందుల రవీందర్ మాట్లాడుతూ, త్వరలోనే కరీంనగర్, హుజురాబాద్ జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇళ్ల స్థలాలు రాని జర్నలిస్టుల పక్షాన జిల్లా కమిటీ పోరాటం చేయాలని స్పష్టం చేశారు. వీటితోపాటు జిల్లా కార్యవర్గ సమావేశంలో ప్రధాన ఎజెండాగా పెట్టుకున్న అంశాలు జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు, జర్నలిస్టుల ప్రమాద బీమా, హెల్త్ కార్డులు, శిక్షణ తరగతులు, సబ్ కమిటీలపై సుదీర్ఘంగా చర్చ జరిగింది. సభ్యులు పలు కీలక సూచనలు చేశారు. అనంతరం పలు ముఖ్యమైన తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదం తోపాటు సబ్ కమిటీలను నియమించినట్లు అధ్యక్ష, కార్యదర్శులు గాండ్ల శ్రీనివాస్ కొయ్యడ చంద్రశేఖర్ లు వెల్లడించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎలగందుల రవీందర్, జాతీయ కౌన్సిల్ సభ్యులు జానంపేట మారుతి, రాష్ట్ర నాయకులు బల్మూరి విజయసింహారావు, నర్సింగోజు మహేంద్ర చారి, ఒంటెల కృష్ణ, ఈద మధుకర్ రెడ్డి, మార్త ప్రకాష్, సయ్యద్ ఇమామ్, కోశాధికారి గాజుల వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులు గాండ్ల సంపత్, ఎండి సుకూర్, ఏ శైలేందర్ రెడ్డి, జాయింట్ సెక్రటరీలు దాడి సంపత్, పోలు సంపత్, జిల్లా కార్యవర్గ సభ్యులు జన్నారం శ్రీనివాస్, డి రాజశేఖర్, సిరిసిల్ల అనిల్ కుమార్, డి కుమారస్వామి, బి తిరుపతి, మోసిన్ మొయినుద్దీన్, బి పరుశురాం గౌడ్, నర్సింగం, చేతన్ క్రాంతి, కె రఘు, మహమ్మద్ రఫీ, కె గంగరాజు, ఎస్ రాజిరెడ్డి లు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తా

### రాష్ట్ర అధ్యక్షులు మునగాల మణిపాల్ రెడ్డి



**కరీంనగర్, డిసెంబర్ 29(నినాదం న్యూస్ ):** తెలంగాణ టీచర్స్ యూనియన్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం రాష్ట్ర సంఘ అధ్యక్షులు మునగాల మణిపాల్ రెడ్డి అధ్యక్షతన ఆదివారం రోజున తోట రాములు ఫంక్షన్ హాల్ కరీంనగర్ లో జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర సంఘ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఏరుకొండ నరసింహస్వామితో పాటు 33 జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సీనియర్ కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంఘ ప్రధాన కార్యదర్శి ఏరుకొండ నరసింహస్వామి ప్రధాన కార్యదర్శి నివేదిక ప్రవేశపెట్టాగా సభ్యులందరూ కరతాలధ్వనులతో ఆమోదించారు.ఈ సందర్భంగా రాష్ట్ర సంఘ అధ్యక్షులు మునగాల మణిపాల్ రెడ్డి మాట్లాడుతూ,గత దశాబ్ద కాలంగా అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయ,విద్యారంగ సమస్యలన్నింటినీ పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు.తెలంగాణ రాష్ట్రంలో జూలై 2023 నుండి అమలు కావలసిన పి.ఆర్.సి ఇప్పటికీ 18 మాసాలు ఆలస్యం అయిందని వెంటనే పిఆర్సి కమిటీ నుండి నివేదిక తెప్పించుకొని పెండింగ్లో ఉన్న నాలుగు డిఏలలో కనీసం రెండు డిఏలను ప్రకటించడంతోపాటు పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా 42% ఫిట్మెంట్ ప్రకటించి పిఆర్సీ అమలుపరచాలని అన్నారు.గత 20 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న సమగ్రశిక్ష ఉద్యోగుల డిమాండ్ల పై ప్రభుత్వం స్పందించాలని వెంటనే చర్చలకు పిలిచి వారి సమస్యలను పరిష్కరించాలని అన్నారు. అనంతరం రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. రాష్ట్ర సంఘ అధ్యక్షులుగా మునగాల మణిపాల్ రెడ్డి, రాష్ట్ర సంఘ ప్రధాన కార్యదర్శిగా ప్రస్తుత కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షులు పోలంపెల్లి ఆదర్శన్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ అపరిస్కృతంగా ఉన్న ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను ప్రభుత్వం దృష్టికి వెళ్లి పరిష్కారం అయ్యేలా తెలంగాణ టీచర్స్ యూనియన్ రాష్ట్ర సంఘ పక్షాన కృషి చేస్తామని, ఉపాధ్యాయులందరికీ అందుబాటులో ఉంటూ సేవలందిస్తామని, తమపై విశ్వాసముంచి రాష్ట్ర సంఘ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా అవకాశాన్ని కల్పించినందుకు 33 జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులకు,సీనియర్ కార్యకర్తలకు ప్రాథమిక సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా శాఖ అధ్యక్షులు పటోళ్ల బలవంత్ రెడ్డి, ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు సోగల సుదర్శన్, మహబూబ్ నగర్ జిల్లా శాఖ అధ్యక్షులు జుర్రు నారాయణ,పెద్దపెల్లి జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కనుమల్ల రవికుమార్, మహమ్మద్ మన్సూర్,కరీంనగర్ జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి గంప చంద్రశేఖర్, కామారెడ్డి జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎండి. ముజీబుద్దీన్ మరియు కాంబ్లి గోపాల్,మోహన్, పాల్గొన్నారు.

## అపర భద్రాద్రిలో కోటి గోటి తలంబ్రాలకు శ్రీకారం

### -ఆలయానికి వడ్లను అందించిన రామదాసు తిరుపతి



**జమ్మికుంట, డిసెంబర్ 29 (నినాదం న్యూస్) :** అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లంతకుంట లోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానానికి భూపాలపల్లి జిల్లా అడవి చిలుకూరు గ్రామానికి చెందిన రామదాసు తిరుపతి తన పొలంలో పండించిన వడ్లను తలంబ్రాల కొరకు అందించారు. ఆదివారం ఆలయ కానీ నిర్వహణ అధికారికి ఆ వడ్లను అందించారు. రామదాసు తిరుపతి అందించిన అ వడ్లను శ్రీ రాజరాజేశ్వర సేవాసమితి జమ్మికుంట సభ్యులు స్వీకరించి ఆ వడ్లను చేతి గోటి తో ఒలవ దానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే శ్రీరామనవమికి భద్రాచలంలో జరిగే శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణానికి ప్రతి సంవత్సరం గోటితో ఒలిచిన తలంబ్రాలను పంపించడం జరుగుతుందని అందులో భాగంగానే అపర భద్రాద్రిగా పేరుగాంచిన శ్రీ ఇల్లంతకుంట రామచంద్ర స్వామి దేవస్థానంలో వడ్లను అందించడం జరిగిందని తెలిపారు. ఎంతో పవిత్రంగా ఆ వడ్లను గోటితో ఒలిచి రాములోరి కళ్యాణానికి అందించాలని శ్రీ రాజరాజేశ్వర సేవాసమితి సభ్యులను కోరారు. నియమ నిష్ట లతో పవిత్రంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శ్రీ రాజరాజేశ్వర సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు

### -జమ్మికుంట రూరల్ సీఐ కిషోర్



**జమ్మికుంట, డిసెంబర్ 29 (నినాదం న్యూస్):** వీణవంక మండల కేంద్రంలో మంగళవారం రానున్న డిసెంబర్ 31, న్యూ ఇయర్ వేడుకలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని జమ్మికుంట రూరల్ సిఐ కే కిషోర్ ఒక ప్రకటనలో తెలిపారు. వీణవంక పోలీస్ స్టేషన్ పరిధిలో వీణవంక ఎస్ఐ తోట తిరుపతి పోలీస్ సిబ్బంది సహకారంతో ఆదివారం సాయంత్రం బస్టాండ్ సమీపంలో వాహనాల ముమ్మర తనిఖీలు చేపట్టారు. వాహనదారులకు బ్రీతింగ్ అనలైజర్ ( డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టు ) చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకలు కుటుంబ సభ్యుల సమక్షంలో ఇంటి వద్ద ప్రశాంతంగా జరుపుకోవాలని రోడ్లపైకి వచ్చి కేకులు కట్ చేస్తే కేసులు నమోదు చేస్తామని ఈ విషయంలో ఎవరికీ ఎలాంటి మినహాయింపు లేదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట రూరల్ సిఐ కిషోర్, ఎస్సై తిరుపతి మండల ప్రజల ఉద్దేశించి మాట్లాడుతూ.. డిసెంబర్ 31, న్యూ ఇయర్ వేడుకలను మండల ప్రజలు, యువకులు శాంతియుతంగా జరుపుకోవాలని, వేడుకల సందర్భంగా మద్యం సేవించి, వాహనాలు నడప రాదని, మండల ప్రజలందరూ కుటుంబ సమేతంగా సంతోష సంబరాలతో ఇండ్లలో న్యూ ఇయర్ వేడుకలు జరుపుకోవాలని, ఎవరైనా మద్యం సేవించి, వాహనాలు నడుపుతూ పట్టుబడినట్లైతే జైలుకెళ్లడం ఖాయమని, యువకులు న్యూ ఇయర్ వేడుకలలో మద్యం సేవించరాదని, గొడవలు, అల్లర్లు సృష్టిస్తే, వారిపై చట్టపరమైన కేసులు నమోదు చేసి, జైలుకు పంపడం జరుగుతుందని, యువకులు న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా సరదాలకు పోయి, విద్యార్థులు బంగారు జీవితాలను బలి చేసుకోవద్దని, తల్లిదండ్రుల మాటలను గౌరవించి, కుటుంబ సమేతంగా న్యూ ఇయర్ వేడుకలను ఘనంగా జరుపుకోవాలని సూచించారు.



పిగ్మెంటేషన్.. ఇది చాలా మందిని ఇబ్బంది పెట్టే సమస్యే. ఈ డార్క్ స్పాట్స్ కారణంగా ముఖం అందవిహీనంగా మారుతుంది. చర్మ కణాల్లోని మెలనోసైట్స్ మెలనిన్‌ని ఉత్పత్తి చేస్తాయి. ఇది చర్మానికి రంగునిస్తుంది. అయితే ఇది చర్మంపై అక్కడక్కడా మరీ ఎక్కువగా ఉత్పత్తవడం వల్ల మచ్చలు ఏర్పడుతుంటాయి. సూర్యరశ్మి, హార్మోన్ల మార్పులు, వృద్ధాప్యం, మొటిమల మచ్చలు, మనం వాడే సౌందర్య ఉత్పత్తులు, హెయిర్ కేర్ ప్రొడక్ట్స్ పడకపోయినా పిగ్మెంటేషన్ వచ్చే అవకాశం ఉంది. పిగ్మెంటేషన్ సమస్యను తగ్గించడానికి మార్కెట్లో అనేక బ్యూటీ ఉత్పత్తులు అందుబాటులో ఉంటాయి. అయితే, కొన్ని ఇంటి చిట్కాలు పిగ్మెంటేషన్ సమస్యను సులభంగా, తక్కువ ఖర్చుతో పరిష్కరిస్తాయి. మన వంటగదిలో సులభంగా లభించే బంగాళదుంప మంగు మచ్చలను తగ్గిస్తాయని నిపుణులు అంటున్నారు. బంగాళదుంపలోని విటమిన్లు, మినరల్స్, ఎంజైమ్‌లు డార్క్ స్పాట్స్ తొలగించి, చర్మం తెల్లబడేలా చేస్తాయి. పిగ్మెంటేషన్ ట్రీట్మెంట్ కోసం బంగాళదుంప ఎలా వాడాలో ఈ స్టోరీలో చూద్దాం.?

## బంగాళదుంప ప్యాక్‌తో...

# పిగ్మెంటేషన్ మాయం..!

**బంగాళాదుంప రసం..**
బంగాళాదుంపను తొక్క తీసి బ్లెండర్‌లో వేసి పేస్ట్ కింద చేయండి. ఈ పేస్ట్ నుంచి రసం తీసి కాటన్ బాల్స్‌తో ముఖానికి అప్లై చేసుకోండి. ఆ తర్వాత 20 నిమిషాల పాటు ఆరనిచ్చి చల్లటి నీటితో ముఖాన్ని శుభ్రం చేసుకోండి. ప్రతి రోజూ ఇలా చేస్తే.. పిగ్మెంటేషన్ సమస్య త్వరగా తగ్గుతుంది.

**బంగాళదుంపు ముక్కలతో..**
బంగాళదుంపు చెక్కు తీసి.. సన్నగా గుండ్రంగా కట్ చేసుకోవాలి. బంగాళాదుంప ముక్కలను మీ చర్మంలోని ప్రభావిత ప్రాంతాలపై కొన్ని నిమిషాల పాటు సున్నితంగా రుద్దండి. ఆ తర్వాత 15 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. మంచి రిజల్ట్స్ కోసం వారానికి రెండు సార్లు ఇలా చేయాలి.

**బంగాళాదుంప, నిమ్మరసం...**
బంగాళాదుంప చెక్కు తీసి బ్లెండర్‌లో వేసి పేస్ట్ చేయండి. ఆ తర్వాత దాని నుంచి రసం తీయండి. ఆ తర్వాత బంగాళదుంప రసంలో నిమ్మరసం పిండండి. దీన్ని బాగా మిక్స్ చేసి ఈ రసాన్ని ప్రభావిత ప్రాంతాలపై అప్లై చేయండి. దీన్ని 15-20 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వాత నీటితో శుభ్రం చేసుకోండి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే.. పిగ్మెంటేషన్ తర్వగా తగ్గుతుంది.

**బంగాళదుంప, తేనె ప్యాక్...**
బంగాళదుంపను ఉడకబెట్టి, ఆ తర్వాత మెత్తని పేస్ట్‌లా చేయాలి. బంగాళదుంప గుజ్జులో ఒక టేబుల్ స్పూన్ తేనె వేసి మిక్స్ చేయాలి. ఇది ముఖానికి అప్లై చేసి 20 నుంచి 30 నిమిషాల



పాటు ఆరనివ్వండి. ఆ తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోండి. ఇలా వారానిరి రెండు సార్లు చేస్తే.. పిగ్మెంటేషన్ సమస్య దూరం అవుతుంది.

**గమనిక: ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ**



**అవగాహన కోసమే. అందం, ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.**

# ఈ ఆహారంతో తగ్గనున్న హృద్రోగ ముప్పు



యువతలో ఇటీవల గుండె పోటు మరణాలు పెరగడం ఆందోళన రేకెత్తిస్తోంది. అనారోగ్యకర జీవనశైలి, మారిన ఆహారపు అలవాట్లతో చిన్న వయసులోనే హృద్రోగాలువెంటాడుతున్నాయి. గతంలో 60 ఏండ్లు దాటిన వారిలో గుండెపోటు సహా హృద్రోగాలు కనిపిస్తే ఇప్పుడు పాతికేండ్లు పైబడిన వారిలోనూ హార్ట్ ఎటాక్ కేసులు పెరుగుతున్నాయి. యువతలో హృద్రోగాలు, గుండెపోటు ఘటనలకు ప్రధానంగా శారీరకంగా చురుకుగా లేకపోవడం, ఒత్తిడి, ఇన్సోమ్నియా, పొగతాగడం, మద్యం సేవించడం, రక్తపోటు, మధుమేహం, ఊబకాయం వంటి రిస్క్ ఫ్యాక్టర్లు హృద్రోగ ముప్పు పెంచుతున్నాయని నిపుణులు చెబుతున్నారు. మెరుగైన జీవనశైలి, ఆరోగ్యకర ఆహారపు అలవాట్లతో హృద్రోగ ముప్పును నివారించవచ్చని ప్రముఖ పోషకాహార నిపుణులు కనిక మల్హోత్రా చెబుతున్నారు. విటమిన్లు, మినరల్స్, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండే ఆకుకూరలు, కూరగాయలు, నట్స్ నిత్యం తీసుకోవాలని సూచిస్తున్నారు. అవకాడో, ఆలివ్ ఆయిల్, సాల్మన్ ఫిష్ వంటి ఆరోగ్యకర కొవ్వులు శరీరంలో చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి వాపు ప్రక్రియను నివారిస్తాయి. అనారోగ్యకర కొవ్వులు, సోడియం, షుగర్ అధికంగా ఉండే ప్రాసెస్డ్ ఆహారానికి దూరంగా ఉండాలి. ఉప్పు వాడకాన్ని పరిమితం చేస్తూ సాల్ట్ బదులు మిరియాలు వంటి ఔషధ గుణాలు కలిగిన వాటిని రుచి కోసం వంటకాల్లో జోడించడం మేలు. శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచేందుకు రోజూ తగినంతగా నీరు తాగాలి. కోఎంజైమ్, క్యూ10, రిస్వెరట్రాల్ వంటి యాంటీఆక్సిడెంట్స్ కలిగిన ఆహారం, సప్లిమెంట్లతో గుండె ఆరోగ్యం మెరుగవుతుంది. వీటిలో ఉండే న్యూరాస్యూటికల్స్, పోషకాలతో కడిన ఆహారం గుండె ఆరోగ్యానికి మేలు చేకూర్చడంతో పాటు హృద్రోగ ముప్పును నివారిస్తుంది.

# అవని

## జీవక్రియల వేగం పెరగాలంటే ఈ ఆహారం మేలు



ఆరోగ్యకర బరువుకు జీవక్రియల వేగం అత్యంత కీలకం. శరీరం క్యాలరీలను ఎంత వేగంగా ఖర్చు చేసి వాటిని శక్తిగా మార్చుతుందనేందుకు ఎన్నో కారణాలు ప్రభావం చూపుతాయి. జీవక్రియల వేగం (మెటబాలిజం) పెంచేందుకు అవసరమైన ఆహార పదార్థాలను తరచూ తీసుకోవాలని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. ప్రొటీన్ అధికంగా ఉండే ఆహారంతో జీవక్రియలు వేగం పుంజుకుంటాయని పలు అధ్యయనాల్లో వెల్లడైంది. విటమిన్ బీ2 పుష్కలంగా ఉండే ఎగ్స్ తీసుకోవడం ద్వారా జీర్ణక్రియ వేగవంతమవుతుందని, శరీరానికి అవసరమైన శక్తిని అందించి వర్కవుట్ సామర్థ్యాన్ని పెంచుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇక మిర్చిలో ఉండే థెర్మోజెనెసిస్ శరీరంలో వేడిని రగిలించి కొవ్వును కరిగిస్తుందని ఫలితంగా ఎనర్జీ లెవెల్స్ పెరుగుతాయని పోషకాహార నిపుణులు పేర్కొంటున్నారు. వంటింటి ఔషధం దాల్చిన చెక్కతో మన వంటకాల రుచి పెరగడమే కాకుండా బరువు తగ్గేందుకు, జీవక్రియల వేగం పెరిగేందుకూ ఉపకరిస్తుంది. నెయ్యి తీసుకోవడం వల్ల కూడా జీవక్రియల వేగం పెరుగుతుందని సైంటిస్టులు గుర్తించారు. ఇక నిమ్మ, కివీ, ద్రాక్ష, పైనాపిల్ వంటి సిట్రస్ పండ్లు జీవక్రియలను పెంపొందిస్తాయి. విటమిన్ సీ, యాంటీఆక్సిడెంట్లు, ఇమ్యూన్ బూస్టర్లు వీటిలో పుష్కలంగా లభిస్తాయి.

## డేట్స్ యాపిల్ ఖీర్ తయారీ విధానం



**డేట్స్ యాపిల్ ఖీర్ తయారీ కావలసిన పదార్థాలు**
ఖర్జూరాలు: పది,
యాపిల్: ఒకటి,
పాలు: ఒక లీటర్,
చక్కెర: ఒక కప్పు,
యాలకుల పొడి: పావు టీస్పూన్,
డ్రైఫ్రూట్స్: ఒక టేబుల్ స్పూన్.

**డేట్స్ యాపిల్ ఖీర్ తయారీ విధానం... ?**
యాపిల్ పండును చిన్నచిన్న ముక్కలుగా కోయాలి. స్టవ్‌మీద పాన్‌పెట్టి అరకప్పు నీళ్లు పోసి యాపిల్ ముక్కలు, ఒక టీస్పూన్ చక్కెర వేసి పది నిమిషాలపాటు సన్నని మంటపై ఉడికించి పక్కనపెట్టాలి. గింజ తీసిన ఖర్జూరాలను మిక్సీలో మెత్తగా పేస్ట్ చేసుకోవాలి. స్టవ్‌మీద మందపాటి గిన్నెపెట్టి పాలు, చక్కెర వేసి సన్నని మంటపై కలుపుతూ మరిగించాలి. పాలు చిక్కగా అయ్యాక ఖర్జూర పేస్ట్, యాలకుల పొడి వేసి మరికాసేపు ఉడికించాలి. చివరిగా ఉడికించిన యాపిల్ ముక్కలు, డ్రైఫ్రూట్స్ వేసుకుంటే నోరూరించే డేట్స్ యాపిల్ ఖీర్ సిద్ధం.


# మార్కెట్

## రాజకీయ సుస్థిరత.. సమర్థ వృద్ధిరేటు..

### రియాల్టీలో పెరుగుతున్న సంస్థాగత పెట్టుబడులు..!



గతంతో పోలిస్తే రియాల్టీ రంగంలో పెట్టుబడులు పెరుగుతున్నాయి. సొంతిండ్లకు, గోదాములకు రోజురోజుకు డిమాండ్ పెరుగుతన్నది. ఈ నేపథ్యంలో రియల్ ఎస్టేట్ సంస్థల్లో సంస్థాగత పెట్టుబడులు క్రమంగా పుంజుకుంటున్నాయి. 2023తో పోలిస్తే దేశీయ రియాల్టీ రంగంలో సంస్థాగత పెట్టుబడులు 51 శాతం వృద్ధి చెందాయని ప్రముఖ రియాల్టీ కన్సల్టెన్సీ సంస్థ జేఎల్ఎల్ ఇండియా తెలిపింది. 2023లో రియాల్టీ సంస్థల్లో సంస్థాగత ఇన్వెస్టర్లు 5.878 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెడితే, ఈ ఏడాది 8.878 బిలియన్ డాలర్లకు పెరిగింది. ఇక విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్ల పెట్టుబడులు కూడా 63 శాతం పుంజుకున్నాయి. రెసిడెన్షియల్ సెగ్మెంట్‌లోకి 45 శాతం, ఆఫీసు భవనాల నిర్మాణంలో 28 శాతం, గోదాముల నిర్మాణంలోకి 23 శాతం పెట్టుబడులు వచ్చి చేరాయి. 'రియాల్టీ రంగంలో 2024 ఒక మైలురాయిగా నిలువనున్నది. ఇన్వెస్టర్లకు రియాల్టీ సంస్థల మధ్య జరిగిన 78 ఒప్పందాల్లో రియల్ ఎస్టేట్ రంగంలోకి 8.9 బిలియన్ డాలర్ల సంస్థాగత పెట్టుబడులు వచ్చి చేరాయి. 2007 తర్వాత రియాల్టీ రంగంలో రికార్డు స్థాయిలో సంస్థాగత పెట్టుబడులు రావడం ఇదే ప్రథమం. 2007లో రియాల్టీ రంగంలోకి 8.4 బిలియన్ డాలర్ల పెట్టుబడులు వచ్చి చేరాయి. రియాల్టీ రంగ పెట్టుబడుల్లో ప్రధాన వాటా రెసిడెన్షియల్ సెగ్మెంట్‌దే. 2023తో పోలిస్తే ఆఫీసు భవనాల సెగ్మెంట్ పెట్టుబడులు మాత్రం 17 శాతం తగ్గుముఖం పట్టాయని జేఎల్ఎల్ ఇండియా పేర్కొంది. జేఎల్ఎల్ ఇండియా సీనియర్ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ హెడ్ ఆఫ్ క్యాపిటల్ మార్కెట్స్ లతా పిళ్లై మాట్లాడుతూ.. 'సమర్థవంతమైన వృద్ధి, రాజకీయ సుస్థిరత వంటి కారణాలతో అంతర్జాతీయ ఆర్థిక రంగం నేపథ్యంలో భారత్‌లో వైవిధ్య భరితమైన పెట్టుబడులకు అవకాశాలు ఉన్నాయి' అని వ్యాఖ్యానించారు. 2023 నుంచి దేశీయంగా రియాల్టీ రంగంలో పెరుగుతున్న పెట్టుబడులు 2024లోనూ కొనసాగాయని గుర్తు చేశారు. 2019-22 మధ్య సగటున రియాల్టీ రంగంలో 19 శాతం సంస్థాగత పెట్టుబడులు ఉంటే, ఈ ఏడాది అది 37 శాతానికి పెరిగిందన్నారు.



ఇప్పుడు ప్రతి ఒక్కరి చేతిలో స్మార్ట్ ఫోన్.. ఫోన్ వాడాలన్నా.. అందులో యూ-ట్యూబ్‌లు వీక్షించాలన్నా.. వాట్సాప్ చాటింగ్ చేయాలన్నా.. వార్తలు చూడాలన్నా డేటా కావాలి.. డేటా కోసం రీచార్జీ చేసుకోవాలి. దేశంలో ప్రస్తుతం 5జీ సేవలు విస్తరిస్తున్న వేళ.. ప్రైవేట్ టెలికం ఆపరేటర్లు ఆయా సేవల కోసం మౌలిక వసతులు, రేడియో వేవ్ స్పెక్ట్రం కోసం భారీగానే పెట్టుబడులు పెట్టాయి. అలా పెట్టిన పెట్టుబడులను రికవరీ చేయాలంటే ఆయా డేటా ప్లాన్లకు అనుగుణంగా చార్జీలు విధిస్తాయి. అయితే కొత్త వసంతం 2025లో దేశీయ టెలికం సంస్థలకు జంట సవాళ్లు ఎదురు కానున్నాయి. పెట్టుబడుల రికవరీకి టారిఫ్ పెంపు, ఎలన్ మస్క్ వంటి బిలియనీర్ల స్టార్ లింక్ వంటి శాటిలైట్ ప్లేయర్ల నుంచి వస్తున్న పోటీని దీటుగా ఎదుర్కొనే సత్తా కలిగి ఉండాలి.

# టెలికం కంపెనీలకు జంట సవాళ్లు..!

## ఒకవైపు టారిఫ్ పెంపు.. మరోవైపు శాటిలైట్ బ్రాడ్ బాండ్..

**రెండు కోట్ల యూజర్ల నెట్ వర్క్ షిఫ్ట్...** 2024 పొడవునా దేశవ్యాప్తంగా 5జీ సేవల విస్తరణకు ప్రైవేట్ టెలికం ఆపరేటర్లు సుమారు రూ.70 వేల కోట్ల పెట్టుబడులు పెట్టాయి. ఆ పెట్టుబడులతోపాటు తమ లాభాలను యథాతథంగా కాపాడుకునేందుకు జూన్ నెలలో పెంచిన రీచార్జీ ప్లాన్ల ధరలు ఎదురు తిరగడం టెలికం ఆపరేటర్లకు కొత్త సంవత్సరంలో సవాల్‌గా పరిణమించింది. రిలయన్స్ జియో, భారతీ ఎయిర్ టెల్, వొడాఫోన్ ఐడియా సంస్థలు 10-26 శాతం మధ్య డేటా ప్లాన్ల చార్జీలు పెంచేశాయి. ఫలితంగా ఈ మూడు సంస్థలకు చెందిన రెండు కోట్ల మంది సబ్ స్క్రైబర్లు తమ నెట్ వర్క్‌ను మార్చేసుకున్నారు. ఫలితంగా జియో, ఎయిర్ టెల్, వొడాఫోన్ ఐడియా సంయుక్తంగా 2.6 కోట్ల మంది సబ్ స్క్రైబర్లను కోల్పోయాయి.

**టెలికం కంపెనీల చార్జీల పెంపు సబబేనన్న సింధియా?...** అంతే కాదు ఇప్పటికీ 3జీ సర్వీసులు అందిస్తూ.. ప్రస్తుతం 4జీ సేవలు దేశవ్యాప్తంగా విస్తరించడానికి సాగుతున్న బీఎస్ఎన్ఎల్ వైపు 68 శాతం కస్టమర్లు షిఫ్ట్ అయిపోయారు. సబ్‌స్క్రైబర్లను కోల్పోయినా ప్రైవేట్ టెలికం ఆపరేటర్లు తమ పెట్టుబడులను రికవరీ చేసుకోవాల్సిన అవసరం ఉంది. దాంతోపాటు భవిష్యత్ వృద్ధి కోసం 5జీ సేవల కోసం మరికొంత పెట్టుబడులు పెట్టాల్సి ఉంది. కేంద్ర టెలికం మంత్రి జ్యోతిరాదిత్య సింధియా సైతం ప్రైవేట్ టెలికం ఆపరేటర్ల చార్జీల పెంపును సమర్థించారు. పెట్టుబడులు రికవరీ చేసుకోవడం తప్పేమీ లేదన్నారు.

**శాటిలైట్ బ్రాడ్ బాండ్ ప్రొవైడర్ల నుంచి పోటీ ఇలా..** ఇదిలా ఉంటే, శాటిలైట్ బ్రాడ్ బాండ్ సర్వీస్ ప్రొవైడర్ల నుంచి దేశీయ ప్రైవేట్ టెలికం ఆపరేటర్లకు కొత్త ముప్పు ఎదురు కానున్నది. సబ్ స్క్రైబర్లను కోల్పోవడం 5జీ విస్తరణకు భారీ పెట్టుబడులు పెట్టడంతోపాటు ఆరోగ్య కరమైన లాభాల సాధన ఒక్కటే సమస్య కాదు.. ఎలన్ మస్క్ సారథ్యంలోని స్టార్ లింక్ వంటి శాటిలైట్ బ్రాడ్ బాండ్ సర్వీస్ ప్రొవైడర్లకు వేలం లేకుండా అడ్మినిస్ట్రేటివ్ స్పెక్ట్రం కేటాయింపును ముకేశ్ అంబానీ రిలయన్స్ జియో సారథ్యంలో ప్రైవేట్ టెలికం ఆపరేటర్లు గట్టిగా వ్యతిరేకిస్తున్నారు. వేలం లేకుండా స్పెక్ట్రం కేటాయించడం వల్ల 2జీ గేట్ లో రూ.1.76 లక్షల కోట్ల నిధులు ప్రభుత్వ ఖజానాకు నష్టం వాటిల్లిన సంగతి జ్యోతిరాదిత్య సింధియా గుర్తు చేశారు. అయితే స్టార్ లింక్ వంటి సంస్థలు తమకు స్పెక్ట్రం కేటాయింపు కోసం కేంద్రం వద్ద గట్టిగానే లాబీయింగ్ చేస్తున్నాయి.

**రుణ భారంలో వొడాఫోన్ ఐడియా...** మరోవైపు, వొడాఫోన్ ఐడియా వంటి సంస్థలు భారీ రుణ భారంలో చిక్కుకున్నాయి. ఈ సమస్య నుంచి బయట పడేందుకు మూడేండ్ల పాటు 4జీ, 5జీ నెట్ వర్క్ పరికరాలు సరఫరా చేసేందుకు నోకియా, ఎరిక్సన్, శాంసంగ్ సంస్థలకు రూ.30 వేల కోట్ల కాంట్రాక్ట్ అప్పగించడం గమనార్హం. ఇక టెలికం కంపెనీలకు పరికరాల చోరీ కూడా ఒక దెబ్బగానే ఉంది. యూజర్లకు నాణ్యమైన మొబైల్ సర్వీసులు అందించడానికి టెలికం సంస్థలు ఇప్పటికే 800 కోట్ల మేరకు నష్టపోయాయని అంచనా. 5జీ సేవలను వినియోగించుకుని సైబర్ మోసగాళ్లు చేసే మోసాలకు అడ్డుకట్ట వేసేందుకు 2024లో చేసిన ప్రయత్నాలేమీ ఫలించలేదు. ఏఐ సేవలతో మనీ దోపిడీ, సైబర్ మోసాలను అరికట్టేందుకు డిజిటల్ అరెస్ట్ వంటి వ్యూహాలు అమలు చేయాలని నిపుణులు చెబుతున్నారు.

## పెరగనున్న గ్యాస్ సిలిండర్ల ధరలు..



విమాన యానం కాస్ట్‌లీ.. గృహ వినియోగ, వాణిజ్య వినియోగ గ్యాస్ సిలిండర్ల ధరలు జనవరి ఒకటో తేదీ నుంచి పెరుగనున్నాయి. ఇటీవలి కాలంలో 14 కిలోల గృహ వినియోగ గ్యాస్ సిలిండర్ల ధరలు స్థిరంగా కొనసాగుతున్నా, 19 కిలోల వాణిజ్య సిలిండర్ల ధరలు హెచ్చు తగ్గులకు గురవుతున్నాయి. గృహ వినియోగ, కమర్షియల్ సిలిండర్ల ధరలు పెరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఏవియేషన్ టర్బైన్ ఫ్యుయల్ (ఏటీఎఫ్) ధరలు కూడా పెరిగే అవకాశం ఉంది. ఏటీఎఫ్ ధరలకు అనుగుణంగా విమాన టికెట్ల ధరలూ పెరుగుతాయి.

ఈపీఎస్ పెన్షన్ విత్ డ్రా ప్రక్రియ సరళతరం,... ఉద్యోగు భవిష్య నిధి సంస్థ (ఈపీఎఫ్ఓ) పెన్షనర్లు జనవరి ఒకటో తేదీ నుంచి దేశవ్యాప్తంగా ఏ బ్యాంకు నుంచైనా పెన్షన్ విత్ డ్రా చేసుకునేందుకు అనుమతి ఇస్తూ ఈపీఎఫ్ఓ కొత్త నిబంధన తెచ్చింది. దీనివల్ల పెన్షనర్లకు పెన్షన్ విత్ డ్రా మరింత సౌకర్యవంతంగా ఉంటుంది. ఇందుకోసం అదనపు ధృవీకరణ అవసరమే లేదు. దీనివల్ల పెన్షనర్ల పెన్షన్ విత్ డ్రాయల్ ప్రక్రియ తేలికవుతుంది.

ఫీచర్ ఫోన్లలో యూపీఐ లావాదేవీల పరిమితి పెంపు... స్మార్ట్ ఫోన్లతోపాటు ఫీచర్ ఫోన్లలోనూ యూపీఐ చెల్లింపుల విధానం అమల్లోకి తెచ్చింది ఆర్బీఐ. ఈ ఫీచర్ ఫోన్ల ద్వారా రోజూ రూ.5,000 నుంచి రూ.10 వేల వరకూ పేమెంట్స్ చేయొచ్చు. 2025 జనవరి ఒకటో తేదీ నుంచి ఈ విధానం అమల్లోకి రానున్నది. అలాగే ఫీచర్ ఫోన్ల నుంచి ఆన్ లైన్ చెల్లింపులు కూడా చేయొచ్చు.

రైతు రుణ పరిమితి పెంచిన ఆర్బీఐ... వ్యవసాయ రంగానికి మద్దతుగా ఆర్బీఐ కీలక నిర్ణయం తీసుకున్నది. ఎటువంటి గ్యారంటీ లేకుండా రైతులు ఎకరం భూమిపై రూ.2 లక్షల వరకూ రుణం తీసుకోవచ్చు. ఇంతకు ముందు ఎకరానికి రూ.1.6 లక్షల పరిమితి మాత్రమే ఉండేది. వ్యవసాయ కార్యకలాపాలు, దిగుబడి పెంపు, మెరుగైన జీవన విధానం కోసం ఈ రుణాలు వాడొచ్చు.

జీఎస్టీలో నూతన మార్పులు... జనవరి ఒకటో తేదీ నుంచి జీఎస్టీ పోర్టల్ యాక్సెస్ చేయడానికి వ్యాపారులు మల్టీ ఫ్యాక్టర్ అథంటికేషన్ (ఎంఎఫ్ఏ) విధానం అమలు చేయాల్సిన అవసరం ఉంది. ఓటీపీ వంటి అదనపు ధృవీకరణ చర్యల కోసం ఈ సెక్యూరిటీ లేయర్ తీసుకొచ్చారు. చివరి 180 రోజులకు మాత్రమే ఇక నుంచి ఈ-వే బిల్లులకు సంబంధించిన డాక్యుమెంట్లు జనరేట్ అవుతాయి. కనుక కంపెనీలు, వ్యాపారులు తమ కాంటాక్ట్ వివరాలు అప్ డేట్ చేసుకోవాల్సి ఉంటుంది. అలాగే మల్టీ ఫ్యాక్టర్ అథంటికేషన్ కోసం తమ ఉద్యోగులకు శిక్షణ ఇవ్వాల్సి ఉంటుంది.

మార్కెట్ ఇండెక్స్ ఎక్స్ పైరీ తేదీల్లో మార్పులు... సెన్సెక్స్, సెన్సెక్స్-50, బ్యాంకెక్స్ ఎక్స్ పైరీ తేదీల్లో ప్రధాన మార్పు రానున్నది. సంప్రదాయంగా ఈ ఇండెక్సులు శుక్రవారాల్లో ఎక్స్ పైరీ అవుతాయి. దీనికి తోడు త్రైమాసికం, అర్థ సంవత్సర కాంట్రాక్టులు తదుపరి నెల చివరి మంగళవారం ఎక్స్ పైరీ అవుతాయి. ఇక నిఫ్టీ-50లో మంత్లీ కాంట్రాక్ట్స్ గురువారం ఎక్స్ పైరీ అవుతాయి.

## విద్యార్థులకు అంబేద్కర్ జీవిత చరిత్ర పుస్తకాల పంపిణీ



**సుల్తానాబాద్, డిసెంబర్ 29(నినాదం న్యూస్):** రాజ్యాంగనిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ బిఆర్ అం బేద్కర్ సాహిత్య జీవితచరిత్ర పుస్తకాల ను ఆది వారం స్థానిక అంబే ద్కర్ భవన్లో అంబేద్కర్ సం ఘం సీనియర్ నాయకులు సంకనపల్లి లక్ష్మణ్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అం బేద్కర్ సంఘం సీనియర్ నాయకులు సంకనపల్లి లక్ష్మణ్, తిప్పారపు దయాకర్ మాట్లాడుతూ అం బేద్కర్ జీవిత చరిత్ర సాహిత్య పుస్తకాలను పెద్ద పల్లి పార్లమెంటు పరిధిలోని గ్రామ గ్రామాన పంపి ణీ చేస్తూ ప్రజల్ని చైతన్యం చేస్తామన్నారు. ఈ కా ర్యక్రమంలో ఆల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ వ్యవ స్థాపక అధ్యక్షులు లింగమల్ల శంకరయ్య, కాలేశ్వ రం జోన్ అధ్యక్షులు బచ్చలి రాజయ్య, అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మా మిడిపల్లి బాపయ్య,అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకులున్యాతరి ప్రభాకర్,ఆసంపల్లివాసు,మా జీ ఎంపిటిసి సభ్యులు తిప్పారపు దయాకర్, కోట గిరి పాపయ్య,మాజీ వార్డు సభ్యులు ఆరెపల్లి ఎల్ల రావు, నాయకులు టీఎస్ఎ మ్మార్పీఎస్, జిల్లా అ ధ్యక్షులుచిలుక రాజేశం, అంబేద్కర్ సంఘం అధ్య క్షులుపల్లె శ్రీనివాస్తోపాటువిద్యార్థులు పాల్గొన్నా రు.

## నిత్యావసర సరుకులు పంపిణీ



**గోదావరిఖని డిసెంబర్ 29 (నినాదం న్యూస్ ):** దాసరి నర్సయ్య ఈనెల 15వ తేదీన కాలుజారి కిందపడడం వల్ల గాయపడి, గడిచిన రోజున గవర్నమెంట్ హాస్పిటల్‌లో ఆపరేషన్ చేయించుకున్నాడు. ఈ సమయంలో, తన తండ్రికి సహాయం చేస్తూ కుమారుడు దాసరి శ్రీహరి కూడా జారిపడి, తన ఎడమకాలు మడిమ విరగడం జరిగింది. వారి ఆర్థిక పరిస్థితి బాగాలేకపోవడంతో, పి.ఎన్.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు వారిని పరామర్శించి, వారికి 25 కేజీల బియ్యం, నిత్యవసర వస్తువులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షుడు పెంద్రు. డిలైట్ రెడ్డి, జనరల్ సెక్రటరీ మారం. రాజ్ కుమార్ యాదవ్, ట్రెజరర్ పెంద్రు. జీవన్ రెడ్డి, వాలెంటీర్లు నూతన్, రమేష్, స్వామి పాల్గొన్నారు.

## డిసెంబర్ 31 న రోడ్లపై న్యూసెన్స్ చేస్తే కఠిన చర్యలు

### -మల్లాపూర్ ఎస్సై కే రాజు




**మల్లాపూర్, డిసెంబర్ 29 (నినాదం న్యూస్):** డిసెంబర్ 31 న రోడ్లపై న్యూసెన్స్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మల్లాపూర్ ఎస్సై కే రాజు అన్నారు. మల్లాపూర్ ఎస్సై మాట్లాడుతూ విలేకరులతో మాట్లాడుతూ మల్లాపూర్ మండల ప్రజలకు ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే నూతన సంవత్సరాన్ని ప్రతి ఒక్కరు ఇంట్లోనే సంబరంగా జరుపుకోవాలని సూచించారు. డిసెంబర్ 31 రోజున నూతన సంవత్సర వేడుకలు జరుపుకునే వాళ్ళు, చట్టాన్ని అతిక్రమిస్తే, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై కే రాజు హెచ్చరించారు. డిసెంబర్ 31 రాత్రి రోడ్లపైన కేకులు కట్ చేయడం, బాణాసంచాలు పేల్చడం చట్టరీత్యా నేరమని ఆయన తెలిపారు. ఒక్కసారి కేసులు నమోదైతే, చాలా ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి ఒక్కరు నూతన సంవత్సరాన్ని కుటుంబ సమేతంగా జరుపుకోవాలని ఎస్సై కే రాజు సూచించారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**భీమదేవరపల్లి డిసెంబర్29 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం మాణిక్యపుర్ (గాంధీనగర్ ) గ్రామంలో ఆదివారం రోజు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిట్టపల్లి ఐలయ్య ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది, ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ అర్హులందరూ అప్లై చేసుకోవాలని సూచించారు, ఈ కార్యక్రమంలో భీమదేవరపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిట్టెంపల్లి ఐలయ్య,కేతిరి లక్ష్మారెడ్డి జిల్లా కాంగ్రెస్ మాజీ ఉపాధ్యక్షులు, సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ గడ్డం శివ గౌడ్ ,గడ్డం కనకయ్య గౌడ్ , మాణిక్య పూర్ గ్రామ శాఖ అధ్యక్షులు ముంతసాని సదానందం, భీమదేవరపల్లి మండలం యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు, బుర్ర రమేష్ గౌడ్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొనడం జరిగింది,

## సంక్రాంతికి ప్రయాణికులకు ఆర్టీసీ శుభవార్త

**హైదరాబాద్, నినాదం న్యూస్ :** సంక్రాంతి పండుగకు తెలంగాణ ఆర్టీసీ ఊరికి వెళ్లే వారికి శుభవార్త చెప్పింది. సంక్రాంతి పండుగ వచ్చిందంటే ప్రతి ఒక్కరూ తమ స్వగ్రామాలకు వెళ్లి పండుగను విశేషంగా జరుపుకుంటారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రం నుంచి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి పెద్ద సంఖ్యలో సంక్రాంతి పండుగకు తరలి వెళ్తారు. ఉపాధి నిమిత్తం వివిధ ప్రాంతాలలో స్థిరపడిన వారు పండుగకు కచ్చితంగా వారి సొంత ఊర్లకు వెళ్లి ఎంజాయ్ చేస్తారు. సంక్రాంతికి తెలంగాణా ఆర్టీసీ ప్రత్యేక బస్సులు ఇక సొంత వాహనాలు ఉన్నవారు మిన హాయించి మిగతావారు రైళ్లలోనూ, బస్సులలోను ప్రయాణాలు చేస్తారు, సంక్రాంతి రద్దీ దృష్ట్యా రైల్వే శాఖ మాత్రమే కాదు ఆర్టీసీ కూడా అదనపు ప్రయాణ సౌకర్యాలను కల్పిస్తుంది. సంక్రాంతి రద్దీని దృష్టిలో పెట్టుకొని తెలంగాణ ఆర్టీసీ ప్రయాణికులకు శుభవార్త చెప్పింది. సంక్రాంతి పండుగకు 5000 ప్రత్యేక బస్సులను నడపనున్నట్లు టీజీఎస్ ఆర్టీసీ అధికారులు వెల్లడించారు. పదిరోజుల పాటు నడవనున్న ప్రత్యేక బస్సులు రాష్ట్రంలోని పలు జిల్లాలతో పాటు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నడిపే సర్వీసులు కూడా వీటిలో ఉంటాయని తెలుస్తుంది.

## కేసీఆర్, కేటీఆర్‌ను ఇరికించింది హరీశ్ రావే

### -కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి




**హైదరాబాద్, నినాదం న్యూస్ :**లీజు అంశంపై విచారణ జరుగుతోందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. మాజీ మంత్రి హరీశ్ రావు తన మామ కేసీఆర్, బామ్మర్ది కేటీఆర్‌ను ఇరికించేందుకే ఓఆర్ఆర్ టోల్ లీజ్‌పై సిట్ వేయాలని అడిగారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. హరీశ్ రావు అసెంబ్లీలో కోరడంతోనే సీఎం రేవంత్ రెడ్డి సిట్ ఏర్పాటు చేశారన్నారు. ఫార్ములా ఈ కార్ రేసింగ్ వ్యవహారంలో దొంగలు దొరికారని మంత్రి చెప్పారు. ఓఆర్ఆర్ టోల్ లీజ్‌లో అవకతవకలు కూడా బయటపడతాయన్నారు. ఇప్పటికే ఈ ఫార్ములా రేసు కేసులో ఒకరో ఇద్దరో జైలుకి పోతారని, ఓఆర్ఆర్ ఎపిసోడ్‌లో కూడా జైలుకి వెళతారన్నారు. ఆర్ఆర్ఆర్‌కి ఆరేళ్లు ఆలస్యమైంద న్నారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చామని మంత్రి కోమటిరెడ్డి తెలిపారు. "ఆర్థిక సంస్కర్త మన్మోహన్ ఆస్తులు, అప్పుల లెక్కలు..!! ఇప్పుడు టెండర్ల ప్రక్రియ కూడా ప్రారంభమైందన్నారు. మార్చిలో ఆర్ఆర్ఆర్ పనులు ప్రారంభమవుతా యన్నారు. ఆర్ఆర్ఆర్ కోసం ఢిల్లీలో ఉండి ఎంతో కృషి చేసినట్లు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. 2017లో ఆగిపోయిన ప్రాజెక్టుకు తమ కృషి వల్ల ముందడుగు పడిందన్నారు. ఆర్ఆర్ఆర్ మంజూరు చేసిన ప్రధాని నరేంద్ర మోడీ, దీనికి సహకరించిన కేంద్రమంత్రి నితిన్ గడ్కరీకి మంత్రి కోమటిరెడ్డి ధన్యవాదాలు తెలిపారు. టెండర్ల ప్రక్రియ ప్రారంభం కావడంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఆర్ఆర్ఆర్ పనులకు కీలక ముందడుగు పడినట్లయిందన్నారు. ఈ నేపథ్యంలో ఇందుకు కృషి చేసిన కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని సీఎం రేవంత్ అభినందించారు. ప్రత్యేకంగా ఫోన్ చేసి మాట్లాడారు. అందుకు కోమటిరెడ్డి బదులిస్తూ.. మీ చొరవ, కృషి, సహకారం, సలహాలతోనే ఆర్ఆర్ఆర్ ప్రాజెక్టు పట్టాలెక్కిందని రేవంత్ రెడ్డిని ప్రశంసించారు.

## సాహిబ్జాదేస్ త్యాగానికి ప్రతీక వీర్ బాల్ దివస్ !!





- తన జీవితం, సందేశంల శక్తిస్ఫూర్తి
- మొగలులను ఎదిరించిన చిన్నారుల
- బలిదానపు త్యాగాలు చరిత్ర
- భారతదేశ చరిత్రలో ఒక అపూర్వ అధ్యాయం "వీర్ బాల్ దివస్"
- రామగుండం నియోజకవర్గం బిజెపి ఇన్చార్జ్ కందుల సంధ్యారాణి

**గోదావరిఖని డిసెంబర్ 29 (నినాదం న్యూస్)** సాహిబ్జాదేస్ త్యాగానికి ప్రతీక "వీర్ బాల్ దివస్" అని కొనియాడారు రామగుండం నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ ఇన్చార్జి కందుల సంధ్యారాణి. ఈ మేరకు ఆదివారం రామగుండం ఎన్టిపిసి పీకే రామయ్య కాలనీలో ఆ పార్టీ సీనియర్ నాయకులు తోట కుమారస్వామి ఆధ్వర్యంలో వీర్ బాల్ దివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నాయకురాలు సంధ్యారాణి గురు గోవింద్ సింగ్ కుమారులు సాహిబ్జాదా జోరావర్ సింగ్, సాహిబ్జాదా ఫతే సింగ్‌ల చిత్రపటాలకు పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ....గురు గోవింద్ సింగ్ కుమారులు - సాహిబ్‌జాదాస్ బాబా జోరావర్ సింగ్ జీ, బాబా ఫతే సింగ్ జీల బలిదానం గుర్తుగా డిసెంబర్ 26వ తేదీని 'వీర్ బల్ దివస్'గా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రకటించడం, దేశవ్యాప్తంగా ఘనంగా నివాళులు అర్పించడం లక్షలాదిమందికి శక్తి స్ఫూర్తిగా నిలుస్తుంది అని అన్నారు. మొఘలులను ఎదిరించిన ఆ చిన్నారుల బలిదానపు త్యాగాలు ప్రశంసనీయమని అన్నారు. వీర్ బాల్ దివస్ భారత దేశ చరిత్రలోని ఒక అపూర్వ అధ్యాయాన్ని గుర్తు చేస్తుందని తెలిపారు. నేటి బాలలు సైతం అదే స్ఫూర్తితో జీవితంలో ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మిట్టపల్లి సతీశ్,తోట కుమార స్వామి, ఆశిష్ అగర్వాల్,విక్రమ్ ఆదిత్య,సదానందం,పల్లికొండ నర్సింగ్,ప్రకాశ్,రఘు సింగ్,అజీత్ సింగ్,దుర్గా ప్రసాద్,మంగళ సింగ్,లోచన సింగ్,అనిల్ సింగ్,విక్రం సింగ్,జర్నల్ సింగ్,బల్వీర్ సింగ్,దౌలత్ సింగ్,సొరన్ సింగ్,గుల్దీప్ సింగ్,బచన్ సింగ్,అర్జున్ సింగ్,దర్మెందర్ సింగ్,జితెందర్ సింగ్,గోవింద్ సింగ్,కల్యాణ్ సింగ్,కిర్బల్ సింగ్,పవన్ సింగ్,గురునానక్ సింగ్,ఆనంద్ సింగ్,షేర్ సింగ్, జీవన్ మంగ్రాజ్,గోప బంధు,పనిగ్రాయ్, వి జయ్ సాగర్, దీప్ టీకే,మాదన్ క్షత్రియ తదితరులు పాల్గొన్నారు...

## చిన్నారి కుటుంబానికి అండగా నిలిచిన మాజీ సర్పంచ్

### -సర్పంచ్ రాజు నాయక్

**గోదావరిఖని డిసెంబర్ 29 (నినాదం న్యూస్ ):** : పాలకుర్తి మండలం బామ్లా నాయక్ తండా మాజీ సర్పంచ్ బదావత్ రాజు నాయక్- లక్ష్మి ఓ చిన్నారికి చేయూత అందించి... మానవత్వం చాటుకున్నారు. రాజీవ్ నగర్ తండాకు చెందిన అలోత్ రాజం- సునీత దంపతులకు సంశిత(6), వివక్షిత(4) ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. రెండేళ్ల క్రితం అనారోగ్యంతో అలోత్ రాజం మరణించాడు. అప్పటినుంచి ఇంటికి పెద్ద దూరం కావడంతో ఆ కుటుంబం ఆర్థికంగా కుంగి పోయింది. విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ రాజు నాయక్ స్పందించారు. రెండో కుమార్తె వివక్షిత(4) పేరుతో కేంద్ర ప్రభుత్వ పథకం సుకన్య సమృద్ధి యోజన పోస్టల్ డిపార్ట్‌మెంట్‌లో ఖాతా ప్రారంభించారు. ఏడాదికి ఎనిమిది వేల చొప్పున 15 ఏళ్ల పాటు అమ్మాయికి డబ్బులు డిపాజిట్ చేస్తానని హామీ ఇచ్చారు. దీనికి సంబంధించిన పోస్టల్ సర్టిఫికెట్ ను వివక్షిత తల్లి సునీతకు ఆమె ఇంటికి వెళ్ళి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు చెందిన వారిని ఆదుకోవడం మన బాధ్యత అన్నారు. ప్రతి ఒక్కరు స్పందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇస్లావత్ సమ్మయ్య, ఫుల్ చంద్, నగావత్ కిషన్, బదావత్ అంజి, ఇస్లావత్ శామ్యూల్ పాల్గొన్నారు.



## అగ్ని ప్రమాద బాధితులకు అండగా నిలిచిన కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్



**కరీంనగర్, డిసెంబర్ 29(నినాదం న్యూస్ ):** కరీంనగర్ నగరపాలక సంస్థ ఒకటో డివిజన్ తీగలగుటపల్లి పరిధిలోని అంబేద్కర్ నగర్ నివాసి జంగాపల్లి శంకర్ ఇల్లు ( రేకుల షెడ్డు) శనివారం అగ్ని ప్రమాదానికి గురైంది. ప్రమాదంలో ఇంట్లోని నిత్యవసర వస్తువులు విద్యుత్ పరికరాలు మొత్తం కాలిపోయాయి. స్థానిక ఒకటో డివిజన్ కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్ బాధితులకు అండగా నిలిచి, తన సొంత ఖర్చులతో ఆ నిరుపేద కుటుంబానికి అవసరమైన నిత్యవసర వస్తువులు , విద్యుత్ సామాగ్రి ని అందించారు.

## వ్యభిచార గృహాలపై దాడులు


**కోదాడ, డిసెంబర్ 29(నినాదం న్యూస్):** కోదాడ పట్టణంలోని రెండు కాలనీల పై పోలీసులు ఆకస్మిక దాడి నిర్వహించారు. నలుగురు మహిళ ఆర్గనైజర్లు ,ఇద్దరు విటులు, ముగ్గురు బాధిత మహిళలను అదుపులోకి తీసుకున్నారు. పట్టణ సీఐ రాము తెలిపిన వివరాల ప్రకారం... కిరాయికి ఇల్లు తీసుకొని వ్యభిచారం కొనసాగిస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు పట్టణంలోని నయనగర్ శ్రీమన్నారాయణ కాలనీలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించగా నయనగర్ లో ఇద్దరు మహిళలు వ్యభిచార నిర్వాహకులు ఒక విటుడు, శ్రీమన్నారాయణ కాలనీలో ఇద్దరు మహిళ ఆర్గనైజర్లు ఒక విటుడు ను అదుపులోకి తీసుకున్నట్లుగా తెలిపారు. మొత్తం ఆరుగురు నలుగురు మహిళా ఆర్గనైజర్లు, ఇద్దరు విటులు , ముగ్గురు బాధిత మహిళలు వారి వద్ద నుండి 6 మొబైల్ ఫోన్లు 1500 రూపాయల నగదును స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లుగా తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

**భీమదేవరపల్లి డిసెంబర్ 29 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం లో సిద్దిపేట హనుమకొండ ప్రధాన రహదారిపై ఆదివారం సాయంత్రం రాంనగర్ (మంగళపల్లి)గ్రామ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మంగళపల్లి లోని ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ దగ్గర్లో జరిగిన ప్రమాదంలో కందుల మధు అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై వెళుతుండగా కారు ఢీకొనడంతో తీవ్ర గాయాలు అయ్యాయి .అక్కడికి చేరుకున్న ఎల్కతుర్తి 108 ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ విద్యాసాగర్, పైలెట్ రాజు సహాయంతో గాయపడిన వ్యక్తి తలకు తీవ్ర గాయం,రెండు కాళ్లు ఒక చేతి విరగడంతో ప్రథమ చికిత్స అందిస్తూ వరంగల్ ఎం జి ఎం తరలించారు. గాయపడిన వ్యక్తి జనగాం జిల్లాకు చెందిన వ్యక్తిగా ఎస్సై తెలియజేశారు.

# ఘంటసాల కంఠాన్ని పరిచయం చేసిన పేకేటి

### తెలుగు సినీ విజ్ఞాన సర్వస్వం పేకేటి -డిసెంబర్ 30... పేకేటి శివరాం వర్ధంతి



ఒక అవకాశం మనిషి జీవితాన్నే మార్చేస్తుంది. అలాంటి పోయిందనుకున్న అవకాశం ఘంటసాల మాస్టారుకు దొరికి ఆయనను మహా గాయకునిగా చిత్రసీమ నేపథ్య మకుటం లేని మహారాజుగా నిలిపింది. అలాంటి అవకాశాన్ని ఘంటశాలకు కల్పించింది నాటి నటునిగా పరిచితులైన పేకేటి శివరాం. 1944లో ఘంటసాల సినిమాలో పాటలు పాడాలని మద్రాసు వచ్చి ప్రతిభా పిక్చర్స్ సంస్థ అధిపతి ఘంటసాల బలరామయ్య వద్ద చేరి 'సీతారామజననం' చిత్రంలో వేషాలు వేసేందుకు నెలజీతంపై ఒప్పందం చేసుకుని, హెచ్.ఎం.వి లో రికార్డులు పాడాలని ప్రయత్నాలు చేశారు. అయితే లంకా కామేశ్వరరావు అనే అధికారి ఆయనకు ఆడిషన్ నిర్వహించి, గొంతు మైకుకు పనికిరాదని పంపి వేయడం జరిగింది. కానీ ఆ కంఠం పేకేటికి నచ్చింది. ఘంటసాల కంఠాన్ని తిరస్కరించిన కామేశ్వరరావు సెలవులో వెళ్ళినపుడు పేకేటి ఘంటసాలను పిలిపించి "నగుమోమునకు నిశానాథ బింబము" అనే చాటు పద్యాన్ని, రతన్ రావు రచించిన "గాలిలో నాబ్రతుకు తేలిపోయిన దోయి" అనే పాటను పాడించి రికార్డు చేసి విడుదల చేశారు. శివరాం అంచనాను నిజంచేస్తూ ఆ రికార్డు అద్భుతంగా అమ్ముడు పోయింది. తన ప్రతిభను గుర్తించిన పేకేటికి ఘంటసాల ఎప్పుడూ పేకేటికి కృతజ్ఞతలు తెలియజేస్తూ వుండేవారు. ఘంటసాల గొంతు రికార్డింగు కు సరిపోదని పంపించిన తరుణంలో...ఆనాడు పెకేటి సంచలన నిర్ణయం తీసుకుని, ఘంటసాల చేత హెచ్ ఎం వి సంస్థ లో రికార్డు స్వయంగా చేయించి, ప్రచారం చేయించక పోతే నేడు ఘంటసాల గళం వినే అవకాశం ఉండేది కాదు. పెకేటి శివరాంను తెలుగు సినీ విజ్ఞాన సర్వస్వం అని అంటుంటారు. పేకేటి కి సినిమా నిర్మాణం మీద వివిధ విభాగాల, అంశాల మీద లోతైన పరిజ్ఞాన ముంది. తెలుగు చిత్రసీమలో అగ్రనటులైన ఎన్.టి. రామారావు, అక్కినేని నాగేశ్వరరావు లకు అత్యంత సన్నిహిత మిత్రుడుగా, సలహాదారుగా పేకేటి మన్ననలు పొందారు. తెగించి ఘంటసాల చేత పాడించిన రికార్డులకు విశేష ప్రచారమిచ్చి, సినీ నేపథ్య గాయకుడిగా నిలదొక్కు కునేందుకు కృషిచేసిన స్నేహశీలి పేకేటి. కన్నడ కంఠీరవుడు రాజకుమార్ కు కూడా అత్యంత ప్రీతిపాత్రుడైన దర్శకుడు పేకేటి. నటుడుగా రాశిలో తక్కువ చిత్రాలలో నటించినా తనదైన 'మార్కు'ని ఎప్పుడూ నిలబెట్టు కుంటూనే వచ్చారు. పేకేటి శివరాం అసలుపేరు పేకేటి శివరామ సుబ్బారావు. పుట్టింది అక్టోబరు 8, 1918న భీమవరం దగ్గరలోని పేకేరు గ్రామంలో. ఆయన తల్లిదండ్రులు రాజేశ్వరమ్మ, కృష్ణమోహన్. కాలేజీలో చదివే రోజుల్లోనే పత్రికలకూ శివరాం వ్యాసాలు రాసేవారు. ఆయన రాసిన వ్యాసాలు 'నెరజాణ', 'మాధురి' వంటి పత్రికల్లో ప్రచురితమయ్యేవి. శివరాం మంచి క్రీడాకారుడు కూడా. కాలేజీలో ఆయన ఫుట్ బాల్ చాంపియన్. సంగీతం మీద మక్కువ యెక్కువ కావడంతో హార్మోనియం, జలతరంగిణి వంటి వాద్యాలను వాయించడంలో తర్ఫీదు పొందారు. పద్యాలు బాగా పాడేవారు. నాటకాలు వేసేవారు. శ్రమజీవి' అనే పత్రిక సంపాదకుడు జైలుకు వెళితే ఆపద్ధర్మంగా ఆ పత్రిక సంపాదకత్వ బాధ్యతలు నిర్వహించారు. అందులో పేకేటి సినిమాల మీద రాసే సమీక్షలు నిష్కర్షగాను, విమర్శనాత్మకంగాను ఉండేవి. ఇంటూరి వెంకటేశ్వరరావు ఆ పత్రికా నిర్వహణ బాధ్యతలు చూస్తుండేవారు. ఇంటూరి తప్పుకున్న తరవాత ఆ పత్రికా సంపాదకత్వ బాధ్యతలను పేకేటి నిర్వహిస్తూ వచ్చారు. బెంగుళూరు కేంద్రంగా 'సినిమా ఫ్లేమ్' అనే సినీ పత్రిక విడుదలయ్యేది. ఆ పత్రికకు మద్రాసు ప్రతినిధిగా పేకేటి పనిచేశారు. పేకేటి రాసే సినీ సమీక్షలు అందరినీ ఆకర్షించేవి. ఆరోజుల్లో డిటెక్టివ్ నవలలకు కూడా మంచి డిమాండ్ వుండేది. పేకేటి 'భగవాన్' అనే డిటెక్టివ్ పేరుతో పద్దెనిమిది నవలలు రాశారు. బెంగుళూరు సినీ పత్రికకు పనిచేస్తున్నప్పుడే పేకేటికి 'హిస్ మాస్టర్స్ వాయిస్' (హెచ్.ఎం.వి) గ్రామఫోను సంస్థలో తెలుగు విభాగం ఆర్కెస్ట్రా ఇన్ చార్జి గా ఉద్యోగం వచ్చింది. వేదాంతం రాఘవయ్య దర్శకత్వంలో 'శాంతి' (1952) చిత్రం నిర్మించినప్పుడు అందులో పేకేటికి 'టామ్ టామ్' అనే జర్నలిస్టు పాత్రను పోషించే అవకాశం వచ్చింది. 1953లో దర్శక నిర్మాత కె.ఎస్. ప్రకాశరావు ప్రకాష్ ఆర్ట్స్ సంస్థ మీద నిర్మించిన 'కన్నతల్లి' చిత్రంలో పేకేటి 'శర్మ' పాత్రను పోషించారు. సంగీత దర్శకుడు పెండ్యాల ఇందులో 'పెరుమాళ్ళు' అనే పాత్ర పోషించడం విశేషం. అలాగే యక్షగానం లో నృత్యం చేసిన రాజసులోచనకు, గాయని సుశీలకు కూడా ఇది తొలి చిత్రమే. దేవదాసు' చిత్రం విడుదలైంది. అందులో అక్కినేనికి స్నేహితుడు 'భగవాన్' గా పేకేటి అపూర్వంగా నటించాడు. వద్దంటే డబ్బు' చిత్రంలో పేకేటి ఎన్.టి. రామారావు ప్రాణమిత్రుడు 'రామ్' అనే కవి పాత్ర పోషించారు. జమున పేకేటికి జంటగా నటించింది. కన్యాశుల్కం' (1955)లో పోలీసు కానిస్టేబుల్ గాబీ అదే సంస్థ నిర్మించిన 'చిరంజీవులు' చిత్రంలో 'రత్నం' అనే విలన్ పాత్రలోను నటించి తన ప్రతిభను చాటుకున్నారు. అంజలీ పిక్చర్స్ వారు వేదాంతం రాఘవయ్య దర్శకత్వంలో నిర్మించిన 'అనార్కలి' చిత్రంలో, 'సువర్ణసుందరి' లోకూడా పేకేటి హాస్యపాత్రలో నటించారు. చిత్తజల్లు పుల్లయ్య దర్శకత్వం వహించిన సోషియో ఫాంటసీ చిత్రం 'దేవాంతకుడు' లో పేకేటి (వి)చిత్రగుప్తుడు పాత్ర పోషించి మెప్పించారు. 'భీష్మ' (1962) చిత్రంలో విచిత్ర వీర్యుడుగా నటించారు. భాగ్యరేఖ, పాండురంగ మహాత్మ్యం, పెళ్లినాటి ప్రమాణాలు, ఇల్లరికం, జయభేరి, గులేబకావళి కథ, గాలిమేడలు, బభ్రువాహన, మురళీకృష్ణ, వెలుగునీడలు వంటి చిత్రాలలో మంచి పాత్రలు పోషించారు. తరవాత పేకేటి శివరాం కన్నడ సినిమాలలో బిజీ అయిపోయారు. తెలుగు, కన్నడ, తమిళ చిత్రాలలోఅటు హాస్యనటుడిగా, ఇటు క్యారక్టర్ నటుడిగా వంద సినిమాలకు పైగా నటించారు. చుట్టరికాలు' (1968) పేరుతో పునర్నిర్మించిన చిత్రానికి కూడా పేకేటి శివరాం స్క్రీన్ ప్లే సమకూర్చి దర్శకత్వం వహించారు. 1969లో 'పునర్జన్మ' అనే చిత్రాన్ని నిర్మించగా, ఆ చిత్రానికి కూడా పేకేటి దర్శకత్వం వహించారు. ఎన్.టి. రామారావు ఎన్.ఎ.టి బ్యానర్ మీద 1972లో 'కులగౌరవం' పేరుతో తెలుగులో పునర్నిర్మించగా, ఆ చిత్రానికి పేకేటి శివరాం దర్శకత్వం వహించారు. పేకేటి దర్శకత్వం వహించిన కన్నడ చిత్రాల్లో ఏడు సినిమాలు సిల్వర్ జుబిలీలు, గోల్డన్ జుబిలీలు జరుపుకున్నాయి. అలాగే తెలుగులో 'భలే అబ్బాయిలు' చిత్రానికి కూడా పేకేటి దర్శకత్వం వహించారు. పేకేటి 2006 డిసెంబర్ 30 తేదీన చెన్నైలో మరణించాడు. **-రామ కిష్టయ్య సంగన భట్ల**

ప్రజా వ్యతిరేక ప్రభుత్వ విధానాలపై

# ఉద్యమిదాం

సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు



**ఖమ్మం, డిసెంబర్29(నినాదం న్యూస్):** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమాలను ఉధృతం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు అన్నారు. స్థానిక ఖమ్మం సుందరయ్య భవనంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు నంద్ర ప్రసాద్ అధ్యక్షతన జరిగిన పాలేరు డివిజన్ విస్తృత సమావేశంలో ను న్నా నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి ఏప్రిల్ నెలలో జిల్లా వ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని, దానికి కార్యచరణ అన్ని డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో చేస్తున్నట్లు ఆయన సందర్భంగా తెలియజేశారు. పాలేరు డివిజన్ సిపిఎం పార్టీకి బలమైన ఉద్యమ నిర్మాణం కలిగిన ప్రాంతమని, ఈ ప్రాంతంలో రైతు,కూలీ పోరాటాలు, విద్యార్థి,యువజన, మహిళా, కార్మిక,పోరాటాలు అనేకం జరిగాయని వాటి వారసత్వాన్ని కొనసాగించేందుకు నేటి కార్యకర్తలు కృషి చేయాలని ఆయన సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకురాలు బుగ్గ వీటి సరళ మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా మహిళలు ఉద్యమాలకు రావాలని, ఉద్యమాల్లో మహిళల పాత్ర మరింత పెరగాలని ఆమె సందర్భంగా అన్నారు. ఈ సందర్భంగా పార్టీ డివిజన్ కార్యదర్శి బండి రమేష్ మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గంలో సిపిఎం పార్టీ బలమైన క్యాడర్ ఉందని, గతంలో ఎమ్మెల్యేగా గెలిచిన అనుభవం కూడా ఉందని, ప్రధాన ప్రతిపక్షంగా కూడా సిపిఎం పార్టీ ఉందని ఆయన గుర్తు చేశారు. మళ్లీ ఆనాటి ఉద్యమాలు తీసుకొని, మరింత ఉత్సాహంతో కార్యకర్తలు, నాయకులు పని చేసి పాలేరు నియోజకవర్గం లో పూర్వ వైభవం తీసుకురావాలని ఆయన కార్యకర్తలకు నాయకులకు పిలుపునిచ్చారు. ఈ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు షేక్ బషీరుద్దీన్, గొడవర్తి నాగేశ్వరరావు, ఊరడి సుదర్శన్ రెడ్డి, కొమ్ము శీను, మల్లెల సనమంతరావు, మండల కార్యదర్శిలు తోటకూరి రాజశేఖర్, కె.వి.రెడ్డి, బెల్లం లక్ష్మి పెండ్యాల సుమతి, వేగినాటి మంగతాయారు లతో పాటుగా పెరుమల్లపల్లి మోహన్ రావు నందిగామ కృష్ణ, ప్రతాప్ నేను వెంకటేశ్వర్లు వడ్లమూడి వెంకటేశ్వర్లు, భూక్య నాగేశ్వరరావు, తుళ్లూరు నాగేశ్వరరావు, దాసరి మహేందర్, అంగిరేకుల నరసయ్య, పగిడి కత్తుల నాగేశ్వరరావు రచ్చ నరసింహారావు, శీలం గురుమూర్తి బిక్కసారి గంగాధర్ తో పాటుగా మరో రెండు వందల మంది పాల్గొన్నారు.

తక్షణమే 2 లక్షల ఉద్యోగాలను

# భర్తీ చేయాల్సిందే

## లేనిపక్షంలో బీజేపీ ఆధ్వర్యంలో మహోద్యమం చేస్తాం

దీన్ దయాళ్ కోచింగ్ సెంటర్ ద్వారా ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన అభ్యర్థులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ సన్మానం



**కరీంనగర్, డిసెంబర్ 29(నినాదం న్యూస్):** వచ్చే సంక్రాంతి లోపు 'ఫీజు రీయంబర్స్ మెంట్ మెత్తాన్ని చెల్లించాలని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో సంక్రాంతి తరువాత మహెూద్యమాలు చేసి రాష్ట్ర ప్రభుత్వ మెడలు వంచి తీరుతామని అల్టిమేటం జారీ చేశారు. అట్లాగే ఇచ్చిన మాట మేరకు కట్టుబడి వెంటనే 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈరోజు మధ్యాహ్నం కరీంనగర్ లోని ఎంపీ కార్యాలయంలో బండి సంజయ్ 'దీన్ దయాళ్ కోచింగ్ సెంటర్' పేరిట తాను నిర్వహించిన కోచింగ్ సెంటర్ లో చదువుకుని ఉద్యోగాలు పొందిన పలువురు అభ్యర్థులను సన్మానించారు. ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులను అభినందించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన అభ్యర్థులు రాగుల నగేశ్ జూనియర్ లెక్చరర్, అమర్ నాథ్ యాదవ్ (స్కూల్ అసిస్టెంట్), రాజశేఖర్, వెంకటేశ్ సీఆర్పీఎఫ్, కార్తీక్, ప్రియాంక గ్రూప్ 4 మాట్లాడుతూ, "ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనేది మాతోసహా ప్రతి పేదవాడి కల. డబ్బుల్లేక కోచింగ్ తీసుకునే స్తోమత లేక ఆగిపోయినం. ఈ సమయంలో బండి సంజయ్ మా కోసం ముందుకొచ్చి ప్రత్యేకంగా కోచింగ్ సెంటర్ ను ఏర్పాటు చేసి ఉచిత భోజన, వసతి కల్పించారు. లక్ష వ్యయమయ్యే కోచింగ్ ను ఉచితంగా అందించారు. బండి సంజయ్ గారివల్ల ఈరోజు ఉద్యోగం సాధించాం. బండి సంజయ్ కుమార్ కి మేం రుణపడి ఉంటాం. పేదలకు మీరు చేస్తున్న మేలును ఎన్నటికీ మరువలేం. అని పేర్కొన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ,హైదరాబాద్ వెళ్లి లక్షల రూపాయలు ఖర్చు చేసి కోచింగ్ తీసుకునే స్థోమత లేని నిరుద్యోగులకు ఉచితంగా శిక్షణ ఇవ్వడంవల్లే ఈరోజు ఉద్యోగాలు సాధించడం సంతోషంగా ఉంది. అయినా రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉంది. బిశ్వాల్ కమిటీ 2 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని ప్రకటించి 4 ఏళ్లయినా... వాటిని భర్తీ చేయలే. అధికారంలోకి రాగానే 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చి మాట తప్పింది. 25 వేల ఉద్యోగాలకు మాత్రమే నోటిఫికేషన్ ఇచ్చి 50 వేల ఉద్యోగాలు భర్తీ చేసినట్లు గప్పాలు కొడుతోంది. ప్రభుత్వ నిర్లక్ష్యంవల్ల నిరుద్యోగులు ఉద్యోగాల్లే ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి నెలకొనడం బాధాకరం. కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం 10 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని 2022 అక్టోబర్ లో ప్రకటించింది. ఇచ్చిన మాట మేరకు ఇప్పటి వరకు 9.25 లక్షల ఉద్యోగాలను భర్తీ చేసింది. అభ్యర్థులకు అపాయిట్ మెంట్ లెటర్లు కూడా ఇచ్చింది. కానీ యూత్ డిక్లరేషన్ పేరిట నిరుద్యోగులకు ఇచ్చిన హామీలన్నీ కాంగ్రెస్ తుంగలో తొక్కింది. మన్మోహన్ సింగ్ సేవలను గుర్తించి అధికారికంగా అంత్యక్రియలు నిర్వహించి ఆయనకు ఢిల్లీలోనే స్మారక స్థల్ నిర్మించేందుకు సిద్దమైంది. కానీ మాజీ ప్రధానిగా పనిచేసిన పీవీ నర్సింహరావు అంత్యక్రియలు ఢిల్లీలో నిర్వహించకుండా అవమానించిన పార్టీ కాంగ్రెస్. వారికి మోదీ ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక అర్హత లేనేలేదన్నారు.

వడ్డెర సంక్షేమం అభివృద్ధికి

# నిరంతరం పాటుపడతాం

- అఖిలభారత వడ్డెర సంక్షేమ సంఘం...రాష్ట్ర యువజన కార్యనిర్వాహక అధ్యక్షుడిగా బోదాసు శ్రీనివాస్
- మేడ్చల్ జిల్లా యువజన అధ్యక్షులుగా చల్వ మురళి
- నియామక పత్రాలు అందజేసిన వేముల లక్ష్మణ్, గుంజ శ్రీనివాస్



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 29 (నినాదం న్యూస్) :** అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేముల లక్ష్మణ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుంజ శ్రీనివాస్ ఆదేశాల మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్‌కు బోదాసు శ్రీనివాసును రాష్ట్ర యువజన కార్యనిర్వహణ అధ్యక్షుడుగా నియమించారు. మేడ్చల్ జిల్లా యువజన అధ్యక్షులుగా చల్వ మురళి ని నియమించి నియామక పత్రాన్ని. రాష్ట్ర అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి వారి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వడ్డెర సంక్షేమ సంఘం జాతీయ రాష్ట్ర నేతలు మాట్లాడుతూ వడ్డెర సంక్షేమ సంఘం లోని సభ్యుల ఉన్నతి కోసం నూతనంగా నియమించబడిన బాధ్యులు బాధ్యతాయుతంగా వ్యవహరించి తమ విధులు నిర్వర్తించాలని సూచించారు. అనంతరం రాష్ట్ర యువజన కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నియమించబడిన బోదాసు శ్రీనివాస్, మేడ్చల్ జిల్లా యువజన అధ్యక్షులుగా నియమించబడిన చల్వ మురళీలు మాట్లాడుతూ తమపై నమ్మకంతో జాతీయ రాష్ట్ర నాయకత్వం తమకు బాధ్యతలు అప్పగిస్తూ నియామక పత్రాలు అందజేసినందుకు సర్వదా కృతజ్ఞతగా ఉంటామని, వడ్డెర సంక్షేమం అభివృద్ధికి నిరంతరం పాటుపడతామన్నారు. వడ్డెర సంఘంలోని సభ్యులందరూ తమ వంతు సహకారం అందిస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ మహిళా అధ్యక్షురాలు వేముల తిరుమల దేవి, జాతీయ యువజన అధ్యక్షులు మంజుల రమేష్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కుంచపు రమ, రాష్ట్ర ఉపాధ్యక్షులు మంజుల హనుమయ్య, రాష్ట్ర కార్మిక విభాగం అధ్యక్షులు సాతాల గోపాల్, రాష్ట్ర కార్మిక విభాగం ప్రధాన కార్యదర్శి. ఈడగోటి నగేష్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ఇరగదిండ్ల వెంకటేష్, సాతాల హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

## లింగయత్ సమాజ అభ్యున్నతికి కృషి చేసిన మహెూన్నత వ్యక్తి బసవేశ్వరుడు: ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 29 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 126 – జగద్గిరిగుట్ట డివిజన్ పొలాల బస్తిలో తెలంగాణ వీరశైవ లింగాయత్ ఆధ్వర్యంలో పూజ గంగా మాతాజీ పర్యవేక్షణలో నిర్వహించిన 38వ బసవ జ్యోతి కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజంలో అన్ని మతాలు, కులాలు సమానమని, దేవుని దృష్టిలో అందరూ ఒకటేనని సమాజంలోని అసమానతలను తీవ్రంగా వ్యతిరేకించి లింగాయత్ సమాజం కృషిచేసిన మహెూన్నత వ్యక్తి బసవేశ్వరుడు అని అన్నారు. అనంతరం బసవేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, నాయకులు నరసింహ, పాపులు గౌడ్, జైహింద్, విఠల్, దాసు, వీరశైవ లింగాయత్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు దెంపె కృష్ణ, సంఘ సభ్యులు వీరయ్య స్వామి, సంజు, రన్ వీర్, బసవరాజ్, కపిల్ తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ సీఎం డేట్ ఇస్తే...

# హిస్టరీ రిపీట్ అవుద్ది



'గేమ్ చేంజర్' ట్రైలర్ నా ఫోన్‌లో ఉంది. కానీ అది ప్రేక్షకుల వద్దకు రావాలంటే ఇంకా మేం చాలా పని చేయాల్సి ఉందని అన్నారు ఆ చిత్ర నిర్మాత దిల్ రాజు. విజయవాడలో ఆర్‌సి యువశక్తి నిర్వహించిన రామ్ చరణ్ భారీ కటౌట్ లాంచ్ వేడుకలో ఆయన పాల్గొన్నారు. 256 అడుగుల ఎత్తైన కటౌట్ లాంచ్ అనంతరం 'గేమ్ చేంజర్' ట్రైలర్, ప్రీ రిలీజ్ గురించి ఆయన కొన్ని ఆసక్తికర విషయాలను చెప్పుకొచ్చారు. ఆయన మాట్లాడుతూ.. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా.. స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో రూపొందిన భారీ బడ్జెట్ చిత్రం 'గేమ్ చేంజర్'. ఈ చిత్రంలో రామ్ చరణ్ సరసన బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వాణీ హీరోయిన్‌గా నటించారు. ఈ సినిమాను శ్రీమతి అనిత సమర్పణలో శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్, జీ స్టూడియోస్, దిల్ రాజు ప్రొడక్షన్ బ్యానర్స్‌పై దిల్ రాజు, శిరీష్ అన్‌కాంప్రమైజ్డ్‌గా నిర్మించారు. తెలుగు, తమిళ, హిందీ భాషల్లో ఈ మూవీ జనవరి 10న ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ కాబోతోంది. ఈ క్రమంలో ఆదివారం నాడు ఆర్‌సీ యువశక్తి ఆధ్వర్యంలో విజయవాడలో రామ్ చరణ్ భారీ కటౌట్‌ను ఆవిష్కరించారు. 256 అడుగుల ఎత్తైన ఈ కటౌట్ లాంచ్ ఈవెంట్‌కు దిల్ రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కటౌట్ లాంచ్ అనంతరం నిర్మాత దిల్ రాజు చిత్ర విశేషాలను తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ.. 'గేమ్ చేంజర్ ట్రైలర్ నా ఫోన్‌లో ఉంది. కానీ అది ప్రేక్షకుల వద్దకు రావాలంటే ఇంకా మేం చాలా పని చేయాల్సి ఉంది. ఇప్పుడు ట్రైలర్‌లే సినిమా స్థాయిని నిర్ణయిస్తున్నాయి. అందుకే ఈ ట్రైలర్‌ను కొత్త ఏడాది సందర్భంగా అంటే జనవరి 1న మీ ముందుకు తీసుకు వస్తున్నాం. సినిమా అంటేనే విజయవాడ. ఇక్కడ రామ్ చరణ్ భారీ కటౌట్‌ను రివీల్ చేయడం ఆనందంగా ఉంది. చిరంజీవి గారి మీద 40, 50 ఏళ్ల నుంచి మీ అభిమానం అలానే ఉంటోంది. చిరంజీవి నుంచి మనకు పవర్ స్టార్, మెగా పవర్ స్టార్, అల్లు అర్జున్, సాయి ధరమ్ తేజ్ ఇలా చాలా మందిని అందించారు. ఇలా అందరికీ మెగా ఫ్యాన్ సపోర్ట్ ఉంటూనే వస్తోంది. అమెరికాలో చేసిన ఈవెంట్ గ్రాండ్ సక్సెస్ అయింది. ఇక ఇప్పుడు డిప్యూటీ సీఎం గారి ఆధ్వర్యంలో ఈవెంట్ చేయాలని అనుకుంటున్నాం. ఆ విషయం గురించి మాట్లాడేందుకు ఇక్కడకు వచ్చాను. ఆయన ఇచ్చే డేట్‌ను బట్టి ఈవెంట్ ఎప్పుడు? ఎక్కడ? అనేది ఫిక్స్ అవుతాం. ఈ ఈవెంట్ మాత్రం మామూలుగా ఉండకూడదు. చరిత్ర క్రియేట్ చేసేలా ఉండాలి. ఇక్కడకు వచ్చే ముందే చిరంజీవి గారికి ఫోన్ చేశాను. అప్పుడు సినిమా చూశారు కదా.. ఇప్పుడు పూర్తిగా కంప్లీట్ అయింది.. మరోసారి సినిమా చూడండి అని అడిగాను. వాళ్లు అక్కడ సినిమా చూడటం స్టార్ట్ చేశారు. నేను ఇక్కడకు బయల్దేరాను. ఇక్కడకు వచ్చిన వెంటనే చిరంజీవి గారు ఫోన్ చేశారు. ఈ సంక్రాంతికి మామూలుగా కొట్టడం లేదు అని ఫ్యాన్స్‌కు చెప్పండి అని చిరంజీవి గారు అన్నారు. మెగా పవర్ స్టార్‌లో మెగాని, పవర్‌ని చూస్తారు. నాలుగేళ్ల క్రితం శంకర్ గారు కథ చెప్పినప్పుడు ఏం ఫీల్ అయ్యానో.. చిరంజీవి గారు ఒక్కో సీన్ గురించి చెబుతూ ఉంటే అదే ఫీల్ అయ్యాను. చాలా సంతోషంగా అనిపించింది.

నినాదం సినిమా

అందరి దృష్టిని ఆకర్షించిన

# భామలు



*2024 సంవత్సరం ఇంకొన్ని గంటలలో ముగియబోతోంది. కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టబోతున్నాం. అయితే 2024లో కొన్ని మెమరీస్ గురించి చెప్పుకునే టైమ్ ఇది. ఈ క్రమంలో 2024లో అందరి దృష్టిని ఆకర్షించిన టాప్ భామల విషయానికి వస్తే.. తారాలోకంలో ఎందరు తారలున్నా కొందరికే కాలం కలిసొస్తుంది. ఈ ఏడాది చాలామందికి విజయాలు దక్కవచ్చు... కానీ వార్తల్లో నిలిచి అందరి దృష్టిని ఆకట్టుకున్న వారు కొందరే. వారిలో రష్మిక మందన్నా, త్రిప్తి డిమ్రీ, సమంత, నయనతార, అలియాభట్ ముందు వరుసలో ఉన్నారు. ఆ వివరాల్లోకి వెళితే..*




### నిలిచి గెలిచింది...

సిల్వర్ స్క్రీన్ మీద స్పీడు తగ్గించినా, డిజిటల్ ప్లాట్‌ఫాంలో సత్తా చాటుకుంది సమంత. ఇటీవల అమెజాన్ ప్రైమ్‌లో విడుదలైన స్పై యాక్షన్ వెబ్ సిరీస్ 'సిటాడెల్: హనీ బన్నీ'తో మెరిసింది. ప్రపంచంలోనే అత్యధికమంది చూసిన వెబ్ సిరీస్‌గా సిటాడెల్ రికార్డు సాధించింది. ఈ సిరీస్ ఏకంగా 200 దేశాల్లో స్ట్రీమింగ్ అయితే, 150 దేశాల్లో ట్రెండింగ్‌లో నిలిచింది. ప్రమోషన్స్‌లో సామ్ తన మాజీ భర్తపై చేసిన ఆసక్తికర వ్యాఖ్యలు, విడాకుల సమయంలో ఎదుర్కొన్న ట్రోలింగ్ గురించి ధైర్యంగా మాట్లాడింది. అలాగే ఈ ఏడాది 'ఐఫా' అవార్డుల వేడుకలో సామ్‌ను ప్రతిష్ఠాత్మక 'వుమెన్ ఆఫ్ ది ఇయర్ అవార్డు'తో సత్కరించారు.



### 'సామి'రంగా...

'పుష్ప', 'యానిమల్' సినిమాలతో గ్లోబల్ ఫేవరెట్‌గా మారింది రష్మిక మందన్న. ఈ ఏడాది 'ఫోర్బ్స్' మ్యాగజైన్ ప్రకటించిన 'ఫోర్బ్స్ ఇండియా 30 అండర్ 30' జాబితాలో స్థానం సంపాదించింది. అంతేకాదు... ఇన్‌స్టాగ్రామ్‌లో 40 మిలియన్ ఫాలోవర్స్ మైలురాయిని దాటిన మొదటి దక్షిణాది హీరోయిన్ కూడా ఆమే. ఈ ఏడాది టోక్యోలో జరిగిన 'క్రంచీ రోల్ అనిమే' అవార్డుల వేడుకకు భారత్ తరపున హాజరైంది. ఈ గౌరవం దక్కిన ఏకైక నటి రష్మిక. ఇటలీలోని మిలాన్‌లో జరిగిన ఫ్యాషన్ వీక్‌లోనూ ర్యాంప్‌పై నడిచి ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందీ నేషనల్ క్రష్.



### ప్రభావశీలి

జాతీయ ఉత్తమనటి అలియా భట్.. ప్రసిద్ధ 'టైమ్స్' మ్యాగజైన్ 2024లో 'ప్రపంచ అత్యంత ప్రభావవంతమైన 100 మంది వ్యక్తుల' జాబితాలో చోటు దక్కించుకుంది. వెండితెరపై నటనతో పాటు దాతృత్వ కార్యక్రమాలకు చేసిన కృషికిగాను అలియాకు ఈ గౌరవం దక్కింది. ప్రఖ్యాత ఫ్యాషన్ వేదిక 'మెట్ గాలా'లో ఫ్లోరల్ శారీలో ఎర్రతివాచీపై నడిచి సోషల్ మీడియాతో పాటు ప్రపంచదృష్టిని ఒక్కసారిగా తనవైపునకు తిప్పుకుంది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741